ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 170 పేజీలు : 10+4 వెల : 6.50


'పుతిన్‌ను అరెస్టు చేస్తే రష్యాతో యుద్ధం ప్రకటించినట్లే' 5లో

ఉద్ధవ్ థాకరే, అజిత్ పవార్‌ల తొలిసారి భేటీ

శక్తిమంతమైన పాస్‌పోర్టు జాబితాలో

# సింగపూర్ నం.1



జపాన్‌ను వెనక్కి నెట్టిన సింగపూర్

80వ స్థానంలో భారత్

**సింగపూర్, జులై 19:** ప్రపంచంలో శక్తిమంతమైన పాస్‌పోర్టు కలిగిన దేశంగా సింగపూర్ జపాన్‌ను అధిగమించి ఈ యేడాది అగ్రస్థానంలో నిలిచింది. ఈ పాస్‌పోర్టు ఉన్న వారు వీసా రహితంగా, వీసాఆన్ అరైవల్ విధానంలో ప్రపంచవ్యాప్తంగా 192 దేశాల్లో పర్యటించవచ్చు. గత అయిదేళ్లుగా తొలి స్థానంలో కొనసాగుతున్న జపాన్ ఈసారి మూడోస్థానానికి పడిపోయింది. వీరి పాస్‌పోర్టు ద్వారా గతంలో 193 దేశాల్లో పర్యటించే అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం 189 దేశాల్లో మాత్రమే పర్యటించవచ్చు. హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ తాజాగా ఈ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ≫2

# హెచ్1బి వీసాలు పెంచండి



65 వేల వీసాలను రెట్టింపు చేయాలి

నిపుణులు కొరత ఉందని అమెరికాకు భారత్ కంపెనీల అభ్యర్థన

**వాషింగ్టన్, జులై 19:** నిపుణుల కొరత తీవ్రంగా ఉండడంతో హెచ్1బి వీసాల కోటాను 65వేల నుంచి రెట్టింపు చేయాలని 2,100 చిన్న, మధ్య శ్రేణి ఐటి కంపెనీలు అమెరికా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశాయి. వీటిల్లో భారతీయుల నిర్వహణలోనివి కూడా చాలా ఉన్నాయి. అక్కడి టెక్నాలజీ కంపెనీలు యేటా వేల సంఖ్యలో భారత్, చైనా వంటి దేశాల నుంచి నిపుణులను నియమంచుకొంటున్నాయి. ఐటి సర్వీస్ అనే అసోసియేషన్‌లోని 241 మంది సభ్యులు మంగళవారం కాంగ్రెషనల్ అడ్వకసి డే నిమిత్తం సమావేశమయ్యారు. నిపుణుల కొరత అంశాన్ని కాంగ్రెస్ సభ్యులు, సెనెటర్లకు తెలియచేయాలని నిర్ణయించారు. నిపుణుల కొరత తమ వ్యాపారం, అమెరికా అభివృద్ధిపై ప్రభావం చూపిస్తోందని వారు పేర్కొన్నారు. దీంతో 1,30,000 హెచ్1బి వీసాలు జారీచేయాలని కోరడంతో పాటు, స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం) విద్యపై పెట్టుబడులు పెంచాలని కోరారు. ఫలితంగా స్థానికంగా నిపుణులను తయారు ≫2

నేటి నుంచి

# వర్షాకాల పార్లమెంటు



ఢిల్లీ ఆర్డినెన్స్, పౌరస్మృతి, మణిపూర్ హింస

వాడివేడి అస్త్రశస్త్రాలతో 'ఇండియా' కూటమి సిద్ధం

చర్చకు వస్తున్న 21 కొత్త బిల్లులు, ఏడు పాత బిల్లులు

**న్యూఢిల్లీ,జులై 19:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాలు అస్త్రశస్త్రాలు సిద్ధంచేసుకుంటుండగా కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవాలని అధికారపక్షం సిద్ధం అవుతోంది. రెండువైపులా ప్రత్యేక కూటముల సమావేశాలునిర్వహించి వేటికవే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం అవుతున్నట్లు ప్రకటించుకున్నాయి. విపక్ష కూటమి మొత్తం కొత్తపేరుతో ఇండియాగా అవతరిస్తుంటే ఎన్డీయే కూటమిలోకి సుమారు 38పార్టీలవరకూ వస్తున్నట్లు ప్రకటించుకున్న కూటములు ఇపుడు వర్షాకాల సమావేశాలపై దృష్టిసారించాయి. ప్రత్యేకించి ఉమ్మడిపౌరశిక్షాస్మృతి బిల్లును ప్రవేశపెట్టేందుకు ఎన్‌డిఎ ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నిస్తోంది. లాకమిషన్ నివేదిక ఇప్పటికే న్యాయశాఖకు వెళ్లింది. పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా సిఫారసులను సేకరించింది. ఇక బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టడమే తరువాయి. అలాగే ఢిల్లీలో అధికారుల బదలీలు, నియామకాలకు సంబంధించి సుప్రీం ఇచ్చిన తీర్పును గౌరవిస్తూనే రాజధాని ప్రాంతంలో బదలీలు, నియామకాలు భద్రత సమస్యతోముడిపడి ఉన్నందున కేంద్రానికే ఉండాలంటూ వాదిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక ఆర్డినెన్స్‌ను కూడా తెచ్చి అందుకు సంబంధించిన బిల్లును కూడాప్రవేశపెడుతోంది. ఇక దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, వరదల భీభత్సం వంటివాటిపై రాష్ట్రాలనుంచి వచ్చే నివేదికలపై కూడా చర్చకు తెరతీస్తోంది. ప్రతిపక్షాలను సమర్థవంతంగా ఈ బిల్లులపరంగా ఎదుర్కొనాలనిచూస్తుంటే విపక్షాలు మాత్రం ఉమ్మడిపౌరస్మృతి, ఢిల్లీలో అధికారుల నియామకాలు బదలీలకు సంబంధించిన ఆర్డినెన్స్‌పై నిరసనలతోపాటు మణిపూర్ హింసపైనా చర్చకు పట్టుబట్టాలనినిర్ణయించాయి. అంతేకాకుండా పార్లమెంటు సమావేశాలు జరిగే ప్రతిరోజు ముందుగా అన్ని రాజకీయ పార్టీలుకూడా రాజ్యసభ ప్రతిపక్షనేత ఛాంబర్‌లో సమావేశం కావాలనినిర్ణయించాయి. ప్రత్యేకప్రస్తావన కింద మణిపూర్ హింసను చర్చకు లేవనెత్తాలని, అంతేకాకుండా మణిపూర్ సిఎంను తొలగించాలన్న ≫2

# 'కూటము'లకు దూరం

అటు ఎన్డీయేకు, ఇటు 'ఇండియా'కూ తటస్థం

ఢిల్లీకి వెళ్లని బిఆర్ఎస్, వైఎస్సార్సీ, టిడిపి, ఎంఐఎం

మేము అంటరానివాళ్లమా? విపక్షాలపై ఎంఐఎం ఆగ్రహం

అమిత్‌షాతో సహా బిజెపి పెద్దలతో పవన్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై19:** వచ్చేఏడాది లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఇప్పటి నుంచే దేశ రాజకీయాలు వాడి వేడిగా సాగుతున్నాయి. ఒకవైపు ఎన్డీయే కూటమి సంఖ్య రీత్యా అదనంగా పలు పార్టీలను చేర్చుకోగా, విపక్ష కూటమి మాత్రం తమతో కలిసొచ్చే వారిని ఆహ్వానించి ఇండియా పేరుతో కూటమిగా ఏర్పడింది. రెండు దఫాలు సమవేశమైన విపక్షాల కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరో ఖరారు చేయకుండా ఇతర మిత్రపక్షాలకు అవకాశాన్ని ఇచ్చింది. ఎన్డీయే కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి మళ్లీ మోడీయేని బిజెపి స్పష్టం చేసింది. అయితే ఈ రెండు కూటముల వద్దకు తెలుగు రాష్ట్రాల నుంచి అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(ఏపీ), భారత్ రాష్ట్ర సమితి(తెలంగాణ) వెళ్లలేదు. ఏపీ సిఎం వైస్ జగన్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో సఖ్యంగానే ఉన్నా, ఆయన ఎన్డీయే కూటమిలోకి ఆహ్వానం లేదు. అదే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్డీయే సమావేశానికి రావాల్సిందిగా తొలిసారి ఆహ్వానించారు. ఆయన వెళ్లారు కూడా. వచ్చే ఎన్నికల్లో బిజెపి, జనసేన కలిసి పోటీ చేసేందుకు బిజెపి అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ ఉంది. ఆ రెండు పార్టీలు పొత్తులు పెట్టుకునేందుకు సన్నద్ధమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి కూడా. బిజెపి ఏపీ నూతన అధ్యక్షురాలు పురంధరేశ్వరి ఇటీవల పదాధికారుల సమావేశం నిర్వహించి జనసేన పార్టీతో పొత్తు ఉంటుందని, బిజెపి, జనసేన కలిసి పనిచేస్తాయని స్పష్టంచేశారు. ఎన్డీయేసమావేశానికి తెలుగు దేశంపార్టీని ఆహ్వానించలేదు. జనసేన అధ్య క్షుడు పవన్ కళ్యాణ్ మాత్రం టిడిపి, బిజెపి, జనసేన కలిసి ఏపీలోని వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఓడించాలని పట్టుబడుతున్నారు. కానీ తెలుగుదేశం పార్టీని మాత్రం బిజెపి దగ్గరకు రానీవ్వడం లేదు. బిజెపి అధిష్ఠానం ఇంకా గ్రీన్ సిగ్నల్ఇవ్వడంలేదు. ఎన్డీయే సమావేశం తర్వాత ఢిల్లీలోనే ఉన్న ఏపీ బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జ్ మురళీధరన్‌తో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. టిడిపిని కలుపుకుపోవాలని బిజెపి అధిష్ఠానంపై ఆయన వత్తిడి చేస్తున్నట్లు సమాచారం. బిజెపితో టిడిపిని కలిపేందుకు పవన్ చేస్తున్న ప్రయత్నాలపై సిపిఐ అగ్రనేత నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నారాయణ చేసిన వ్యాఖ్యలపై జనసేన తెలంగాణ ప్రాంత ఇన్‌చార్జ్ శంకర్‌గౌడ్ తీవ్రంగా స్పందించారు. పవన్‌ను విమర్శించే నైతిక అర్హత ఆయనకు లేదని, ఇన్నాళ్లూ నారాయణ వయసుకు గౌరవం ఇచ్చామని, తమ అధినేతపై ఇంకోసారి నోరు జారితే బుద్ధి చెబుతాం అంటూ హెచ్చరించారు. కాగా, పవన్ కళ్యాణ్ మరోసారి కేంద్ర పెద్దలను ఒప్పించే యత్నాలు చేస్తున్నారు. ఈమేరకు బుధవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిశారు. ఆయన ఢిల్లీలోనే ఉండి ≫2

# భారీ వర్షాలపై తస్మాత్ జాగ్రత్త

వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదు

అధికారులను హెచ్చరించిన మున్సిపల్ మంత్రి కెటిఆర్

హైదరాబాద్ నగర పరిస్థితులపై సమీక్ష నిర్వహించిన మంత్రి



బుధవారం హైదరాబాద్‌లో వర్షాలపై అధికారులతో సమీక్ష చేస్తున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జులై 19 ప్రభాతవార్త:** ప్రస్తుతం భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో హైదరాబాద్ నగర పరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ఉన్నతాధికారులను ఆదేశాలు జారీచేశారు. బుధవారం నానక్‌రాంగూడ హెచ్‌జిసిఎల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి జిహెచ్ఎంసి, పురపాలక శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరంలో భారీ వర్షాలుకురిసే అవసరం ఉందని, ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఇతర శాఖలన్నింటితో సమన్వయం చేసుకున్ని సిద్ధంగా ఉండాలని మంత్రి కెటిఆర్ సూచించారు. ముఖ్యంగా జలమండలి, విద్యుత్ శాఖ, హైదరాబాద్ రెవెన్యూ యంత్రాంగం, ట్రాఫిక్ పోలీసు వంటి కీలకమైన విభాగాలతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. ఇప్పటికే జిహెచ్ఎంసి వర్షాకాల ప్రణాళికలో భాగంగా భారీ వర్షాలను సైతం ఎదుర్కొనేందుకు అవసరమై ఏర్పాట్లు పూర్తిచేసుకుని సంసిద్ధంగా ఉన్నట్లు జిహెచ్ఎంసి అధికారులు మంత్రి కెటిఆర్ తెలిపారు. ఈ మేరకు నగరంలో లోతట్లు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రధాన రహదారులవంటి చోట్ల డి వాటరింగ్ పంపులు, సిబ్బంది మోహరింపు వంటి ప్రాథమిక కార్యక్రమాలను పూర్తిచేసినట్లు తెలిపారు. జిహెచ్ఎంసి చేపట్టిన ఎస్ఎస్‌డిపి కార్యక్రమంలో భాగంగా నాలాల బలోపేతంచేయడం వల్ల వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈ సంవత్సరం ఇబ్బందులు తప్పుతాయన్న విశ్వాసాన్ని ఈ సందర్భంగా అధికారులు వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ వర్షాల వన ప్రాణ నష్టం జరగకూడదన్న ఏకైక లక్ష్యంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగర పారిశుద్య నిర్వహణకు సంబంధించి ఈ సమీక్ష సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. హైదరాబాద్ నగర పారిశుధ్య నిర్వహణ గతంలో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో ప్రభావవంతమైన ఫలితాలను ఇస్తుందని అయితే దీంతోనే సంతృప్తి చెందకుండా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కెటిఆర్ అధికారులకు దిశానిర్దేశనం చేశారు. హైదరాబాద్ నగరంవేగంగా విస్తరించడం, ≫2



## ట్రాన్స్‌ఫార్మర్ పేలి 15 మంది దుర్మరణం

ఉత్తరాఖండ్‌లో ఘటన

**డెహ్రాడూన్, జులై 19:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడంతో విద్యుదాఘాతానికి గురై 15 మంది దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో పోలీసులు కూడా ఉన్నారు. ఘటనలో పలువురు గాయపడ్డారు. చమోలీ జిల్లాలోని అలకనందా నదిపై ఉన్న నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన ≫2

## 30న కొల్లాపూర్‌కు ప్రియాంకగాంధీ



'పాలమూరు ప్రజాగర్జన'గా నామకరణం

బస్సుయాత్రకు సిద్ధమవుతున్న కాంగ్రెస్

ఉమ్మడి నల్లగొండలో 12 స్థానాలు క్లీన్ స్వీప్: ఎంపి కోమటిరెడ్డి


**హైదరాబాద్, జులై 19 ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ లోకి వలుసలు పెరగడంతో ఎన్నికల ఉత్సాహం కనిపిస్తున్నది. కొల్లాపూర్‌లో జులై 30న ప్రియాంకగాంధీ వస్తున్నారు. పాలమూరు ప్రజాగర్జనగా ఆ బహిరంగసభకు నామకరణం చేశారు. ప్రియాంక అక్కడ మహిళా డిక్లరేషన్ చేయనున్నారు. కాంగ్రెస్‌లో చేరికలు పెరుగుతుండటంతో వ్యూహాత్మకంగా వుండాల్సిన ఆవశ్యకత ఏర్పడటంతో బుధవారం భువనగిరి ఎంపి వెంకటరెడ్డి ఇంటిలో ముఖ్యనేతలు సమావేశం అయ్యారు. ఉదయం11 గంటలకు భేటి జరుగాల్సి వుండగా ఆలస్యంగా ప్రారంభం అయింది. ఈ సమావేశంలో ప్రియాంకగాంధీ తెలంగాణకు ఈనెల 30న రాక, ఎన్నికల ప్రచార కార్యక్రమాల ఉద్ధృతిపై వ్యూహారచన చేసినారు. సమావేశంలో చర్చించిన అంశాలను బహిర్గత పరచలేదు. పిసిసిలో ఈ అంశాలను చర్చించిన తరువాతనే బహిర్గతం చేస్తామని మహేశ్‌కుమార్‌గౌడ్ ఎఐసిసి కార్యదర్శి సంపత్ వెల్లడించారు. అయితే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం మేం చర్చించిన అంశాలను కెసిఆర్ తెలుసుకుంటే నాలుగునెలలో ఖాళీచేయాల్సిన ప్రగతిభవన్ ఈరోజునే ఖాళీచేసి ≫7



## ఆయాచితం నటేశ్వర శర్మకు 'దాశరథి' అవార్డు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 19:** దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా వారిపేరుతో ప్రతి ఏటా ప్రకటించే ప్రతిష్ఠాత్మక 'శ్రీ దాశరథి కృష్ణమాచార్య అవార్డు'ను 2023 సంవత్సరానికి గాను ప్రముఖ రచయిత, సంస్కృతాంధ్ర కవి, శతావధాని, కామారెడ్డి జిల్లాకు చెందిన ఆయాచితం నటేశ్వర శర్మకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయం మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అవార్డుతో పాటు ≫2

# పొంగుతున్న వాగులు, వంకలు



బుధవారం చింతూరు వద్ద శబరినది పరవళ్లు

గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టి

బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

వరదలు రావచ్చని హెచ్చరించిన ఐయండి

**చింతూరు జులై19 ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం- ఉపరితలఆవార్తనం ప్రభావంతో మహారాష్ట్ర, మద్యప్రదేశ్, తెలంగాణా, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, ఎపిలకు భారీ వర్షసూచన ఉన్నట్టు వాతవరణ శాఖ ప్రకటించింది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, ఢీల్లీ, గుజరాత్ వంటి రాష్ట్రాలను వరదలు ముంచెత్తటం, ఎ లిని యో ప్రభావం కారణంగా అతివృష్టి, అనావృష్టి సంభవించే అవకాశాలు ఉండటంతో పాటు తుఫానుల ప్రభావంతో ఎగువ ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. భారీ వర్షాల కారణంగా వరద సంభవించవచ్చు అనే సంకేతాన్ని ఇప్పటికే ఐయండి జారిచేసింది. దాంతో గోదావరి, శబరి ఉపనదుల్లోకి వాగులు ≫2

## గోదావరికి భారీ వరద

లక్ష్మీబ్యారేజ్ 35 గేట్లు, తాలిపేరు 21 ఎత్తివేత

బొగత జలపాతం సందర్శన తాత్కాలికంగా నిలిపివేత

గడ్చిరోలిలో వర్షం.. ప్రాణహితకు వరద

భద్రాచలంలో ప్రమాదస్థాయికి చేరుకుంటున్న నీటిమట్టం

**హైదరాబాద్ జులై 19 ప్రభాతవార్త:** వాయువ్య బంగాళాఖాతాంలో ఏర్పడిన అల్పపీడ ప్రభావంతో మహారాష్ట్రా, ఛత్తీస్‌గడ్ ఉత్తరతెలంగాణలో కురుస్తున్న వర్షాలకు గోదావరి ఉప్పొంగి పోతున్నది. 'తెలంగాణలో ప్రాజెక్టులకు జళకల ఉట్టిపడుతన్నది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణసంగమం వద్దనీటి మట్టం క్రమంగా పెరుగుతోన్నది. మహారాష్ట్ర రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టు గరిష్ఠస్థాయిలో నీరు వచ్చి చేరుతున్నది. ప్రాణహిత నుంచి లక్ష్మి బ్యారేజికి 2,58,530క్యూసెక్కుల నీరు లక్ష్మిబ్యారేజికి వచ్చి చేరుతున్నది. 35 గేట్లు ఎత్తి లక్ష్మిబ్యారేజి నుంచి 285340 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. ఛత్తీస్‌గడ్‌లో కురిసిన వర్షాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ≫2



## హైకోర్టు సిజెగా జస్టిస్ అలోక్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై19:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్‌కుమార్ అరాధే నియామకమయ్యారు. ప్రస్తుతం ఆయన కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఈనెల 5వ తేదీన సుప్రీం కోర్టు కొలీజియం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ కేంద్రానికి సిఫార్సు చేసింది. కాగా, బుధవారం కొలీజియం సిఫార్సులకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో న్యాయశాఖ నోటీఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణతో పాటు గుజరాత్, కేరళ, ఒడిశా హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులు నియామకం అయ్యారు. చత్తీస్‌గఢ్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ సామ్ కోషిని తెలంగాణ హైకోర్టుకు జడ్జిగా బదిలీ చేస్తూ కేంద్రం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ విషయాన్ని ≫2



బుధవారం జమ్మూలో భారీ వరదల మూలంగా పొంగిపొర్లుతున్న తావీ నది

# పొంగుతున్న వాగులు, వంకలు

>> ఉప్పొంగటంతో వరద ఉధృతి కొనసాగుతుంది.దాంతో పాటు రాబోయో ఐదారు రోజుల పాటు ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు సైతం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.ఒకవేళ అనుకోని విధంగా గోదావరి-శబరి నదులకు వరదలు సంభవిస్తె లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించటం,ముందస్తు హెచ్చరికలు జారిచేయటం,ఫ్లడ్ షల్టర్లను గుర్తించి వరద భాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించటానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవటంలో అధికారులు తలమునకలై ఉన్నారు.గత ఏడాది గోదావరి,శబరి నదులకు సంభవించిన భారీ వరదల కారణంగా వేలాదిమంది నిరాశ్రయులు కావటంతో పాటు సర్వం కోల్పోయి బ్రతుకు జీవుడా అంటూ నానా అవస్దలు పడి ప్రాణాలు కాపాడుకున్న పరిస్దితి మరిచిపోక ముందె మరోసారి వరదలు ముంచెత్తుతాయన్న భయం మాత్రం లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటాడుతుంది.మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా గోదావరినదిపై ఎగువ భాగంలో ఉన్న బాబ్లి,జక్వాడి,విష్ణుపురి,గంగాపూర్ వంటి డ్యాంల నుండి వరద నీటిని దిగువకు వదుతులుతున్నారు.దాంతో తెలంగాణాలోని కాళేశ్వరం వద్ద గోదావరి నది పరవళ్ళు త్రోక్కుతుంది.ఇప్పటికే, శ్రీరాంసాగర్ ,లక్ష్మిబ్యారేజ్‌ల నుండి సుమారు 3.84,450 క్యూసెక్కుల వరద నీరు గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.తెలంగాణాలో భారీ వర్షాల కారణంగా గోదావరి నదికి ఉపనదులుగా ఉన్న పలు చిన్న చిన్న నదులు,వాగుల్లో సైతం ప్రవాహం పెరగటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం బుధవారం రాత్రికి 35అడుగులు దాటే అవకాశం ఉన్నట్టు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.ఛత్తీస్‌ఘడ్‌లో కుంభ వృష్టి కురుస్తుండటంతో తాలిపేరు గెట్లు ఎత్తి వరద నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.ఇక ఒరిస్సాలో సైతం వర్షాలు దంచికొడుతుండటంతో పాటు తూర్పుకనుమల్లోని సింకరన్ పర్వతాల్లో భారీ వర్షాల కారణంగా శబరి నదికి ఉపనది అయిన కోలాబ్ నదిలో సైతం వరద ఉధృతిపెరగటం,ఒరిస్సాలోని నవరంగ్‌పూర్ జిల్లాలో ఇంద్రావతి నదిపై నిర్మించిన ఖాతీగూడా డ్యాంలోకి సైతం భారీ వర్షాల కారణంగా వరద నీరు వచ్చిచేరుతుంది.దాంతో చింతూరు వద్ద శబరి నది 25 అడుగులకు చేరుకుంది.అయితే సీలేరు నది ఎగువ ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నా బలిమేల,సీలేరు,డొంకరాయి వంటి డ్యాముల్లో పెద్దగా నీటి నిలువలు లేకపోవటంతో శబరి పరివాహక ప్రాంతాలకు పెద్దగా ముంపులేనట్టె.అయినా ఉపరితల ఆవర్తనం ,భారీ వర్షాల కారణంగా శబరినదిలోకి వరద నీటి ఉధృతి పెరుగుతుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.గత ఏడాది జూలై 16న భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం అత్యధికంగా 71.3అడుగులు ఉంది.ప్రసుత్తం భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 32.8 ఉండగా ,తెల్లవారే సరికి 35 అడుగులు దాటవచ్చని సిడబ్ల్యుసి అధికారులు అంచనావేస్తున్నారు.భద్రాచలం వద్ద 43అడుగులకు మొదటి ప్రమాద హెచ్చరిక,48అడుగులకు రెండవ ప్రమాద హెచ్చరిక,53 అడుగుల వద్ద మూడ ప్రమాద హెచ్చరిక జారి చేస్తారో.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 27అడుగులు దాటితె చింతూరు ,వి.ఆర్.పురం మండలాలను కలిపే రహదారి చికిటివాగు వద్ద రహదారి నీటమునుగుతుంది.29అడుగులు దాటితె చింతూరు నుండి ఒరిస్సా రాష్ట్రాన్ని కలిపే రహదారి కుయుగూరు వాగుపై ఉన్న వంతెన నీటమునిగి రకపోకలు నిలిచిపోతాయి.చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 36 అడుగులు దాటితె భద్రాచలం-చింతూరు మద్య రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.దాంతో అప్రమత్తమై అధికార యంత్రాం ఆయా శాఖలకు చెందిన అధికారులు,సిబ్బందికి సెలవులు రద్దు చేయటంతో పాటు వారి వారి కార్యాలయాల్లో అందుబాటులో ఉండటంతో పాటు వరద సహాయక చర్యల్లో పాల్గోనాలని ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారిచేశారు.గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వరదలు సంభవిస్తె ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు.గోదావరి-శబరి నదుల్లో నీటిమట్టం పెరగటం,ఏడతెరిపి లేకుండా గత మూడు రోజులుగా వర్షం కురుస్తుండటం,ఇప్పటికే వాగులు ,వంకలు అన్ని పొంగిపొర్లుతుండటంతో ముంపు ప్రాంతాల ప్రజలు సైతం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలకు సిద్దమవుతున్నారు.

# 'కూటము'లకు దూరం

>> వరుసగా బిజెపి పెద్దలను కలుస్తున్నారు. గురువారం కూడా ఆయన ఢిల్లీలోనే ఉండనున్నారు.య ఇదిలా ఉండగా, ఏపీలోని వైఎస్సార్సీ ప్రభుత్వం కేంద్రంతో సఖ్యతగా ఉన్నా వ్యూహాత్మకంగా ఎన్డీయేతో దూరంగా ఉన్నట్లు సమాచారం. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎన్డీయే కూటమికి, ఇండియా కూటమికి దూరంగా ఉంటూ జాతీయ స్థాయిలో విస్తరించే యోచనలో ఉంది. పాట్నాలో విపక్షాల కూటమి తొలి సమావేశ వివరాలను తెలియజేసేందుకు సమాజ్‌వాద్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ హైదరాబాద్‌కు వచ్చి బిఆర్ఎస్ అదినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖ రావుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. విపక్ష కూటమిలో ఏం జరుగుతుందో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ కాంగ్రెస్,బిజెపి పార్టీలకు దూరంగా ఉంటూ ప్రత్యామ్నాయ పార్టీగా విస్తరించే యత్నాల్లో ఉంది. ఇప్పటికే మహారాష్ట్రతో సహ పలు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ కమిటీలను కూడా నియామకం చేసుకుంది. మహారాష్ట్రలో సిఎం కెసిఆర్‌పలు బహిరంగ సభలు నిర్వహించారు. ఇప్పటికే మహారాష్ట్ర,మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి పలు పార్టీల స్థానిక నేతలు హైదరాబాద్‌కు వచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నారు. బెంగుళూరులో జరిగిన విపక్షాల సమావేశానికి తమను ఆహ్వానించకపోవడంపై ఎంఐఎం పార్టీ మండిపడింది. ఎంఐఎం అధికార ప్రతినిధి వారిస్ పఠాన్ మాట్లాడుతూ... విపక్షాల సమావేశానికి పిలవకుండా ఎంఐఎంను ఎలా విస్మరిస్తారని ప్రశ్నించారు. లౌకిక పార్టీలుగా చెప్పుకుంటున్న 26 విపక్ష పార్టీలు తమను అంటరాని పార్టీగా చూస్తున్నాయని దుయ్యబట్టారు. వారికి తాము అంటరానివాళ్లగా కనపడుతున్నామని మండిపడ్డారు. 2024 లో బిజెపిని ఓడించేందుకు తాము ప్రయత్నిస్తున్నామని, అయినా వాళ్లు తమను విస్మరిస్తున్నారని అన్నారు. నితీశ్‌కుమార్,ఉద్దవ్ థాకరే,మెహబూబా ముఫ్తీవంటివారు ఒకప్పుడు బిజెపితో కలిసి పనిచేసినవారేనని చెప్పారు.గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ను విమర్శించిన అరవింద్ కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో కలిసి బెంగుళూరులో కూర్చున్నారని అన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 143875
2nd Prize Rs.7000/- 38087
3rd Prize Rs.3500/-
01498 17537 27079 38209 41765
46676 54151 54374 69601 86080
4th Prize Rs.200/-
2835 3657 4327 4533 5219 6242 6332
7728 7941 9104
5th Prize Rs.100/-
0152 0199 0643 0825 1829 3744 4092
4113 7418 9349
6th Prize Rs.50/-
0032 1215 3277 4702 6183 8353 9401
0254 1272 3382 4888 6250 8501 9479
0281 1388 3452 5000 6622 8503 9500
0293 1440 3470 5061 6780 8541 9531
0413 1634 3477 5120 6884 8561 9550
0694 1759 3528 5180 6912 8598 9581
0711 1867 3774 5334 7000 8653 9649
0761 2429 3869 5372 7322 8695 9679
0784 2651 3928 5488 7643 8797 9816
0928 2662 3965 5605 7740 8910 9850
0955 2855 4050 5669 7798 8949
0965 2879 4164 5725 7829 8994
0988 2902 4400 5745 7875 9013
1178 2948 4628 6010 8034 9324
1204 3199 4638 6032 8277 9337

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 453192
2nd Prize Rs.7000/- 26974
3rd Prize Rs.3500/-
20922 24127 30921 60445 66364
75341 77247 84387 91928 99622
4th Prize Rs.200/-
0854 1497 2143 3347 4472 4700 5521
6476 6592 7567
5th Prize Rs.100/-
0028 4118 4378 6018 7179 7568 7776
9422 9772 9780
6th Prize Rs.50/-
0151 1415 2935 4722 6336 8135 9345
0185 1612 2936 4724 6373 8473 9373
0226 1636 3023 4876 6405 8579 9397
0246 1676 3314 5006 6425 8587 9410
0455 1778 3388 5047 6532 8667 9575
0508 1840 3633 5265 6667 8695 9767
0520 2098 3782 5288 7115 8696 9861
0532 2150 3832 5302 7509 8728 9896
0638 2248 4066 5528 7600 8789 9910
0814 2601 4250 5540 7663 8902 9968
1043 2687 4383 5700 7674 8909
1215 2702 4545 5798 7691 8924
1260 2824 4568 5808 7748 8973
1397 2868 4586 5865 7780 9120
1406 2895 4625 6285 7919 9175

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 741250
2nd Prize Rs.7000/- 48759
3rd Prize Rs.3500/-
12566 36148 36711 44971 63294
67498 71142 75929 87777 97939
4th Prize Rs.200/-
1266 1420 2338 3262 7003 8244 8683
8948 9686 9766
5th Prize Rs.100/-
0350 1471 2190 2913 3044 4169 4516
7234 9141 9811
6th Prize Rs.50/-
0041 1199 2660 5229 6791 8235 9284
0058 1317 3015 5292 7096 8262 9395
0152 1385 3045 5356 7166 8267 9485
0224 1397 3063 5473 7174 8461 9506
0253 1504 3117 5532 7219 8695 9630
0279 1703 3795 5556 7278 8773 9788
0625 1723 4012 5862 7327 8830 9818
0651 1831 4069 5898 7416 8851 9907
0663 1968 4218 5907 7502 8861 9947
0727 1977 4388 6055 7589 8970 9993
0836 2127 4633 6270 7918 9105
0957 2334 4653 6271 8008 9115
1022 2623 4752 6354 8039 9152
1025 2624 4959 6422 8046 9175
1161 2648 5193 6660 8223 9220

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 239426
2nd Prize Rs.7000/- 90806
3rd Prize Rs.3500/-
05397 13995 19634 21606 25530
48713 54001 59374 77850 94104
4th Prize Rs.200/-
0377 1208 3069 3860 7447 8125 8272
9341 9453 9784
5th Prize Rs.100/-
0643 2555 5616 5816 5853 6715 8533
8916 9697 9978
6th Prize Rs.50/-
0130 1557 3280 4292 5703 7706 9163
0293 1739 3307 4318 5908 7873 9318
0376 1809 3341 4369 5968 7915 9372
0507 1847 3348 4446 6052 8007 9432
0559 2008 3582 4502 6239 8090 9509
0863 2166 3686 4739 6436 8194 9650
1106 2209 3687 4805 6639 8301 9829
1263 2258 3768 5132 6786 8335 9869
1291 2325 3837 5147 6793 8467 9943
1411 2381 3885 5176 6832 8519 9952
1429 2527 3962 5191 7016 8551
1440 2864 4029 5241 7096 8575
1482 2945 4037 5293 7106 8677
1483 2981 4166 5511 7483 8815
1551 3206 4246 5590 7667 8825

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 919651
2nd Prize Rs.7000/- 30070
3rd Prize Rs.3500/-
04860 08554 40981 47993 50337
50594 53218 57298 65215 96905
4th Prize Rs.200/-
0949 2168 2943 5881 6272 6754 6829
7496 8109 8238
5th Prize Rs.100/-
1429 2486 2963 3115 4378 5220 7962
8576 8748 9265
6th Prize Rs.50/-
0029 1246 3139 4508 6162 7555 9142
0091 1273 3202 4706 6168 7663 9321
0225 1340 3375 4735 6197 7736 9415
0228 1482 3459 4856 6341 8196 9539
0564 1972 3501 4953 6420 8290 9654
0574 2210 3541 5131 6483 8332 9703
0656 2345 3542 5497 6506 8456 9800
0691 2388 3588 5545 6631 8510 9815
0780 2404 3714 5581 6698 8764 9904
0926 2502 3760 5760 6827 8800 9936
0927 2600 3771 5767 6913 8898
0931 2733 3795 5836 7126 8935
1008 2966 3836 5930 7262 9005
1027 2985 3907 6077 7400 9053
1232 3128 4372 6134 7506 9120

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 728943
2nd Prize Rs.7000/- 88791
3rd Prize Rs.3500/-
02031 35545 41631 42928 55557
60509 76479 89174 94597 98376
4th Prize Rs.200/-
0484 0540 0653 5971 6132 6324 7293
7315 7334 9604
5th Prize Rs.100/-
1042 1310 3961 4780 5370 7198 7917
8007 9322 9579
6th Prize Rs.50/-
0041 1761 3101 4765 6076 7313 8698
0056 1769 3248 4817 6113 7472 8732
0073 1785 3309 4907 6115 7588 8736
0183 1976 3370 5068 6379 7591 8751
0192 1987 3495 5330 6410 7709 8972
0409 2052 3581 5418 6451 7745 9014
0550 2139 3885 5747 6572 7866 9100
0606 2229 3949 5774 6883 7878 9627
0611 2257 3980 5784 6982 8178 9692
0630 2348 4028 5832 7161 8189 9699
0889 2867 4030 5838 7191 8226
1074 2920 4072 5848 7222 8353
1166 2935 4216 5997 7285 8517
1400 2946 4413 6065 7291 8635
1454 3053 4523 6075 7307 8677

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 612910
2nd Prize Rs.7000/- 23558
3rd Prize Rs.3500/-
06654 10833 38171 58001 63138
71478 77758 83525 87050 93005
4th Prize Rs.200/-
0264 0382 1853 2257 3264 3549 4967
5484 8588 8976
5th Prize Rs.100/-
0760 0848 2855 2978 5380 6342 6384
7982 8325 9551
6th Prize Rs.50/-
0181 1399 3389 4732 6479 7771 9028
0207 1464 3463 4966 6492 7917 9147
0277 1598 3475 5077 6515 8048 9284
0356 1709 3497 5140 6539 8062 9298
0472 1733 3571 5336 6546 8191 9326
0521 1759 3730 5521 6590 8257 9388
0581 1870 3989 5615 6675 8324 9668
0632 2039 4030 5658 6735 8334 9694
0658 2086 4236 5729 6935 8435 9830
0771 2239 4427 5734 6982 8447 9840
0790 2608 4595 5940 7027 8564
0839 2662 4644 6092 7376 8694
0881 2819 4650 6213 7383 8851
1084 3062 4654 6240 7436 8963
1109 3343 4695 6383 7631 9015

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 155853
2nd Prize Rs.7000/- 23008
3rd Prize Rs.3500/-
12413 12825 15092 18695 29687
35911 49966 67556 72483 77332
4th Prize Rs.200/-
0209 1020 1137 2700 3016 4291 5379
5684 7115 8642
5th Prize Rs.100/-
0627 1660 3346 5918 7043 7550 8340
8558 8604 9182
6th Prize Rs.50/-
0002 2197 3471 4662 6255 7144 8859
0078 2299 3500 4724 6357 7359 8920
0231 2403 3533 4758 6380 7542 8960
0242 2447 3653 4814 6421 7580 9105
0349 2662 3848 4911 6436 7616 9142
0397 2742 4073 4931 6590 7775 9390
0433 2823 4090 5047 6598 7907 9730
0468 2854 4117 5062 6681 8080 9762
0674 2947 4123 5091 6684 8085 9795
0905 3153 4163 5326 6717 8135 9930
1281 3235 4183 5397 6763 8399
1383 3299 4188 5501 6955 8587
1509 3327 4438 5670 7030 8625
1744 3362 4583 5707 7039 8809
2110 3390 4625 5815 7133 8827

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:19/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 126393
2nd Prize Rs.7000/- 49154
3rd Prize Rs.3500/-
16465 22834 30860 37488 40559
41461 42068 60051 81243 93284
4th Prize Rs.200/-
1041 1629 1762 3061 4803 6180 8682
9275 9638 9705
5th Prize Rs.100/-
0022 2733 2735 3058 4866 4994 6047
8032 8641 9966
6th Prize Rs.50/-
0009 1562 3082 4336 5930 7344 8884
0120 1613 3090 4428 6137 7576 8966
0192 1744 3092 4506 6206 7711 9120
0231 1824 3133 4675 6270 7756 9139
0442 2032 3178 4711 6305 7850 9281
0703 2281 3266 4746 6356 8208 9505
0736 2339 3331 4832 6546 8235 9562
0761 2443 3375 4864 6564 8367 9567
0831 2605 3433 5293 6573 8390 9768
0858 2611 3801 5365 6632 8435 9914
0884 2616 3811 5373 6890 8480
1158 2786 3891 5493 6896 8521
1275 2958 3923 5645 6972 8640
1300 2976 3938 5753 7132 8655
1438 3046 4265 5771 7333 8784

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 542961
2nd Prize Rs.7000/- 34276
3rd Prize Rs.3500/-
03947 06882 12574 17464 29756
31429 39331 41408 78584 86091
4th Prize Rs.200/-
2825 3706 4155 4207 4965 5182 6379
6571 8867 9546
5th Prize Rs.100/-
0836 2779 3671 4656 5086 5505 7533
7656 8741 9803
6th Prize Rs.50/-
0050 1421 2730 4133 5228 7198 8516
0064 1539 2734 4326 5392 7625 8561
0347 1543 2745 4347 5594 7686 8661
0379 1622 2901 4387 5757 7693 8698
0395 1771 3032 4394 5832 7708 8899
0563 1781 3164 4410 5858 7854 9048
0634 1891 3221 4529 6062 7895 9367
0686 1919 3342 4669 6158 7930 9399
0838 1982 3373 4994 6168 8258 9726
0966 1993 3393 5017 6174 8312 9957
0981 2046 3404 5096 6749 8341
1068 2137 3441 5119 6798 8351
1248 2215 3465 5141 6827 8445
1252 2547 3720 5160 6920 8448
1253 2638 3933 5168 6975 8453

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:19/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 735305
2nd Prize Rs.7000/- 68728
3rd Prize Rs.3500/-
13707 24610 35541 46410 57784
68236 79144 79934 81612 92236
4th Prize Rs.200/-
2852 3126 3721 4409 4754 5117 5554
5699 7312 8131
5th Prize Rs.100/-
1197 3412 4474 5598 5995 7788 9358
9533 9671 9799
6th Prize Rs.50/-
0007 1110 2823 4080 5764 7041 9017
0033 1282 3005 4145 6027 7594 9085
0057 1335 3008 4391 6031 7688 9348
0071 1447 3192 4480 6131 7822 9459
0169 1458 3204 4622 6279 7891 9469
0356 1476 3245 4742 6333 8116 9482
0378 1768 3314 4949 6507 8171 9574
0409 1956 3315 5026 6545 8226 9596
0571 1974 3582 5032 6546 8274 9681
0590 2108 3622 5062 6568 8399 9971
0692 2209 3698 5141 6636 8620
0709 2427 3737 5307 6732 8624
0818 2458 3852 5390 6801 8938
0972 2617 3930 5447 6855 8944
1103 2620 3981 5611 6958 8959

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 523196
2nd Prize Rs.7000/- 56751
3rd Prize Rs.3500/-
12697 23707 34610 45302 56317
67793 78617 89364 89934 91769
4th Prize Rs.200/-
1359 1604 2179 2413 2772 2892 3241
4617 7599 8258
5th Prize Rs.100/-
0690 0863 3595 4530 6530 7825 8152
8823 9030 9832
6th Prize Rs.50/-
0124 1642 2505 3615 5446 7266 8836
0142 1667 2578 3711 5712 7463 9028
0243 1690 2580 3751 5727 7499 9118
0426 1793 2617 3860 5879 7578 9206
0455 1900 2680 3893 6030 7669 9268
0461 2033 2695 3911 6074 7687 9363
0571 2060 3084 3913 6077 7697 9386
0588 2152 3107 4218 6104 7749 9534
0653 2162 3188 4575 6125 7779 9601
1013 2181 3261 4992 6437 8089 9649
1049 2305 3341 5004 6741 8260
1070 2402 3372 5069 6801 8333
1191 2412 3569 5149 6872 8471
1305 2463 3579 5221 7082 8720
1591 2467 3607 5382 7114 8756

# హైకోర్టు సిజెగా జస్టిస్ అలోక్ కుమార్

>> కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ ట్వీట్ చేశారు. అయితే ఆయన చత్తీస్‌గఢ్ నుంచి బదిలీ చేయాలని స్వయంగా సుప్రీంకోర్టు కొలీజియానికి ఆయన విజ్ఞప్తి చేశారు.
మొదట ఆయనను మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించగా... మధ్యప్రదేశ్ మినహా మరో కోర్టుకైనా బదిలీ చేయాలని కోరారు. ఈ మేరకు ఆయనను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేసినట్లు సమాచారం.

# గోదావరికి భారీ వరద

>> తాపేరు ప్రాజెక్టుకు, ములుగు జిల్లాలోని పాలెం ప్రాజెక్టుకు వరద వసు్తన్నది. తాలిపేరు ప్రాజెక్టు గేట్లు 21ఎత్తినారు దీని నుంచి 49,244 క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు.తాలిపేరు నీటిమట్టం గరిష్ఠంగా 74 అడుగులు కాగా ఇప్పటికే 71 అడుగులకుచేరింది. పాలెం ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి 6750 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. గడ్చిరోలిలో భారీగా వర్షం కురుస్తుండటంతో ప్రాణహితకు వరద వస్తున్నది. మేడిగడ్డవద్ద 9.8 టిఎంసి నీటిని, అన్నారం వద్ద 8 టిఎంసిల నీటిని నిల్వచేసేలా నీటి నిర్వహణ విధానం నీటిపారుదలశాఖ అధికారులు చేస్తున్నారు.భద్రాద్రి వద్ద ప్రస్తుతం గోదావరి 29 అడుగుల ఎత్తులో ప్రవహిస్తున్నది.
రేపటి వరకు 35 అడుగుల ఎత్తుతో గోదావరి పారుతుందని సిడబ్ల్యుసి అధికారులు అంచనావేస్తున్నారు. భద్రాచలంలో స్నానాలగట్టాలు గోదావరి వరదతో మునిగాయి. వేటకు జాలారులు గోదావరిలోకి వెళ్ళకుండా అధికారులు నియంత్రిస్తున్నారు. కలెక్టర్ ప్రియాంక భద్రాద్రి భక్తులను గోదావరి లోతుల్లోకి వెళ్ళకుండా అధికారులను పర్యవేక్షణకు నియమించారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1091 అడుగుల గరిష్ఠ సామర్థ్యం కలిగి ఉండగా ఇప్పటికి 1071.60 అడుగులు నీరు వచ్చిచేరింది. ఎస్సారెస్పీ నీటి నిల్వ సామర్థ్యం 90.3 టిఎంసిలు గరిష్టంగా ఉంటుంది.అయితే బుధవవారం 32.211టిఎంసిలు నీరు నిల్వఉంది. నిజామ్‌సాగర్ ప్రాజెక్టుకు 1500 క్యూసెక్‌ల వరద వస్తున్నది. 1405 అడుగులకు గాను 1388 అడుగులలో ఎత్తులో నీరు ఉంది. 3.315 టిఎంసి నీరు అందులోకి వచ్చినది. నిర్మల్ జిల్లా స్వర్ణకు 890 క్యూసెక్కులు, కడెం ప్రాజెక్టుకు 1433 క్యూసెక్కులునీరు వస్తున్నది. నవీపేట మండలం జన్నెపల్లి పెద్ద చెరువు నుంచి మొదలు కొని ఖమ్మం జిల్లా సరిహద్దుగ్రామాల్లో చెరువులు అలుగుపారేంతగా నీటి సామర్థ్యంతో నిండినాయి.
సిరికొండ మండలం గడ్కోల్ వద్ద వాగుపై కట్టిన చెక్‌డ్యాంలు బుధవారం ఉదయం నుంచి పొంగుతుంది. వరంగల్ జిల్లా చలివాగు అలుగుపారుతోంది.ఉత్తర తెలంగాణవ్యాప్తంగా వాగులపై కట్టిన చెక్ డ్యాంలను దాటి వాగులు వంకలలో నీరు పరెగెత్తుతున్నది. బోధన్ రెవెన్యూడివిజన్ సాలురా వద్ద మంజీరా వరదపోటెత్తడంతో అక్కడి రైతాంగంకు ఉత్సాహం నింపింది.

# నటేశ్వర శర్మకు 'దాశరథి' అవార్డు

>> 1 లక్షా 1,116 రూపాయల నగదును,శాలువా,జ్ఞాపికను ఈనెల 22వ తేదీన రవీంద్ర భారతిలో జరిగే శ్రీ కృష్ణమాచార్య జయంతి ఉత్సవాల సందర్భంగా అవార్డు గ్రహీతకు అందజేస్తారు. ఆ సందర్భంగా, ఆయాచితం నటేశ్వరశర్మకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాలపై తస్మాత్ జాగ్రత్త

>> జనాభా పెరగడం వంటి అంశాల వలన నగరంలో చెత్త ఉత్పత్తి పెరుగుతుందని, ఈమేరకు పారిశుధ్య నిర్వహణ ప్రణాళికలను సైతం ఎప్పటికప్పుడు నిర్దేశించుకుంటూ ముందుకుపోవాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక దృష్టిసారించాలని, ఇదే అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి, ఆ దిశగా పనిచేయాలన్నారు. ఈసమావేశంలోన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్, జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.



బుధవారం ఢిల్లీలో బిఎసి సమావేశంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, పలు పార్టీల ఎంపీలు

# నేటి నుంచి వర్షాకాల పార్లమెంటు

>> డిమాండ్‌నుకూడా సభలో లేవనెత్తాలనిచూస్తోంది. ఇప్పటివరకూ 115 మందికిపైగా చనిపోయిన మణిపూర్‌లో ఇప్పటికీ రావణకాష్టం రగులుతూనే ఉందని, ఈనేపథ్యంలో మణిపూర్ హింస, ఉమ్మడిపౌరస్మృతి, ఢిల్లీ ఆర్డినెన్స్ వంటివాటిని ప్రధానంగా ప్రస్తావించి అధికార పక్షాన్ని ఇరుకునపెట్టేందుకు ఈసారి విపక్షాల కూటమి సర్వశక్తులు ఒడ్డుతోంది. మణిపూర్‌పై జరిగే చర్చలో ప్రధాని సైతం పాల్గొనేవిధంగా డిమాండ్‌లేవనెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. అలాగే స్వయంప్రతిపత్తికలిగిన సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంస్థలను ప్రతిపక్ష నాయకులపైకి పురిగొలుపుతూ రాజకీయ కక్షలతో కుట్రపూరితంగా దాడులు,సోదాలకు పాల్పడుతూ భయాందోళనలకు గురిచేయడం అప్రజాస్వామిక చర్యగా విపక్షాలు అభివర్ణిస్తున్నాయి. అంతేకాకుండా ఆదాయపు పన్ను సోదాలు కేవలం ఎంపికచేసిన ప్రతిపక్ష నేతలపైనే జరుగుతున్నాయంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని విపక్షం మండిపడుతోంది. ప్రజాందోళనలకు సంబంధించిన సమస్యలు పార్లమెంటులో ప్రస్తావించే వాతావరణం ఎన్డీయే ప్రభుత్వం కల్పించడంలేదని, జాతులమధ్య వైరంపై సమగ్రస్థాయిలో చర్చలుజరపాలని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ సూచించింది. అలాగే అటవీసంరక్షణ చట్టానికి సవరణలను కూడా వ్యతిరేకించాలని, జీవవైవిధ్యచట్టం సవరణలను కూడా తీవ్రంగా వ్యతిరేకించాలనినిర్ణయించాయి.
ఈ సవరణలవల్ల అడవులు మరింతగా అంతరించపోయే ప్రమాదం ఉందని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు. అంతేవిధంగా హిమాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలో ఎస్టీజాతుల జాబితాను విస్తరించే బిల్లుకు మాత్రం మద్దతిచ్చేందుకు విపక్షం సానుకూలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీనాయకుడు ఎంపి జైరామ్‌రమేష్ మాట్లాడుతూ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ హయాంలోనే అన్ని అంశాలపైనా సమగ్ర చర్చలుజరిగేవని అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలేదా అధికారపక్షం లేవనెత్తిన అన్ని అంశాలపైనా అర్థవంతమైన చర్చలుజరిగేవని గుర్తుచేసారు. గతమేనెల 19వ తేదీనే కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వపరిధిలోను, దేశరాజధానిపరిసరప్రాంతాల్లోను గ్రూప్‌ఎ అధికారుల నియామకాలు, బదలీలపై ఆర్డినెన్స్‌నుప్రవేశపెట్టింది. ఆమ్ ఆద్మీప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించి కేంద్రం వ్యవహరిస్తోందని ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాల హక్కులను కేంద్రం కాలరాస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఈ ఆర్డినెన్స్ స్థానంలో వచ్చే బిల్లును వ్యతిరేకించేందుకు ఢిల్లీ, పంజాబ్‌ముఖ్యమంత్రులు దేశంలోని అన్ని విపక్ష రాష్ట్రాలముఖ్యమంత్రులను కలిసి మద్దతునుసైతం కోరినసంగతి తెలిసిందే. వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం మొత్తం 21 కొత్త బిల్లులుప్రవేశపెడుతోంది. ఏడు పాత బిల్లులను కూడా చర్చకు ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం అయింది. మొత్తం 15 సార్లు సమావేశాలు జరుగుతాయి. వీటిలోముఖ్యమైనది డిజిటల్ వ్యక్తిగత డేటా సంరక్షణ బిల్లు,కాలం చెల్లిఇన 65 చట్టాలను రద్దుచేయడం లేదా వాటిని సమూలంగా మార్పులుచేయడం వంటి బిల్లుకూడా ఒకటి ఉంది. పోస్టాఫీసు చట్టంపరిధిలో జరిమానాలు, జైలుశిక్షల చట్టానికి సవరణలు, బహుళ రాష్ట్రాల సహకార సొసైటీల సవరణ బిల్లు, మధ్యవర్తిత్వం బిల్లు, ఎస్టీజాబితా సవరణ బిల్లు వంటివి ఉన్నాయి.
అలాగేజాతీయస్థాయిలో పరిశోధశన ఫౌండేషన్ ఏర్పాటు, ఇప్పటివరకూ కొనసాగిన సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చి బోర్డును చట్టాన్ని రద్దుచేయడం వంటివికూడా ప్రవేశపెడతారు. గనులశాఖ, ఖనిజవనరుల క్రమబద్ధీకరణచట్టం, రైల్వే బోర్డు చట్టం వంటి వాటికి కూడా కొన్ని సవరణలున్నాయి. పైరసీని కట్టుదిట్టంగా అరికట్టేందుకు వీలుగా సినిమాటోగ్రాఫ్ బిల్లు 2023 ను కూడాఈ సమావేశాల్లోనే ప్రవేశపెడుతున్నారు. మొత్తంగాచూస్తే 20నుంచి ఆగస్టు 11వ తేదీవరకూ జరిగేపార్లమెంటు వర్షాకాల సమావేశాలు వాడివేడిగా జరుగుతాయని చర్చకు ప్రవేశపెడుతున్న అంశాలే స్పష్టంచేస్తున్నాయి.

# హెచ్1బి వీసాలు పెంచండి

>> చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు. ఐటి సర్వీస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, దేశంలోని 23 రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాం. 1,75,000 ఉపాధది అవకాశాలు, నిపుణుల ఉద్యోగాలను సృష్టించగలం. దేశ జిడిపికి యేటా 12 బిలియన్ డాలర్లు అందిస్తాం అని వెల్లడించారు. ఐటి సర్వీస్ బృందం విజ్ఞప్తులకు అనుగుణంగా ఇండో-అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు రాజా కృష్ణమూర్తి హైస్కిల్డ్ ఇమ్మిగ్రేషన్ రిఫార్మ్ ఫర్ ఎంప్లాయిమెంట్ చట్టాన్ని ప్రతిపాదించారు. ఈ చట్టం పోటీతత్వాన్ని పెంచడంతోపాటు నిపుణుల కొరతను కూడా తీరుస్తుందని ఆయన వెల్లడించారు. దీంతో పాటు ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో స్టెమ్ విద్యపై వెచ్చించే మొత్తాన్ని పెంచనున్నారు. ఉద్యోగ సృష్టి, భవిష్యత్తు ఆర్థిక నిర్మాణం కోసం దేశీయ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులతో టెక్నాలజీ అభివృద్ధిలో ముందుండాలి. ప్రపంచంలో సృజనాత్మకత, టెక్నాలజీలో అమెరికా లీడర్‌గా ఉండాలి అని ఆయన వెల్లడించారు.

## వారం - వర్జ్యం

**20-7-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
తదియ తె.03-57; ఆశ్లేష ఉ.09-24
వర్జ్యం రా.10-42 ల 12-28
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** గృహ సౌఖ్యం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**వృషభం:** చోర భయం పొంచి వుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** స్వల్ప ధన నష్టం. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** ఉద్యోగులకు బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**కన్య:** ఖర్చులు అధికం. పాత బాకీలు తీరుస్తారు. వ్యాపారులకు లాభం.

**తుల:** ప్రతికూలతలున్నా పనులు పూర్తి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో విజయం. కుటుంబ సమస్యలు అధికం.

**ధనుస్సు:** అనారోగ్య సమస్యలుంటాయి. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**మకరం:** రుణాలు తీరుస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కుంభం:** ఆలోచనలు స్థిరంగా ఉంటాయి. ప్రముఖులను సందర్శిస్తారు.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సింగపూర్ నం.1

>> జర్మనీ, ఇటలీ, స్పెయిన్ రెండో స్థానంలో నిలిచాయి. ఈ దేశ పాస్‌పోర్టులు ఉన్నవారు 190 దేశాల్లో తిరిగే అవకాశం ఉంటుంది. గతేడాదితో పోలిస్తే భారత్ అయిదు స్థానాలు మెరుగుపరుచుకుంది. 85వ స్థానం నుంచి 80వ స్థానానికి చేరుకుంది. ఈ పాస్‌పోర్టుతో 57దేశాల్లో పర్యటించవచ్చు. ఆస్ట్రియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జపాన్, దక్షిణ కొరియా, స్వీడన్, లక్సెంబర్గ్ మూడో స్థానంలో నిలిచాయి. ఆస్ట్రేలియా, హంగేరి, పోలాండ్ ఆరోప స్థానంలో కొనసాగుతోంది. కెనడా, గ్రీక్ పాస్‌పోర్టులతో 185 దేశాల్లో విహరించవచ్చు. అమెరికా, లిథువేనియాలు మాత్రం 184 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుతో ఎనిమిదో ర్యాంక్‌లో నిలిచాయి. ఈ పాస్‌పోర్టులతో 183 దేశాల్లో తిరిగేందుకు అవకాశం పొందవచ్చు. పాకిస్థాన్ 100వ స్థానంలో నిలిచింది. ఇక చివరి స్థానంలో తాలిబన్ అధికారంలో ఉన్న అఫ్ఘానిస్తాన్ నిలిచింది. ఈ పాస్‌పోర్టు ఉన్న వారు కేవలం 27 దేశాలకు మాత్రమే వీసా లేకుండా వెళ్లవచ్చు. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ సమాచారం ఆధారంగా హెన్లీ, పార్ట్‌నర్స్, పరిశోధకుల బృందం ప్రతియేటా ఈ జాబితా రూపొందిస్తుంది. తాజాగా హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ పేరుతో తాజా జాబితాలో విడుదల చేసింది.

# 15 మంది దుర్మరణం

>> వివరాల ప్రకారం, నమామీ గంగా ప్రాజెక్టులో భాగంగా అలకనందా నదిపై ఉన్న వంతెనకు విద్యుత్ ప్రవాహం జరగడం వల్ల ఈ ఘోరం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోవడం వల్ల వంతెన రెయిలింగ్‌కు విద్యుత్ ప్రవహించి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంలో 15 మంది మృతి చెందారు. వారిలో పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, హోం కార్డులు ఉన్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు జరుగుతోంది. రెయిలింగ్‌కు విద్యుత్ ప్రవాహం జరగడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నాం' అని ఉత్తరాఖండ్ ఎడిజిపి వి.మురుగేశన్ వెల్లడించారు. పీపల్‌కోటి అవుట్ పోస్టు ఇంఛార్జీ కూడా మృతి చెందినవారిలో ఉన్నారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన ఘటనాస్థలాన్ని పరిశీలించనున్నారు. అలాగే ఈ ఘటనపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశించారు. ఇది తీవ్ర దురదృష్టకర ఘటన. సహాయక చర్యల నిమిత్తం పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది ఘటనా స్థలిలో ఉన్నారు. బాధ్యులను కఠినంగా శిక్షిస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ ఘటనపై స్థానికంగా తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ విభాగం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ, వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న మాదాపూర్ డిసిపి శిల్పావల్లి

## నర్సీపట్నం నుంచి అహ్మదాబాద్‌కు..
# స్కోడా కారులో గంజాయి అక్రమ రవాణా
### ఒకరి అరెస్టు.. 148 కిలోల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జులై 19, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నర్సీపట్నం నుంచి గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌కు గంజాయి రవాణా చేస్తున్న నిందితుడిని మాదాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. ఖరీదైన స్కోడా కారులో గంజాయి ప్యాకెట్లను గుట్టుచప్పుడు కాకుండా రాష్ట్రాలు దాటిస్తుండగా సైబరాబాద్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు గురువారం గచ్చిబౌలి డిసిపి కార్యాలయంలో డిసిపి శిల్పావల్లి వెల్లడించారు. మహారాష్ట్ర రాష్ట్రం నాందేఢ్ పరిధిలోని కిన్వాట్‌కు చెందిన నకుల్ కైలాస్ గైక్వాడ్(32) తన సొంత గ్రామం మహారాష్ట్రలోని యవత్‌మాల్ జిల్లా ధరణివేణిలో వ్యవసాయం చేస్తుంటాడు. సులభంగా డబ్బు సంపా దించడం కోసం గంజాయి అక్రమ రవాణా చేసి విక్రయించాలని నిర్ణయించు కున్నాడు. ఈమేరకు గతంలో గంజాయి రవాణా చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి పోలీసులకు, మహారాష్ట్ర బీడ్ పోలీసులకు పట్టుబడ్డాడు. జైలు నుంచి విడుదలైన అనంతరం మరోసారి గంజాయి అక్రమ రవాణా చేయసాగాడు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నర్సీపట్నం పెద్దబొడ్డుపల్లికి చెందిన శివ వద్ద గంజాయిని కిలోకు 5వేల రూపాయల చొప్పన కొనుగోలు చేసి గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌కు తరలించేందుకు నిర్ణయించాడు. నర్సీపట్నంలో 148కిలోల గంజాయిని కొనుగోలు చేసిన గైక్వాడ్ 2కిలోలకు ఒక ప్యాకెట్ చొప్పున ప్యాకింగ్‌చేసి తన స్కోడా కారు(ఎంహెచ్ 12జివి 8296)లో లోడింగ్ చేశాడు. అనంతరం సదరు గంజాయిని మహారాష్ట్రలోని ముంయికి చెందిన సంతోష్ అనే వ్యక్తికి విక్రయించేందుకు పథకం వేశాడు. నర్సీపట్నం నుంచి బయలుదేరిన గైక్వాడ్ విజయవాడ, హైదరాబాద్ మీదుగా అహ్మదాబాద్ చేరుకునేందుకు ప్రయత్నించాడు. కాగా విశ్వసనీయ సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు నగరానికి చేరుకున్న గైక్వాడ్ కారును మాదాపూర్ యశోదా ఆసుపత్రి లింకురోడ్డు మీద అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న 29.73లక్షల విలువైన 148కిలోల బరువున్న 72 ప్యాకెట్ల గంజాయిని, గంజాయిని తరలిస్తున్న స్కోడా కారును స్వాధీనం చేసుకున్న మాదాపూర్ పోలీసులు నిందితుడిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.



బోనాలు, బక్రీద్ వేడుకలు సాఫీగా నిర్వహించినందుకు సిటీ కొత్వాల్ ఆనంద్‌ను అభినందిస్తు న్న పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నల్లా శంకర్ రెడ్డి

## సిటీ కొత్వాల్ ఆనంద్‌కు పోలీసు అధికారుల సంఘం అభినందన

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో బోనాల వేడుకలతో పాటు బక్రీద్ పండగను సిటీ పోలీసు విభాగం ప్రశాంతంగా నిర్వహించినందుకు కొత్వాల్ ఆనంద్‌ను పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు నల్లా శంకర్ రెడ్డి బుధవారం పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూంలోని కొత్వాల్ కార్యాలయం లో కమిషనర్‌ను శంకర్ రెడ్డి అభినందించారు.

## చెల్లెల్ని ప్రేమిస్తున్నాడని.. యువకుడిని చంపిన సోదరుడు

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తన చెల్లిని ప్రేమిస్తున్నాడన్న అనుమానంతో ఆమె అన్న ఓ యువకుడిని గొడ్డలితో నరికిచంపిన ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంల పీచరాగడి తండాలో బుధవారం జరిగింది. కోహీర్ ఎస్ఐ సురేష్ కథనం ప్రకారం.. పీచరాగడి తండాకు చెందిన సుదీప్ రమావత్ (20) తన చెల్లెలను ప్రేమిస్తున్నాడన్న అనుమానంతో అదే తండాకు చెందిన కేతావత్ అరుణ్ సుదీప్ రమావత్‌ను పథకం ప్రకారం గొడ్డలితో మెడపై వేటువేసి కిరాతకంగా హతమార్చాడన్నారు. హత్య విషయాన్ని కోహీర్ పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ తన సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సుదీప్ తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. జహీరాబాద్ ఆసుపత్రిలో మృత దేహాన్ని జహీరాబాద్ డిఎస్‌పి వి రఘు, పట్టణ సిఐ బి రాజులు పరిశీలించి హత్యకు గల కారణాలపై ఎస్ఐని అడిగితెలుసుకున్నారు.

## వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌పై
# కాంగ్రెస్ నేతలవి సోయిలేని మాటలు

### వారి హయాంలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయే మోటార్లు
### కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి తొక్కాలి : మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై కాంగ్రెస్ నాయకులు సోయి లేకుండా మాట్లాడుతున్నారని...ఓ నాయకుడు ఉచిత విద్యుత్ వద్దంటాడు..మరో నాయకుడు 8 గంటలు చాలంటాడు..అలాంటి నాయకులు మనకు అవసరమా అని రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో బుధవారం రైతు వేదికలో నిర్వహించిన రైతు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయే మోటార్లు ఉండేవని గుర్తు చేశారు. వ్యవసాయం దండగ అని అన్న చంద్రబాబు శిష్యుడే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అని పేర్కొన్నారు. అనాడు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని పోరాటం చేసిన రైతులను లాఠీలతో కొట్టించి కాల్చి చంపిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. నేడు పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు వ్యవసాయ రంగానికి చాలు అంటూ రైతులను మోసం చేయడానికి కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే చీకటి..బిఆర్ఎస్ అంటే వెలుగులని అన్నారు. వ్యవసాయానికి 3 గంటలు కరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలా 24 గంటలు విద్యుత్‌ను అందించే బిఆర్ఎస్ కావాలో రైతులే తెల్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో పాతాళంలోకి తొక్కిపెట్టాలన్నారు. 24 గంటల ఉచిత కరెంటు కోసం ప్రతి యేటా రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రైతుబంధు పథకం కింద 11 విడతల్లో రూ.72 వేల కోట్లు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 1 లక్ష 6 వేల 74 మంది రైతులకు రైతు బీమా అందించినట్లు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎండ కాలంలో కూడా చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు అలుగులు పారుతున్నాయన్నారు. ఒకనాడు బతుకుదెరువు కోసం తెలంగాణ వారు పక్క రాష్ట్రాలకు పోతే.నేడు ఇతర రాష్ట్రాల నుంచి వరినాట్లు వేయడానికి మన రాష్ట్రానికి వస్తున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వామని ప్రతి రైతు అలోచించాలన్నారు. రాఘవాపూర్ గ్రామంలోనే 40 మంది రైతులకు రైతు బీమా అందించామన్నారు. రైతు శ్రేయస్సు కోసం అరాటపడే సిఎం కెసిఆర్‌కు ప్రతి రైతు అండగా నిలువాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎంపిపి శ్రీదేవి, జడ్పీటిసి శ్రీహరిగౌడ్, సర్పంచ్ రమేష్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



రైతు వేదికలో రైతు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

## తగ్గిన సెంట్రల్ బ్యాంక్ నిరర్థక ఆస్తులు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 14.9 శాతం నుండి 4.95 శాతానికి పడిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్ అయిన ఏప్రిల్ నుండి జూన్ నెల వరకూ బ్యాంక్ 7,856 కోట్ల రూపాయల మేర అప్పులను రైటాఫ్ చేయడమే ఇందుకు కారణంగా వెల్లడించింది. ఇదే కాలంలో నికర స్థూల నిరర్థక ఆస్తులు 3.93 శాతం నుండి 1.75 శాతానికి తగ్గాయి. బ్యారోవర్ల నుండి అప్పులను వసూలు చేసే అవకాశం లేనప్పుడు బ్యాంకులు అప్పులను రైటాఫ్ చేస్తాయి. ఈ అప్పులను మాఫీ చేయవు. కానీ ఖాతా పుస్తకాల నుండి తొలగిస్తాయని బ్యాంక్ వర్గాలు వెల్లడించాయి.

## సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు సినారె పురస్కారం

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అశోక్ తేజకు డాక్టర్ సి నారాయణరెడ్డి పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ సారస్వత పరిషత్ ప్రకటించింది. దేవులపలిల రామానుజరావు కళామందిరంలో ఈ నెల 27వ తేదీన జరిగే నారాయణరెడ్డి 92వ జయంతి కార్యక్రమంలో 2023 సంవత్సరానికి సంబంధించిన పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య తెలిపారు. కాగా సుద్దాల అశోక్ తేజపే సి నారాయణరెడ్డి పురస్కారానికి ఎంపిక చేయం పట్ల తెలంగాణ సినిమా అండ్ టివీ స్టిల్ ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కర్ణకోట వెంకటేశ్ హర్షం వ్యక్తం చేశారు. సుద్దాల అశోక్ తేజకు ఈ పురస్కారం దక్కడం చిత్ర పరిశ్రమకు మరింత వన్నె తెచ్చిందన్నారు. అదేవిధంగా తెలుగు చలన చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు, వివిధ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## డ్రగ్స్‌కంట్రోల్ డైరెక్టర్‌గా కమలాసన్‌రెడ్డి
### ఎసిబి డైరెక్టర్‌గా శ్రీనివాస్
### రాష్ట్రంలో ఐదుగురు ఐపిఎస్‌ల బదలీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ఐదుగురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సర్కారు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. వెయిటింగ్‌లో వున్న అదనపు డిజి సౌమ్యా మిశ్రాను పర్సనల్ విభాగంలో నియమించగా అక్కడ వున్న కమలాసన్ రెడ్డిని డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. నగర అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం)గా వున్న ఏ.ఆర్ శ్రీనివాస్‌ను ఎసిబి డైరెక్టర్‌గా నియమించగా వెయిటింగ్‌లో వున్న డిఐజి అంబర్ కిషోర్ ఝాను హోంగార్డుల విభాగం టెక్నికల్ సర్వీస్‌లో బదలీ చేశారు. హైదరాబాద్ సిసిఎస్ డిసిపిగా వున్న శబరీష్‌ను రాచకొండలోని మేడ్చల్ డిసిపిగా నియమించారు.

## ఇంటర్నేషనల్ ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో నారాయణ విద్యార్థికి గోల్డ్‌మెడల్



మెహుల్ బొరాడ్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త :** జపాన్ రాజధాని టోక్యోలో నిర్వహించిన ఇంటర్నేషల్ ఫిజిక్స్ ఒలింపియాడ్ -2020లో భారత దేశానికి చెందిన విద్యార్థులు మూడు స్వర్ణ రెండు రజత పతకాలు సాధించారు. నారాయణకు చెందిన మెహుల్ బొరాడ్ గోల్డ్ మెడల్ సాధించారు.ఇతడు నారాయణ కాలేజి విద్యార్థి కావటం మరో విశేషం.ఢిల్లీకి చెందిన ఆదిత్య పుణేకు చెందిన ధ్రువ్‌షాలకు కూడా స్వర్ణ పతకం దక్కింది. చండిగఢ్ కు చెందిన రాఘవ్ గోయల్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రిథమ్‌కేదియా రజిత పతకాలు సాధించారు. భారత్ నుంచి మొత్తం ఐదుగురు విద్యార్థులు ఈ పోటీలోపాల్గొనగా, అందరూ పతకాలు నెగ్గడం విశేషం, ఈ సందర్భంగా మెహుల్ మాట్లాడుతూ నారాయణప్రోగ్రామ్, టీచర్లు ప్రోత్సాహంతోనే ఈ ఘనవిజయం సాధ్యమైనట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతిష్ఠాత్మకమైన ఐఐటి ముంబాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించిన మోహుల్, తలితండ్రుల ప్రోత్సాహంఎంతగానో వుందన్నారు.ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ సింధూర, పి.శరణి మాట్లాడుతూ గర్వించదగ్గ క్షణాన్ని పంచుకుంటూ విద్యార్థి మెహుల్, వారి తలితండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నాము. అవిశ్రాంతగా మద్దతు ఇచ్చిన అధ్యాపకులకు మార్గదర్శకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అధికార ప్రతినిధులు ప్రజాపక్షంగా స్పందించాలి
### ఎఐసిసి ఇన్‌చార్జి ఠాకరే

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికార ప్రతినిధులు ప్రజా క్షేత్రంలో వుంటూ ప్రజా సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు ప్రజాపక్షంగా స్పందించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎఐసిసి ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఎఐసిసి రోహిత్ చౌదరి,టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి అధికార ప్రతినిధులు పాల్గొన్న సమావేశంలో మాణిక్‌రావ్ ఠాక్రే మాట్లాడుతూ స్థానిక సమస్యలపై వెంటనే స్పందించాలని కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకు పోరాడితే ప్రజలు మనలను నాయకులుగా ఎంచుకుంటారని ఆయన చెప్పారు.జిల్లాల వారిగా సమస్యలు గుర్తించాలని కోరారు. పార్టీ నియమ నిబంధలకు అనుగుణంగా సిద్దాంతాల మేరకు నడుచుకోవాలని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి అధికాప్రతినిధుల పాత్ర చాలాకీలకమని తెలిపారు. ప్రతి అంశంను విభిన్న కోణాలలో లోతుగా ఆలోచించి నిర్ణయాలు చేయాలని సూచించారు.అధికార ప్రతినిధిగా రాణించితే ప్రజలలో మంచి గుర్తింపు వుంటదని అన్నారు.



# కోమటిరెడ్డి వెంకటరెడ్డితో మహేందర్‌రెడ్డి మంతనాలు!

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మాజీ మంత్రి పీ.మహేందర్‌రెడ్డి కారు దిగుతారా.. అంటే ఔను అనే సమాధానాలు వస్తున్నాయి. తాండూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసేందుకు బీఆర్ఎస్‌లో టిక్కెట్ ఆశిస్తూనే కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు సాగిస్తూనే ఉన్నారు. మూడు నెలలుగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లో హస్తం పెద్దలతో పలుమార్లు భేటీ అయిన మహేందర్ బుధవారం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో మంతనాలు జరిపినట్లు రాజకీయవర్గాల సమాచారం. ఆయన వెంట పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కూడా ఉన్నారని విశ్వసనీయవర్గాలు తెలిపాయి. ఉమ్మడి జిల్లాలో పలు అసెంబ్లీ స్థానాలకు తాను సూచించిన అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పించాలని కోరినట్లు సమచారం. అయితే, పీసీసీ చీఫ్ రేవంత్‌తో మహేందర్‌కు మంచి స్నేహం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో పాత కాపుల మాటకు ప్రాధాన్యత ఉంటుంది. తాను పార్టీలో వస్తే సీనియర్ల నుంచి అభ్యంతరాలు రాకుండా కోమటిరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వంటి నేతలను కలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

**వికారాబాద్ జిల్లాలో మారుతున్న రాజకీయాలు**

ఒకవైపు బీఆర్ఎస్‌లో టిక్కెట్ నాకే అంటూ ప్రకటించిన మహేందర్‌రెడ్డి ఇటీవల తాండూరులో పార్టీ ఏదైనా పోటీ ఖాయమని బల్ల గుద్ది మరీ చెబుతున్నారని ఆయన అనుయాయులు చెబుతున్నారు. వికారాబాద్ జిల్లాలో తనతో పాటు పరిగి నుంచి డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డికి కూడా కాంగ్రెస్ టిక్కెట్ ఇప్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి సీనియర్ కావడం వల్ల ఆటంకాలు వస్తున్నాయి. అయితే, మనోహార్‌రెడ్డి మాత్రం తనకు బీఆర్ఎస్ వీడకపోవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఆయనకే టిక్కెట్ కన్ఫర్మ్ అయినట్లు అభిమానులు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో సందెట్లో సడేమియా అన్నట్లు ఎంపీ రంజిత్‌రెడ్డి కూడా పరిగి అసెంబ్లీ నియోజకవర్గంపై కన్నేశారని సమాచారం. రాజేంద్రనగర్‌లో పోటీ చేయాలని ప్రయత్నాలు చేసిన రంజిత్‌కు సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత వచ్చినట్లు తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రంజిత్‌రెడ్డిని ఈ జిల్లా ఓటర్లు మరోసారి ఆదరిస్తారా, లేదా వేచి చూడాల్సిందే. తాండూరులో సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి వర్గీయులు టిక్కెట్ తమకే ఖరారు చేశారని ప్రచారం చేస్తున్నారు. గత రెండు, మూడు రోజులుగా పైలెట్ శిబిరంలో సంబరాలు నెలకొన్నాయి.

వికారాబాద్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆనంద్‌కు సొంత పార్టీలో కుంపటి రోజు రోజుకు ఎక్కువైంది. అయితే, మహేందర్‌రెడ్డి వర్గీయులు వికారాబాద్‌లో ఎక్కువగా ఉన్నందున వారంతా కాంగ్రెస్‌కు వెళతారా, లేక బీఆర్ఎస్‌లో చిచ్చు రగుల్చుతారా వేచి చూడాలని అనుకుంటున్నారు. ఏది ఏమైనా ఇటు లీడర్, అటు కేడర్ అయోమయ పరిస్థితిలో ఉండటం జిల్లా రాజకీయాల్లో ఇదే మొదటిసారని భావిస్తున్నారు.

## 28 డిప్యూటీ కలెక్టర్లు బదలీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 28 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను,డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 31వ తేదిలోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నవీన్ మిట్టల్ బదిలీ ఉత్తర్వులు దశలవారిగా జారీ చేస్తున్నారు. మరో విడుత బదిలీలు వచ్చే రెండు మూడు రోజుల్లో చోటుచేసుకోబోతున్నాయి. మంచిర్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూధన్ నాయక్ ఖమ్మం అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గాబదిలీ చేశారు. మెదక్ అదనపు కలెక్టర్ జి రమేష్‌ను ఎస్‌జిడిసి,యుఎల్‌సి హైదరాబాద్‌కు బదిలీ చేశారు. డి వేణుగోపాల్‌ను ములుగుకు, కె.వెంకటేశ్వర్లు భూపాలపల్లికి, కె.సీతా రామారావు ఆసీఫాబాద్‌కు, నూతి మధుసూధన్ అదనపుకలెక్టర్ (రెవెన్యూ)హైదరాబాద్‌కు పోస్టింగ్ ఇచ్చారు. ఏ,పద్మశ్రీ డిఆర్‌వోగా జి వెంకటేశ్వరుల్ల అదనపు కలెక్టర్ మెదక్,భాగ్యారావు ఆర్డీవో బాన్సువాడ, కె.శ్యామలాదేవి ఎస్‌డిసి (టిడబ్ల్యు) ఊట్నూర్, జెఎల్‌బి హారీప్రియ డిఆర్‌వో మల్కాజిగిరి, డివేణు మహబూబ్‌నగర్ నీటిపారుదలశాఖ స్పెషల్ కలెక్టర్‌గా, సిహెక్ మధుమోహన్ ఆర్డీవో పెద్దపల్లి, డి.కొమురయ్య నారాయణ్‌ఖేడ్, టిపివినాగలక్ష్మి ఎస్‌డిసి (ఎల్‌ప మేడ్చెల్ మల్కాజిగిరి, ఆర్ దశరథ్ ఆర్డీవో స్టేషన్‌ఘనపురం, స్వర్ణలత ఆర్డీవో ఖమ్మం, వి.హనుమ ఆర్డీవో మంథని, టి.రవి ఆర్డీవో సికిందరాబాద్, కె.మాధవి భద్రాచలం ఆర్డీవో, బి.శకుంతల ఆర్డీవో మంచిర్యాల, చంద్రశేఖర్ గద్వాల ఆర్డీవో, వి.రాములు నాగర్‌కర్నూల్ ఆర్డీవో, అలివేలు మహబూబాబాద్ ఆర్డీవో కెఎస్‌బి కుమారి రంగారెడ్డి ఎస్‌డిసి (ఎల్‌పి) పి.నాగరాజు కొల్లాపూర్ ఆర్డీవో, శిరీష కొత్తగూడెం ఆర్డీవోగా పోస్టింగ్ ఇచ్చారు.

## పాలక పార్టీకి అనుకూలంగా పోలీసు బదలీలు: భట్టి

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న పోలీసు బదిలీలు పాలకపార్టీకి అనుకూలంగా మార్చుకుంటుందని తెలంగాణ శాసనసభ పక్షనేత మల్లు భటి విక్రమార్క ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం పోలీసు బదిలీలను ప్రభుత్వ ఇష్ఠానుసారంగా చేస్తున్నా కనీసం శ్రద్ద తీసుకోవడంలేదని ఆరోపించారు. తెలంగాణలో గత కొద్ది రోజులుగా జరుగుత్ను పోలీసు బదిలీలు పాలక పార్టీ తనకు అనుకూలంగా మార్చుకొందని ఆయన ఆరోపించారు.ప్రజలకోసం పనిచేయాల్సిన వ్యవస్థను నిర్వీర్యం చేయడం తగదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికల బదిలీలు పూర్తిగా పారదర్శకత లేకుండా జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ఎన్నికలసంఘం ఈ బదిలీలపై దృష్ఠిసారించాలని ఆయన కోరార

# తెలిసిన వారి ఇంటికే కన్నం!

- 19 లక్షల నగదు స్వాధీనం.. ఇద్దరు నిందితుల రిమాండ్
- కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**తాండూరు, జులై 19, ప్రభాతవార్త :** డబ్బుల కోసం ఆశపడి దురుద్దేశంతో తనకు తెలిసిన వారింటికే కన్నం వేశారు. ఇటీవల తాండూరులో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా చేదించారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుండి రూ. 19లక్షల నగదును స్వాదీనం చేసుకున్నారు. బుధవారం తాండూరు పోలీస్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పాల్గొని కేసు వివరాలను వెల్లడించారు. పట్టణంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన అల్గారి మజీద్ సమీపంలో నివాసముంటున్న ఆర్టీఐ కన్సల్టెంట్ వాజీద్ ఈ నెల 13న హైదరాబాద్‌లో జరిగిన వివాహానికి వెళ్లారు. మరుసటి రోజు వచ్చి చూసే సరికి ఇంట్లోని బీరువాలో ఉన్న రూ.20లక్షలు చోరీకి గురైయ్యాయి. వాజీద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. అయితే, వాజీద్‌కు అబ్బుబకార్ ఖురేషీ అనే వ్యక్తి ముందు నుంచే పరిచయం. అబ్బుబకార్ వాజీద్ దగ్గర కొని రోజులు పనిచేశాడు. వాజీద్ దగ్గర ప్లాట్ అమ్మిన డబ్బులు ఉన్నట్లు ముందు నుంచే పసిగట్టాడు. అడబ్బులను కాజేయాలని అబ్బుబకార్ తన పెద్దమ్మ కుమారుడు అబిసోఫియాన్‌తో కలిసి ప్లాన్ చేశారు. ఈ ప్లాన్‌లో తాండూరుకు చెందిన ఎండి ఖలీల్, పాత తాండూరుకు చెందిన తౌసిఫ్, ఇందిరమ్మ కాలనీకి చెందిన దీపక్ అలియాస్ కిట్టులను కలుపుకున్నారు. ఈ నెల 13న వాజిద్ బందువుల పెళ్లి కోసం హైదరాబాద్ వెళ్లినట్లు తెలుసుకున్నారు. ముందు వేసుకున్న పథకం ప్రకారం అదేరోజు రాత్రి 7గంటల ప్రాంతంలో వాజిద్ ఇంటి దగ్గరు వచ్చి రెక్కి నిర్వహించారు. రాత్రి 11గంటల ప్రాంతంలో అబ్బుబకార్, ఖలీల్‌లు హీరో హోండా ఫ్యాషన్ ప్రో(ఎపి28ఎఎక్స్ 8265) బైక్‌పై వాజిద్ ఇంటికి చేరుకోగా తౌసిఫ్, అబుసోపియాన్, కిట్టులు ఆటోలో బ్రిడ్జి కింద ఆగిఉన్నారు. దొంగతనానికి వచ్చే ముందు అబుబకార్, ఖలీల్‌లు రాయల్ కాంటా దగ్గర ఓ లారీలో నుండి ఇనుప రాడ్‌ను వెంటతీసుకు వచ్చారు. ఇంటి వెనుక నుండి గొడ దూకి వెళ్లి రాడ్ సహాయంతో ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువా తాళాలు అక్కడే ఉండటంతో బీరువాను తెరిచి అందులోని ఎత్తుకొని అక్కడి నుండి పరారయ్యారు. అక్కడి నుండే అటోలో ఉన్న తౌసిఫ్, సోఫియాన్, కిట్టులకు ఫోన్ చేసి వారిని రాయల్ కాంటా నుంచి జిల్లా ఆసుపత్రి వద్దకు రమ్మని చెప్పి.. వారు మాణిక్ నగర్ నుండి జిల్లా ఆసుపత్రి దగ్గరకు చేరుకున్నారు. అనంతరం అక్కడి నుండి పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీ వద్ద ఖాళీ ప్రదేశ వద్దకు చేరుకొని డబ్బులను లెక్కించారు. రూ.500నోట్లు 40కట్టలు లెక్కించి రూ.20లక్షలు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం అక్కడి నుండి పట్టణంలోని యాదిరెడ్డి చౌరస్తా సమీపంలో ఉన్న పాత బడిన 365హోటల్ వ్దకు చేరుకొని అందులో నుండి రూ.1లక్ష తీసుకొని రూ.20వేల చొప్పున అందరు పంచుకున్నారు. మిగతా రూ.19లక్షలు ఎవరికి అనుమానం రాకుండా అక్కడే చెత్తకుప్పలో దాచిపెట్టి ఆటోను, బైక్‌ను అక్కడే వదిలేసి పారిపోయారు. అయితే, మరుసటి రోజు వాజిద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ పర్యవేక్షణలో పట్టణ సిఐ రాజేందర్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఇంటి పరిసరాల్లో ఉన్న సిసి కెమరాల ఆధారంగా పరిశీలించగా అబ్బుబకార్ అనుమానాస్పందగా కనిపించారు. బుధవారం ఉదయం అబుబకార్ పట్టణంలోని రాయల్ కాంటా సమీపంలో ఇంటికి వెళ్తుండగా పోలీసు బృదం అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా నేరం అంగీకరించాడు. అబ్బుబకార్ ఇచ్చిన సమాచారం మేరకు అబుసోఫియాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగతా ముగ్గురు ఖలీల్, తౌసిఫ్, కిట్టులు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వివరించారు. అబ్బుబకార్, సోఫియాన్‌లపై ఎలాంటి కేసులు లేవని.. మిగతా ముగ్గురిపై అల్లర్ల కేసులు ఉన్నాయని తెలిపారు. 72గంటలలో కేసును చేదించిన డిఎస్పీ శేఖర్‌గౌడ్, సీఐ రాజేందర్‌రెడ్డిని ఎస్పీ అభినందించారు. అదేవిదంగా చాకచక్యంగా కేసును చేదించేందకు కృషి చేసిన కానిస్టేబుళ్ల అంజద్, శివ, సాయప్ప, షబ్బీర్‌లు అభినందిస్తూ వారికి క్యాష్ రివార్డును అందజేశారు.




మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి.

**శ్రీ ఝూంసింగ్ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం**
గుడిమల్కాపూర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం
L.R.No.6/1123/2023, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 19.07.2023
శ్రీ ఝూంసింగ్ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం, గుడిమల్కాపూర్, హైదరాబాద్‌నకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా మొత్తం రూ.7,00,000 (రూపాయలు ఏడు లక్షలు మాత్రమే)తో ఆలయం స్లాబ్‌కు, మైనర్ పనులకు టెండర్ కోరబడినది. మరింత ఎక్కువ సమాచారానికి https://tender.telangana.gov.in దర్శించండి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 20.07.2023, బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది (దాఖలు): 03.08.2023.
సం/- అసిస్టెంట్ కమిషనర్ & ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, సెల్: 9000986102
DIPR.No.4443-PP/CL/Advt/1/2023-24, తేది: 19.07.2023

వార్త

అద్భుతాలలో అద్భుతం,
దైవం సృష్టించిన మహాద్భుతం మనిషి.

- కార్లైల్

# తిరోగమిస్తున్న సహకార వ్యవస్థ!


'అప్పిచువాడు వైద్యుడు, నెప్పుడు నెడతెగకపారు యేరును ద్విజుడున్ జొప్పిన ఊరునుండుము చొప్పడకున్నట్టి ఊరు చొరకుము సుమతీ అంటూ కొత్త ప్రదేశంలో స్థిరపడాలనుకునే వారికి సుమతీ శతకకారుడు కొన్ని సూచనలు ఇచ్చారు. అందులో అన్నింటికంటే ముఖ్యమైనది అప్పు. ఆరోగ్యం, నీరు కంటే అప్పిచ్చువారికే అగ్రతాంబూలం ఇచ్చారు. అప్పుకు అంతటి ప్రాధాన్యత ఉంది. ఇది కొత్తగా చెప్పేదికాదు. ఎంతో అనుభవంతో కాచి వడబోసి వెల్లడించిన సుమతీశతక నీతి ఇది. పూర్వీకుల నుంచి కూడా గ్రామీణ రంగంలో రైతులను ఆదుకునేందుకు అప్పులు అందించే వ్యవస్థ ఏదో ఒక రూపంలో కొనసాగుతూ ఉండేది. ఆ గ్రామంలో అవసరాలను బట్టి రైతులకు రుణసహాయం అందించే వారు. దిగజారిపోతున్న మానవ విలువలతోపాటు ఆ వ్యవస్థ కూడా కేవలం లాభాపేక్ష ధ్యేయంగా మారి అధికవడ్డీలు, అపరాధ వడ్డీలంటూ అమాయకులను దోపిడీ చేయడం ఆరంభించింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 'నాగు'లంటూ పంటకాలానికి బస్తాకు బస్తా రెట్టింపు వసూలు చేసే విధానం చోటు చేసుకున్నది. ఈ నాగులు, అపరాధవడ్డీలు చెల్లించలేక ఎన్నో కుటుం బాలు వీధినపడ్డాయి. దీని నుంచే వెట్టిచాకిరి ఆవిర్భవించింది. అప్పులతో సతమతమై కుదేలైపోతున్న రైతులను గ్రామీణ పరిస్థితులను అర్థం చేసుకున్న భారత్‌లోని ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం 1904లో సహకార వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. 1911 మార్చి 17న గుంటూరులో జిల్లాస్థాయి సహకార బ్యాంకు ఆవిర్భవించింది. ఆ తర్వాత అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజుపట్టాభి సీతా రామయ్య వంటి పెద్దలు కలిసి విజయవాడ కో ఆపరేటివ్ బ్యాంకు స్థాపించారు. అందులో నుంచి విడిపోయిన పట్టాభిసీతారామయ్య భూములు తనఖా పెట్టుకొని దీర్ఘకాలిక రుణాలు ఇచ్చే భూ తనఖా బ్యాంకులను భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా కృష్ణాజిల్లా గుడ్లవల్లేరులో 1925 అక్టోబరు 31వ తేదీన శ్రీకారం చుట్టడంతో గ్రామీణ రంగంలో రుణవసతులు కల్పించడంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి 1964లో సహకార చట్టం వచ్చింది. రైతుల కష్టాన్ని, వడ్డీ చక్రవడ్డీ రూపంలో దోచుకుంటున్న కొందరు వ్యాపారులకు పెత్తందారులకు ఇది ఇబ్బంది కలిగించినా రైతులకు మాత్రం వరప్రసా దంగా పరిణమించింది. గ్రామీణ రంగంలో సహకార పరపతి వ్యవస్థ ప్రవేశించడంతో ఆ బాధలు తప్పి పోయాయని రైతులు ఆనందించారు. అంతేకాకుండా రుణగ్రస్తులపై అలాంటి అవమానకర ఒత్తిడిలు తీసుకు రాకుండా ప్రభుత్వం కూడా ముందు జాగ్రత్తలు తీసుకొని వంటపాత్రలు తీసుకెళ్లరాదని స్పష్టమైన నిబంధనలు రూపొందించింది. సహకార వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగి కోట్లాది రూపాయలు అప్పులిచ్చే పరిస్థితి ఏర్పడింది. ఇలా రైతులు, కార్మికులు, తదితర వర్గాలను వడ్డీవ్యాపారుల, దళారుల కబంధ హస్తాల నుండి కాపాడే అవసరం మేరకు ఆర్థికసహాయం అందిం చి ఆదుకునే పవిత్ర ఆశయంతో ప్రారంభమైన సహకార వ్యవస్థ గత రెండు, మూడు దశాబ్దాలుగా పతనావస్థకు చేరుకుంటుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఒకనాడు రైతులకు కార్మికులకు ఇతర వర్గాలకు కల్ప తరువుగా ఉన్న ఈ సహకార రంగంలో మితిమీరిన రాజకీయ జోక్యం ఆరంభం కావడంతో క్షీణదశ మొద లైందనే చెప్పొచ్చు. ఎప్పటికప్పుడు సహకార రంగాన్ని మరింతగా పటిష్టం చేసి అన్నివర్గాలకు ఆ సేవ విస్తరింప చేస్తా మని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపు స్థాయిలో ఆ వ్యవస్థ దిగజారిపోతున్నది. ఇప్ప టికే తెలుగు రాష్ట్రాల్లో కొన్నివేల సహకార సంఘాలు మూత పడ్డాయి. అదే దారిలో మరికొన్ని పయనిస్తు న్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అసలు సహకార వ్యవస్థ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని అనేక మంది సహకార ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణ వసూళ్లలో కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరు గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం అవుతున్నా యేమో ననిపిస్తున్నది. మొన్న ఆ మధ్య తెలంగాణలో ఓ రైతు అప్పు చెల్లించలేదని ఇంటి తలుపులు తీసుకు వెళ్లారు. ఆ తలుపులతో అప్పులు తీరవని తెలిసినా అవమానకర పరిస్థితులు ఆ అన్నదాతకు కల్పించేందుకే అలా వ్యవ హరించారు. ఇక సొసైటీల్లో సహకార సంఘాలు అవస రానికి మించి ఆదాయ వ్యయాలతో నిమిత్తం లేకుండా ఉద్యోగులను నియమించడంతో జీతాలు కూడా చెల్లించ లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఓట్ల కోసం భూములు లేనివారిని కూడా సభ్యులుగా చేర్చే విధానానికి శ్రీకారం చుట్టారు. జీతాలు ఇవ్వలేక పోవడంతో కొందరు ఉద్యో గులు రైతుల వద్ద నుంచే రుణాలు వసూలు చేసుకొని వాడుకున్నారు. మరొకపక్క రైతులకు తెలియకుండా వారి పేరున రుణాలు తీసుకొని భోంచేసిన పెద్దల హస్తలాఘవం కూడా వ్యవస్థకు చేటు తెచ్చింది. కావడి ఎన్ని వంకలు తిరిగినా ఇంటికి చేరాల్సిందే అన్నట్లు ఈ భారమంతా రైతులు మోయాల్సిందేనన్న వాస్తవాన్ని నేతలు పట్టించుకోవడం లేదు. మొత్తం మీద 'ఒకరి కోసం అందరు కలిసి .... అందరి కోసం ఒకరు నిలిచి..' అన్న సహకార స్ఫూర్తికే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా పాలకులు ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థకు తూట్లు పొడవకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంది.

చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

ఎవరైనా చక్రవర్తిగా, రాజుగా, న్యాయమూర్తిగా జీవించవచ్చుగాని మనిషిగా అతను మరణించి తీరాలి.



డేనియల్ వెబ్‌స్టర్

## ప్రజావాక్కు



### రహదారి నిర్మాణానికి మోక్షమెప్పుడు?

శ్రీకాకుళంజిల్లా నియోజకవర్గంలో కీలకమైన మక్కువ సాలూరు రహదారి నిర్మాణానికి మోక్షం కలగకపోవడం బాధాకరం. స్థానిక ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు నిధులు మంజూరై రెండేళ్లగడిచినా 20శాతంమేర మాత్రమే పనులు ఇప్పటివరకు జరిగాయి. ఇప్పటివరకు సుమారు రూ. మూడు కోట్ల మేర పనులు జరిగినా సకాలంలో బిల్లుల చెల్లింపులు కాకపోవడం వలన అర్ధాంతరంగా పనులు ఆగిపోయాయి అని మీడియాలో నిత్యం వార్తలు వస్తున్నాయి. కాగా ఏళ్ల గడుస్తున్నా మక్కువ సాలూరురహదారినిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మక్కుల నుంచి శంబర, మామిడిపల్లి మీదుగా సాలూరు చేరుకోవాల్సిన దుస్థితి నెల కొంది. 20 కిలోమీటర్ల దూరానికి అదనంగా ఏడు కిలోమీటర్ల మేర ప్రయాణించాల్సివస్తోంది. రహదారి పూర్తిగా గతుకుల మయం అవడం వలన ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రస్తుత పరిస్థితుల్లో మండల కేంద్రా నికి చేరుకునే ఈ రహదారి నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యశాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలో ఖాళీలభర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడుమాసాలకు ఒకసారివస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడంలేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రాన ట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడం లేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య,ఆరోగ్య శాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు.

-కె. రామారావు, నల్గొండజిల్లా

### పెరుగుతున్న నేరాలు

నేరాలు, హత్యలురోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమకుటుంబానికి అన్యాయం చేశారనేకారణం వల్ల, ప్రేమ వ్యవహారాల వల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ బాగా అభివృద్ధి చెందింది.తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్య లుచేస్తూ ఉండవచ్చు.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

### వ్యవహారశైలి మారాలి

ఒకప్పుడు అధికార, ప్రతిపక్ష సభ్యులు హుందాగా సద్విమర్శలు చేసుకునేవారు.సునిశితమైన వ్యాఖ్యలతో రాజకీయపరమైన సిద్ధాంతపరమైన లోపాలనుప్రస్తావించేవారు.చట్టసభల లోపల, వెలుపల స్నేహభావంతో మెలిగి తమ వ్యక్తిత్వాలతో ప్రజలను ఆకట్టుకునేవారు. కానీ ఇప్పటిపరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా మారిపోయింది. నేటి మన రాజకీయపార్టీల నాయకులు తిట్లు, అశ్లీలమైన పదాలతో బూతుపురాణాలకు సైతం దిగుతున్నారు. పరస్పరదాడులు, ప్రతికారాలకు పాల్పడుతున్నారు. ఈ చర్యల వల్ల ప్రజల్లో రాజకీయాలన్నా, పార్టీల నాయకులన్నా ప్రేమ భావన తగ్గిపోయి చులకనభావం ఏర్పడుతున్నది. నాటి నేతల వ్యవహారశైలిని, నడవడికను ఆదర్శంగా తీసుకుని మెలిగినప్పుడే నేటినాయకులు ప్రజావిశ్వాసం చూరగొనే వీలుంది. ఫలితంగా రాజకీయాలకు, నాయకులకు గౌరవం ఇనుమడిస్తుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### పిల్లలకు విలువలు నేర్పండి

పిల్లలకు నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.మైనర్ పిల్లలకి వాహనాలు ఇవ్వకండి. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచండి. సెల్‌ఫోన్లలో ఆటలు కాకుండా,శారీరక శ్రమ కలిగించే ఆటలకు ప్రాధాన్యం ఇవ్వండి. తద్వారా క్రీడాస్ఫూర్తి పెరిగి ఒత్తిడికి దూరంగా ఉండేటట్లు నేర్పండి.సంబంధాలు తెలియచేయడానికి నాన్నమ్మ, అమ్మమ్మ లుండే గ్రామాలకు తీసుకువెళ్లండి.మంచి విలువలు తెలియచేసే పుస్తకాలు చదివించండి. విహార యాత్రలకు తీసుకువెళ్లండి. వీలైనంతవరకు పిల్లలతో గడపడానికి ప్రయత్నించండి. జీవితం అంటే కేవలం డాక్టర్లు, ఇంజినీర్లు అనే భావన నుండి ముందు తల్లిదండ్రులు గ్రహించి పిల్లలకి మంచి వ్యక్తిత్వం నేర్పండి.

-డి.జె.మోహన్‌రావు, శ్రీకాకుళంజిల్లా

### పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్టులపై వంతెనలపనులుచాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి. గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి వచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వైద్యం సేవనా, వ్యాపారమా?

ప్రాథమిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలేతప్ప అవకతవక సంస్క రణలతో వారిపై భారాన్ని పెంచి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయకూడదు. క్యూబా, థాయిలాండ్, యూరప్ వంటిచోట్ల ఉన్న మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అనుభవాన్ని అధ్యయనంచేసి వైద్య రంగాన్ని మెరుగుపర్చుకోవాలి. లేదంటే ఈ తప్పుడు విధానాల వల్ల అంటువ్యాధులు ప్రబలి, జాతీయ భద్రతకే ముప్పు వాటిల్లవచ్చు. మనవైద్యరంగాన్ని నిర్వీర్యపరిచే ఇలాంటి బిల్లులు సమా నత్వాన్ని చాటలేవు. వైద్యాన్ని మొత్తం ప్రభుత్వపరంచేసి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచే విధానాలు మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడగలవు. సేవారంగాన్ని వ్యాపారం మింగేస్తే అలాంటి దేశానికి భవిష్యత్తు ఉండదు. ఈవిషయాన్ని పాలకులు కనీసం ఈ ఎన్నికల వేళ అయినా గుర్తించాలి.



మన్నారం నాగరాజు

భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్ అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లోసుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టం చేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు, గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు, ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి పరిధిని విస్తరించారు. మనదేశంలో 1947వ సంవత్సరంలో సగటు జీవిత కాలం 32సంవత్సరాలు ఉండేది. 1951లో 37.2, ఇప్పుడు సగటున 70 సంవత్సరాలకు మించే ఉన్నది. ఇక భారతదేశంలో వివిధ ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతూ సమాజంలోని సామాన్య మానవుని ఆర్థిక, సామాజిక వ్యవస్థను నిర్వీర్యం చేసి సంక్షోభంలోకి నెట్టుతున్నాయి. పుట్టిన బిడ్డ నుంచి చనిపోయే వృద్ధుని వరకు వయసుతో నిమిత్తం లేకుండా అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ ఆస్పత్రుల్లో చౌకధర నాణ్యమైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తూ డాక్టర్లకే అంతుచిక్కని విధంగా తయారు కావడం జరుగుతన్నది. లక్షలాది మంది ఆరోగ్య సంరక్షణకు సరైన సౌకర్యాలు అందక అసువులు బాస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాన్య మానవుడు ఆరోగ్యఖర్చులు భరించలేక ఆరోగ్య భద్రత కొరవడి రోడ్డున పడే పరిస్థితి కలుగుతున్నది. ఆసంక్రమిత వ్యాధులైన కేన్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, కిడ్నీ సంబంధిత వ్యాధులు సంక్రమిత వాధ్యులైన క్షయ,న్యూమోనియా, కలరా, టైఫాయిడ్, హైపటైటిస్, డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల తీవ్రత రోజురోజుకు పెరుగుతూ మానవాళిని కబళిస్తున్నాయి. ఈ వ్యాధులకు ప్రభుత్వ హాస్పిటల్లో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం వలన ప్రైవేట్ హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ గ్రామీణ, పట్టణ పేద ప్రజలు వైద్య ఖర్చులు భరించలేక ఆర్థికంగా నష్టపోయి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం ప్రబలుతున్న వ్యాధులకు సమగ్రమైన కారణాలు తెలుసుకుంటూ నివారణ చర్యలు, సౌకర్యాలపై దృష్టి పెడుతూ ఆరోగ్య ముప్పును అరికట్టవలసిన అవసరం ఉన్నది. భారతదేశంలో పారిశుధ్య లోపం వలన పెరుగుతున్న జనాభాకు సరిపడా స్వచ్ఛమైన మంచినీరు అందకపోవడం, సరైన మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, అదే విధంగా పరిశ్రమలు, వాహనాల కాలుష్యాల ప్రభావం వలన ప్రజలు రోగాలబారిన పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేకపోవడం పరాకాష్ఠ. ఇక ప్రైవేట్ వైద్య కళాశాలలు 90వ దశకం తర్వాత విపరీతంగా పుట్టుకొచ్చాయి. వాటిని నియంత్రించి, ప్రమాణాలకి చేరని వాటిని రద్దు చేసి, మిగిలిన వాటిని ప్రభుత్వపరం చేయాలి. అప్పుడు నియంత్రణ సజావుగా, సమానంగా ఉంటుంది. అంతేగానీ, హెచ్చుతగ్గులను అలాగే ఉంచి సమానత్వం ఎలా సాధిస్తారు? ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలల్లో డీమ్డ్ యూనివర్సిటీల్లో 80 శాతం సీట్ల ఫీజుని ప్రభుత్వం నిర్ణయిస్తుంటే, 15శాతం సీట్లు ప్రైవేట్ కాలేజీ చేతిలో ఉండేవి. ఇప్పుడు ఈ బిల్లుల్లో దాన్ని 50 శాతం చేశారు. ఇది పేదలకి ఎలా ఉపకరిస్తుంది? అందుకే దీన్ని 'ప్రజా వ్యతిరేక, పేదల వ్యతిరేక' బిల్లుగా డాక్టర్లు అభివర్ణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లని పెంచే దిశగా ఈ బిల్లుని ఏర్పరిచామని చెప్పే ప్రభుత్వం ఇలా ధనికులకి కోటాని పెంచి, పేదలకి అవకాశాలు తగ్గించేస్తోంది. కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్లుగా కొందరికి లైసెన్స్ ఇచ్చే అధికారం ఈ కమిషన్‌కు ఉంది.ఈ మధ్య స్థాయి ప్రాక్టీషనర్ల స్థాయి ఏమిటనేది స్పష్టం చేయడం లేదు. కానీ వారు ప్రాథమిక వైద్యస్థాయిలో కొన్ని మందులు వాడవచ్చని ప్రతి



పాదించారు. ఎంబిబిఎస్ కాని వారికి ఆరు నెలల బ్రిడ్జి కోర్సు ఏర్పాటు చేసి వారిని గ్రామీణ డాక్టర్లుగా గుర్తించే ప్రతిపాదనని అందరూ అడ్డుకోగా, ఇప్పుడు మాటలు మార్చి,అదే ప్రతిపాదనను దొడ్డితోవన తీసుకొచ్చి, నకిలీ డాక్టర్లకి అవకాశం కల్పిస్తున్నారు. అల్లోపతి డాక్టర్లు పల్లెలకు పోవడం లేదని, పల్లెల్లో ఆరోగ్య వ్యవస్థని పటిష్టం చేయడం కోసం ఈ చర్య తప్పదని అంటున్నారు. ప్రతియేటా 60 వేల మంది డాక్టర్లు తయారవుతున్నారు. వారిలో కొద్ది మందికి మాత్రమే కాంట్రాక్టు ఉద్యోగాలు దొరుకుతున్నాయి. మిగిలిన వారు పల్లెలకి పోతామని, దానికి తగిన వసతులు కల్పించమని, జీతాలు తగినట్టు ఇవ్వమని చెబుతూ కొన్ని సౌకర్యాలు ఇవ్వమని కోరుతున్నారు. కానీ ఈ నిరుద్యోగుల మొర ఆలకించకపోగా, నిపుణులని పక్కకినెట్టి, అరకొర వైద్యం తెలిసిన వారిని అందలమెక్కించి ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. ఏ రంగానికి ఆ రంగాన్ని వృద్ధి చేయకుండా అడ్డదారిలో వైద్యాన్ని ప్రవేశపెడితే, ఆయుష్ విద్యార్థులు మాత్రం తమ ప్రమాణాలని ఎలా పెంచుకోగలరు? వైద్య రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచి ప్రభుత్వ వైద్య సంస్థల ప్రమాణాలని పెంచి అల్లోపతి డాక్టర్ల నియామకాలను పెంచితే సమస్య పరిష్కారం అవుతుంది కానీ ఇలా చిట్కాలతో సమస్య తీరదు. నిజానికి డాక్టర్ల కొరత లేదు. స్పెషలిస్టుల కొరత ఉంది. పీజీ సీట్లు పెంచి, వారి నైపుణ్యాన్ని పెంచి వారిని ప్రభుత్వ రంగంలో నిలిపి ఉంచుకోగలిగితే వైద్య రంగం పురోగమిస్తుంది. కానీ అన్ని రంగాల్లో లాగానే వైద్యరంగంలో కూడా కార్పొరేట్లకి రాయితీలు ఇస్తూ ప్రాథమిక వైద్యసేవలని దెబ్బతీస్తున్నారు. మనదేశంలో ప్రాథమిక ఆరోగ్య విధానం దిగజారిపోతోంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచే విధానాలు అంటువ్యాధులని నియంత్రించే ప్రాథమిక సూత్రాలు అడుగంటిపోతున్నాయి. జీవన విధాన మార్పులతో వచ్చే వ్యాధులకి మాత్రమే ప్రాధాన్యతనిచ్చే కార్పొరేట్ వైద్యం రాజ్యమేలుతోంది. ప్రజల జీవన ప్రమాణాలని పెంచే ప్రాథమిక ఆరోగ్య సేవలు నత్తనడకన సాగుతున్నాయి. దీన్ని సరిచేయడానికి ఫ్యామిలీ మెడిసిన్ ప్రాముఖ్యతని అన్ని దేశాలూ గుర్తిస్తున్నాయి. కానీ మనదేశంలో మాత్రం ఈ నిపుణుల సేవలని అందిపుచ్చుకోవడంలో విఫలం అవుతున్నాం. అన్ని వయసుల వారిని అన్ని ప్రాథమిక వ్యాధులని పరీక్షించగల నైపుణ్యంగల ఈ డాక్టర్లని, ఈ రంగాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో వీరి సేవలను ఉపయోగిస్తే ప్రాథమిక స్థాయిలో ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏ వృత్తికి ఆ వృత్తి స్వయం నిర్ణయాధికార హక్కు ఉండాలి. అలా వైద్యవృత్తిని వైద్యులు నియంత్రించాలి గానీ ప్రభుత్వాలు కాదు. ప్రైవేట్ కళాశాలలని ప్రభుత్వపరం చేయడానికి బదులు వారికి 50 శాతం సీట్ల ఫీజులపై పెత్తనాన్ని అప్పగించడం సమానత్వం ఎలా అవుతుంది? వైద్యవిద్యని మేథ కాక డబ్బు నియంత్రిస్తే నీట్ ఎందుకు? నెక్ట్స్ ఎందుకు? కష్టపడి చదవడం ఎందుకు? పేదల నోట్లో మన్ను ఎందుకు? విద్యని కొనుక్కునే డాక్టర్లు సామాన్యుల ఆశాజ్యోతులవుతారా? విద్యవైద్యం పూర్తిగా ప్రభుత్వపరంగా ఉండి ప్రజల అవసరాలను తీరిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ ప్రస్తుతం ఈ రెండు రంగాల్లో ప్రైవేట్ సంస్థలు రాజ్యమేలుతున్నాయి. ప్రభుత్వం తన బాధ్యతని దులిపేసుకోవడంతో ప్రజలు 80 శాతం వైద్యఖర్చులను తామేభరిస్తూ నిరుపేదలవుతున్నారు.రైతుల ఆత్మహత్యలకి కారణాల్లో వైద్యపరమైన అప్పులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయంటే అతిశయోక్తికాదు. సేవారంగాలను వ్యాపార రంగాలుగా మార్చడం మానాలి. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు పెంచి అందులో నైపుణ్యం గల డాక్టర్లని నియమించి, వైద్య, విద్యాప్రమాణాలను పెంచి, వాటి అనుబంధ ఆస్పత్రులకి కేటాయింపులు పెంచి, నాణ్యమైన పరికరాలు అందిస్తే వైద్యం అందరికీ అందుబాటులోకి వస్తుంది. ప్రాథమిక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలే తప్ప అవకతవక సంస్కరణలతో వారిపై భారాన్ని పెంచి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీయకూడదు. క్యూబా, థాయిలాండ్, యూరప్ వంటి చోట్ల ఉన్న మెరుగైన వైద్య ఆరోగ్య సేవల అనుభవాన్ని అధ్యయనం చేసి మన వైద్య రంగాన్ని మెరుగుపర్చుకోవాలి. లేదంటే ఈ తప్పుడు విధానాల వల్ల అంటువ్యాధులు ప్రబలి, జాతీయ భద్రతకే ముప్పు వాటిల్లవచ్చు. మనవైద్యరంగాన్ని నిర్వీర్యపరిచే ఇలాంటి బిల్లులు సమానత్వాన్ని చాటలేవు. వైద్యాన్ని మొత్తం ప్రభుత్వపరంచేసి, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచే విధానాలు మాత్రమే ప్రజల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడగలవు. సేవారంగాన్ని వ్యాపారం మింగేస్తే అలాంటి దేశానికి భవిష్యత్తు ఉండదు. ఈ విషయాన్ని పాలకులు కనీసం ఈ ఎన్నికల వేళ అయినా గుర్తించాలి. ●

# పేదరికాన్ని పాతరేయని అభివృద్ధి నిరర్థకం!

బి. మధుసూదన్‌రెడ్డి

పేదరికం ప్రపంచ మానవాళికి పట్టిన శాపం. డిజిటల్ యుగంలో ఆకలి చావులు ఆక్షేపణీయం. ఆర్థిక, సామాజిక అసమానతల ఊబిలో ప్రపంచ జనాభా విలవిల్లాడుతున్నది. ఆకలి కేకల నేపథ్యంలో అభివృద్ధి హాస్యాస్పదం అవుతున్నది. పేదరికమే లేని సమాజ స్థాపన సుసాధ్యం కావడానికి పటిష్ట అడుగులు పడాలి. పేదరిక భూతాన్ని పొలిమేర్లు దాటించాలి. ప్రపంచవ్యాప్తంగా 110 అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన 6.1 బిలియన్ జనాభాలో 1.1 బిలియన్ల జనాభా (18 శాతం జనాభా) పేదరికం కోరల్లో చిక్కారని, ఇందులో 534 మిలియన్ల పేదలు సబ్-సహారా ఆఫ్రికా దేశాల్లో 389 మిలియన్ల పేదలు దక్షిణ ఆసియా దేశాల్లో 485 మిలియన్ల అభాగ్యులు కడుపేదరికంలో బక్కచిక్కి అస్తిపంజరాల్లా బతుకులు ఈడుస్తున్నారని, 566 మిలియన్ల 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన పిల్లలు పేదరికం మగ్గుతూ ఉన్నారని తెలుస్తున్నది. ప్రపంచ పేదల్లో 66.7 శాతం (730 మిలియన్లు) పేదలు మధ్య ఆదాయ, అల్పాదాయ దేశాల్లో ఉన్నారని అర్థం అవుతున్నది. పేదరిక రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దల్లో 13.4 శాతం ఉన్నట్లు గమనించారు. వీరితోపాటు 20 నుంచి 33.3 శాతం జనాభా పేదరికం అంచున దుర్బలత్వ దశలో ఉన్నారని, ఇండియాలో 18.7 శాతం జనాభా పేదరిక ఉచ్చులో పడడానికి సిద్ధంగా ఉన్నారని తేల్చారు. పేద పిల్లల్లో 84 శాతం గ్రామీణ బాలలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇటీవల ఐరాస అభివృద్ధి కార్యక్రమం (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, యూఎన్‌డిపి)తో కలిసి ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ (ఓపిహెచ్ఐ) సంయుక్తంగా నిర్ణయించిన మల్టీడైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్-2023 (బహుమితీయ పేదరిక సూచిక 2023) ఆధారంగా




'అన్‌స్టాకింగ్ గ్లోబల్ పావర్టీ, డాటా ఫర్ హై ఇంపాక్ట్ ఆక్షన్' అనబడే నివేదికను విడుదల చేశాయి. గ్లోబల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ)-2023 నిర్ణయించడానికి ఆరోగ్యం (పోషకాహారం, బాలల మరణాల రేటు, వైద్య సదుపాయాలు) విద్య, (పాఠశాలలో చదివే సంవత్సరాలు, పాఠశాల హాజరు) జీవన ప్రమాణాలు (వంట ఇంధనం, పారిశుధ్యం, సురక్షిత తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఆస్తిపాస్తులు) అనబడే ముఖ్య అంశాలను ప్రమాణాలను తీసుకొని అధ్యయనం చేశారు. గత 15ఏళ్లలో ఇండియాతోపాటు చైనా, కాంబోడియా, కాంగో, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం లాంటి 25 దేశాల గ్లోబల్ ఎంపిఐ విలువలు సగానికి తగ్గడం గమనించారు. ఇండియాలో 2005-06లో 55.1 శాతం ఉన్న పేదరికం 2019-20 వరకు 16.4 శాతానికి తగ్గడం జరిగింది. 2005-06లో ఇండియాలో 645 మిలియన్ల బహుమితీయ పేదరికం ఉండగా, 2019-20లో 230 మిలియన్లకు చేరడంతో 15 ఏళ్లలో 415 మిలియన్ల ప్రజలు పేదరికం ఉచ్చు నుంచి బయటపడడం కొంత ఊరటను ఇస్తున్నది. ఇండియాలో పోషకాహార లోపం 2005-06లో 44.3 శాతం ఉండగా 2019-20లో 11.8 శాతానికి పడిపోవడంతోపాటు పిల్లల మరణాల రేటు 4.5 శాతంనుంచి 1.5 శాతానికి తగ్గడం జరిగింది. ప్రపంచ జనాభాలో 10 శాతం ఉన్న అల్పాదాయ దేశాల్లో 35 శాతం పేదరికం తిష్ట వేయడం విచారకరం. ప్రపంచ దేశాల్లో పట్టణ జనాభా కన్నా పల్లెల్లోనే పేదరికం అధికంగా ఉన్నట్లు తేలింది. ఐరాసా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 నాటికి పేదరికాన్ని తగ్గించాలని అంచనా వేసినప్పటికీ కరోనా మహమ్మారి సునామీతో విద్య, ఆరోగ్యం, ఆహార ఆదాయాలు తగ్గిపోవడంతో పేదరిక సమస్య మరింత జటిలం అవుతున్నట్లు అర్థం అవుతున్నది. ●

# ఎన్నికల సంక్రాంతిలో ఎగరబోయే పార్టీల పందెంకోళ్లు!



రాసేరాం

చదరంగం ఆటలో ఎత్తుగడలు బహుపసందుగా ఉంటాయి. సక్రమంగా ఆట సాగుతున్నది. గెలుస్తానని అనుకుంటున్న సమయంలో ప్రత్యర్థి అనూహ్యంగా పావులు కదిపి 'షా' చెప్పటంతో గెలుపు ఓటమిగా మారుతుంది. ప్రస్తుతం మనదేశంలో రాష్ట్రాలలో చదరంగం ఆట రీతిలోనే రాజకీయ క్రీడ సాగుతున్నది. నిన్నటి విజయ దుందుభి మోతలు చెవుల్లో మార్మోగుతుండగానే, ఓటమి మృదంగం ఇవాళ్ల చెవులు చిల్లులు పడేట్లు వినపడటం, విడ్డూరమే కానీ వికృత రాజకీయ విన్యాసాలు ఎల్లకాలమూ చెల్లుబాటు కావన్న సంగతి ఊరూ వాడా చాటి చెబుతున్నది. మనదేశం మాట అటుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ రాజకీయ పార్టీతో ఎవరు ఉన్నారు? ఎవరు ఎవరికి శత్రువులు, ఎవరికి మిత్రులు? అన్న సంగతి ఎవరైనా ప్రస్తుత పరిస్థితులలో చెప్పగల సాహసం చేయగలరా? కావాలనే రాజకీయ నాయకులు అయోమయాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లి ఓటర్ సహనానికి పరీక్ష పెడుతున్నారు. తెలంగాణలో నిన్నటి టి.ఆర్.ఎస్ ప్రస్తుత బిఆర్‌ఎస్, బిజెపి బద్ధశత్రువు. కాంగ్రెసుకు అనుకూల శత్రువు. ఇవ్వాల్టి రోజున బి.ఆర్.యస్ కాంగ్రెస్‌కు బద్ధశత్రువు. బిజెపికి దగ్గరవుతున్న శత్రువు. నిప్పులు చెరిగిన నాయకుడు బండి సంజయ్ కుమార్, బిజెపి బండి పగ్గాలు విధిలేక అందరికీ ఆప్తుడు అనిపించుకున్న కిషన్‌రెడ్డికి, అప్పచెప్పక తప్పలేదు. సొంతపార్టీ కాటేసిందా అన్న అనుమానం ప్రజలకు కలిగించేలా జరిగిన సంఘటనతో ఎవరు శత్రువులు? ఎవరు మిత్రులు? అన్న సందేహం జనంలోకి సామాన్యులకు కలగడంలో ఆశ్చర్యం ఏకోశానా లేదు. అయితే ఇది రాజకీయ ఎత్తుగడ అని రాజకీయ విశ్లేషకులు భావించినా, ఇలాంటి ఎత్తుగడల వల్ల నాయకులు ఎవరిని ఉద్ధరిస్తున్నారు? ఎవర్ని దూరం పెటుడుతున్నారన్న మర్మం అర్థంకాని అయోమయంలో దగ్గర్లో పడ్డ ఎన్నికల్లో బిజెపి అభిమానులు, బిఆర్‌యస్ వ్యతిరేకులు, అదేమాదిరి బిఆర్‌ఎస్ అభిమానులు, బిజెపి వ్యతిరేకులు ఎవరికి ఓటువేసి గెలిపించాలో తెలియని తికమక స్థితిలో ఊగిసలాడుతున్నారు. ఆ విధంగా రాజకీయ లెక్కలు తెలంగాణలో క్లిష్టంగా మారాయి. కాంగ్రెస్ రేవంత రెడ్డి అనీ అనని మాట రాజకీయ విద్యుత్తును ప్రవహించేట్లు చేసింది. బిఆర్‌యస్ 'పవర్'ను ఆయుధంగా మార్చుకొని కాంగ్రెసును వెనకడుగు వేసేటట్లు మాటల యుద్ధం ప్రారంభించింది. దీంతో



బిఆర్‌యస్, బిజెపికి 'కామన్ శత్రువు'గా తెలంగాణలో కాంగ్రెసు మారబోతున్నదా? అయోమయం అనే పదానికి అర్థం తెలంగాణలో ఆవిర్భవిస్తున్న పార్టీల రాజకీయ శత్రుత్వం చెప్పకనే చెబుతుంది. ఎలక్షన్లు దగ్గరపడుతున్న కొద్దీ చిత్ర విచిత్ర రాజకీయ విన్యాసాలు మాటల తూటాలు జనం మధ్యలోకి వస్తాయి! అయితే ఇది నిజమైన యుద్ధప్రణాళికా, శత్రువులను పార్టీలు నిర్ణయించుకున్నాయా లేదా అనే బ్రహ్మపదార్థం ఇప్పట్లో ఎన్నికల రిజల్టు వచ్చేదాకా అంతుపట్టని విషయంగానే ఓటర్లకు ఉండొచ్చు ఏమో కానీ, పార్టీల అధినేతలకు మాత్రం రాజకీయ చదరంగంలోని పావులు ఏవిధంగా ప్రయాణిస్తున్నాయో ఖచ్చితంగా తెలుసునని రాజకీయ విశ్లేషకులు అనుకోవటాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదేమో! ఇక ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలు అర్థం చేసుకోవాలంటే అందరు దేవుళ్ల కలిసివచ్చి ప్రయత్నించినా అర్థం చేసుకోలేరు. కురుక్షేత్ర యుద్ధం ముందు కృష్ణుడు భగవద్గీత ద్వారా తత్వం బోధపర్చినట్లు ఎపి రాజకీయ పంచవింశతికను మరో కృష్ణుడు అవతరించి విప్పక తప్పదేమో! కేంద్రంలోని పాలక పార్టీతో ఎ.పి లోని అన్నిపార్టీలు అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీలు అరమరికలు లేకుండా ప్రేమ ప్రయాణాన్ని సాగిస్తున్నాయి. ఒక పార్టీ ఇతిహాసంలోని సత్యభామలా కలహాలతో, మరో పార్టీ మరో భామలా నేను పక్కచూపుల యింతిని కాను నీ పూబంతినే అనే రీతిలో వ్యవహరిస్తుంటే పెద్ద ప్రతిపక్ష పార్టీ రుక్మిణిలా పూల బాణాలతో నిశ్శబ్దంగా పూజిస్తున్న సినిమా అందరూ తనివితీరా చూస్తున్నారు. కానీ కృష్ణుడి రూపంలోని పాలకపార్టీ రొట్టె విరిగి ప్రస్తుతం నేతిలో ఉన్నట్లుగానే ఉంది. కానీ ఎన్నికలు వచ్చేసరికి నిప్పుల్లో నడుస్తున్నామా అన్న భావనతో ఎటూ తేల్చుకోలేక, ఎన్ని పక్కచూపులు చూసినా, ఎలక్షన్ల ఆవల ఒడ్డున ఉన్న విజయతీరానికి జట్టుకట్టేనే వెళ్లగలదేమో! అదీ సందేహాస్పదమే! అటూఇటూ తేల్చుకోలేక నడిసంద్రాన మునిగి తేలుతున్న కమ్యూనిస్టు పార్టీలు యథావిధి సిద్ధాంత పలుకులు పలుకుతూ తమ అస్తిత్వం నిలుపుకోవడం కోసంపడుతూ లేస్తూ మునిగి తేలుతున్నాయి. ఇది ఎపి రాజకీయ చిత్రమాలిక. దేశంలోని అన్ని పార్టీల మాదిరే తెలుగురాష్ట్రాల పార్టీలు సంక్షేమం, అభివృద్ధి సూత్రాలను బయటకు ప్రజల కోసం వల్లేవేస్తున్నాయి. కానీ సొంత అజెండా సొంత క్షేమాన్ని మోచేయి మడతల మాటున దాచి ఓటర్లను మభ్యపెడుతున్నాయి. రాజకీయ పార్టీలకు ప్రజల చేతిలోని ఆయుధపు పదును ఓట్ల పెట్టెలను తెరిచినప్పుడే బహిర్గతమవుతుంది. ఓటర్లు ఎగరకు ఎగరకు కోడిపిల్లా ఎన్నాళ్లకైనా బిసిమిల్లా అని ఏ పార్టీలకు చెబుతారో అప్పుడు గాని తెలియదు. అప్పటిదాకా ఈ రాజకీయ పందెపుకోళ్లు ఎగురుతూనే ఉంటాయి. ఎగరనివ్వండి.●

## పాక్ సైన్యంలో సీమా హైదర్ సోదరుడు!



**న్యూఢిల్లీ, జులై 19:** పబ్జీఆడుతూ, ఉత్తరప్రదేశ్ యువకుడు సచిన్ మీనాను ప్రేమించి వీసాలేకుండా నలుగురు పిల్లలతో భారత్‌లోకి ప్రవేశించిన పాకిస్థాన్ మహిళ సీమా హైదర్‌కేసులో మరికొన్ని విస్తుపోయే విషయాలు వెలుగు చూశా యి. ఆమెకు పాకిస్థాన్ సైన్యంతో సంబంధంఉన్నట్లు తెలుస్తోంది. ఈ విష యాన్ని సీమా భర్త గులామ్ హైదర్ ఓ భారతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో వెల్లడించాడు. సీమా హైదర్ సోదరుడు ఆసిఫ్ పాకిస్థాన్ సైన్యంలో చేరాడని, ఆమె బంధువు పాక్ సైన్యంలో ఉన్నతస్థాయి అధికారిగా ఉన్నట్లు తెలిపాడు. సీమా సోదరుడు కరాచీలో పనిచేస్తున్న సమయంలో అతడిని కలు సుకున్నట్లు గులామ్ తెలిపాడు. అయితే అతడు ప్రస్తుతం పాక్ సైన్యంలో పని చేస్తున్నాడా? లేదా అనే విషయం తనకు తెలియదని చెప్పాడు. అలాగే ఆమె బంధువు ఇస్లామాబాద్‌లోని పాక్ సైనికకార్యాలయంలో పనిచేస్తున్నట్లు గులామ్ తెలిపాడు. గత రెండురోజులుగా సీమా హైదర్‌తో పాటు ఆమెకు ఆశ్రయం కల్పించిన సచిన్ మీనా, అతడి తండ్రిని యూపి ఎటిఎస్ అధికారులతోపాటు, ఇంటెలిజెన్స్ సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. ఆమెకు ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నా యా? అనేకోణంలో అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమా పేరిట ఉన్న పాకిస్థాన్ గుర్తింపు కార్డుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వాటితోపాటు ఆమె పాస్‌పోర్టు, ఇతర ధ్రువపత్రాలు, పిల్లల వివరాలకు సంబంధించిన అన్ని పత్రాలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు.



## బంధువుతో గొడవ..పిల్లలను చంపడానికి కారుతో గుద్దించిన తండ్రి

**లక్నో, జులై 19:** యుపిలోని లక్నోలో ఒక వ్యక్తిపై ఉన్న కోపాన్ని అతని ముగ్గురు పిల్లల మీద చూపిస్తూ వారిని కారుతో గుద్ది చంపే ప్రయత్నం చేశాడు ఓ మూర్ఖుడు. అదృష్టవశాత్తు ఆ పిల్లలకు ఎటువంటి హానీ జరగలేదు. వెంటనే అక్కడున్నవారు అప్రమత్తమై పిల్లల్ని ఆసుపత్రికి తరలించగా, ప్రమాదమేమీ లేదని చిన్నచిన్న గాయాలు మాత్రం తగిలాయని తెలిపారు వైద్యులు. మలిహాబాద్ సమీపంలోని సింధర్వ గ్రామం కాజీఖేడలో సీతారాం తన కుటుంబంతో నివసిస్తున్నాడు. సీతారాంకు అతని బంధువు గోవింద్ యాదవ్‌తో తరచుగా గొడవలు జరిగేవి. ఇటీవల వారిమధ్య వివాదం మరింత ముదరడంతో సీతారాంపై ఉన్న కోపాన్ని అతని పిల్లలపై ప్రదర్శించాడు గోవింద్. జులై 13న సీతారాం ముగ్గురు పిల్లలు శివాని(8), స్నేహ(4), కృష్ణ(3) మార్కెట్‌కు వెళ్తుండగా అటుగా స్విఫ్ట్ డిజైర్ కారులో వచ్చిన గోవింద్ వారిని చంపాలనే ఉద్దేశ్యంతో నిర్దయాక్షిణ్యంగా కారుతో గుద్దించేశాడు. అదృష్టవశాత్తు పిల్లలకు ఎటువంటి తీవ్రగాయాలు కాలేదు. అక్కడున్నవారు పిల్లలను వెంటనే ఆసుపత్రికి తరలించి నిందితుడు పారిపోకుండా పట్టుకున్నారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అక్కడున్న సిసికెమెరాల్లోరికార్డయిన దృశ్యాలను సాక్ష్యాధారాలుగా సేకరించారు పోలీసులు.



## బెంగళూరులో ఉగ్ర కలకలం..

### భారీ పేలుడు సామాగ్రి స్వాధీనం, ఐదుగురి అరెస్టు

**బెంగళూరు, జులై 19:** కర్ణాటక రాజధాని బెంగళూరులో భారీ ఉగ్ర కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఐదుగురు అనుమానిత టెర్రరిస్టులను అదుపులోకి తీసుకున్నారు.బెంగళూరులో పేలుళ్లకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందడంతో సెంట్రల్ క్రైంబ్రాంచ్ పోలీసులు బుధవారం వీరిని అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిని జునైద్, సోహైల్, ముదాసిర్, ఉమర్, జాహిద్‌గా గుర్తించారు. వీరి నుంచి సెల్ ఫోన్లతో పాటు పెద్దఎత్తున పేలుడు పదార్థాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై తదుపరి విచారణ జరుగుతోందని సిసిబి పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో మరో అయిదుగురి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.వారి కోసంజల్లెడపడుతున్నారు. కాగా అరెస్టుఅయిన నిందితులు 2017లో జరిగిన ఓ హత్య కేసుతో సంబంధం ఉన్నట్లు పోలీసులు తేల్చారు.కొంతకాలం బెంగళూరు సెంట్రల్ జైలులో శిక్షను అనుభవించారని చెప్పారు. ఆసమయంలో కొంతమంది ఉగ్రవాదులతో పరిచయం ఏర్పడి పేలుడు పదార్థాలను నిర్వహించడంలో శిక్షణ పొందినట్లు వెల్లడించారు.

## బ్రిజ్‌భూషణ్‌కు 'నిర్భయ' లాయర్



**న్యూఢిల్లీ, జులై 19:** మహిళా క్రీడాకారిణులను లైంగికంగా వేధించినట్లు ఆరో పణలు ఎదుర్కొంటున్న జాతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ తరపున న్యాయవాది రాజీవ్ మోహన్ వాదనలు వినిపించారు. ఆయన 2012లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హోదాలో నిర్భయ కేసులో ఢిల్లీ పోలీసుల తరఫున వాదనలు వినిపించారు. నిర్భయ గ్యాంగ్‌రేప్ కేసులో నలుగురు నింది తులకు 2020లో ఉరిశిక్ష అమలైంది. ఈ కేసు దేశ స్థాయిలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసు తర్వాతే దేశంలో మహిళలపై నేరాల విషయంలో కఠిన చట్టాలను అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. రెజ్లర్ల కేసుపై నిర్భయ తల్లి జూన్‌లో స్పందిస్తూ ఈ వ్యవహారంలో దర్యాప్తు సరిగ్గా జరకపోతే దేశ న్యాయవ్యవస్థకు ఓ మరకలా మిగిలిపోతుందని పేర్కొంది. మోహన్ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఎదుట హాజరై వాదనలు వినిపించారు. బ్రిజ్‌భూషణ్‌కు న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై రేపు వాదనలు విననుంది.

## పదేళ్ల బాలికను హింసించిన పైలట్

### ఆగ్రహంతో దాడి చేసిన అమ్మాయి బంధువులు

**న్యూఢిల్లీ, జులై 19:** పదేళ్ల బాలికను ఇంట్లో పనికి పెట్టుకున్న ఓ మహిళా పైలట్, ఆమె భర్త ఆ చిన్నారిపై అమానవీయంగా ప్రవర్తించారు. బాలిక అని చూడకుండా ఆమెను తీవ్రంగా హింసించారు. ఈ విషయం తెలుసుకున్న చిన్నారి బంధువులు, స్థానికులు తీవ్ర ఆగ్రహానికి గురై పైలట్, ఆమె భర్తపై మూకదాడికి పాల్పడ్డారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఢిల్లీలోని ద్వారక ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివసిస్తున్న ఒక మహిళ ఓ విమానయాన సంస్థలో పైలట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె భర్త కూడా ఎయిర్‌లైన్స్ ఉద్యోగే. వీరు రెండు నెలల కిందట ఓ 10 ఏళ్ల బాలికను ఇంట్లో పనికి కుదుర్చుకున్నారు. అయితే బాలికను చూసేందుకు వచ్చిన ఆమె బంధువు ఒకరు చిన్నారి శరీరంపై గాయాలను గుర్తించారు. పైలట్, ఆమె భర్త చిన్నారిని హింసిస్తున్నట్లు తెలుసుకున్న బాలిక బంధువు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు వచ్చేలోగా ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, బాలిక బంధువులు మహిళా పైలట్ ఇంటి ముందుకు వచ్చి ఆ దంపతులతో గొడవపడ్డారు. వీధిలోకి లాగి వారిపై మూకదాడికి దిగారు. యూనిఫామ్‌లో ఉన్న మహిళా పైలట్‌ను కొందరు మహిళలు జుట్టు పట్టి లాగి కొడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అడ్డువచ్చిన పైలట్ భర్తపైనా దాడి చేశారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మూకను అడ్డుకున్నారు.

# ఆటోలో ప్రయాణిస్తే కిలో టమాటాలు ఉచితం..




**చండీగఢ్, జులై 19:** దేశవ్యాప్తంగా టమాటా ధరలు చుక్కలనంటున్నాయి. కొన్నిచోట్ల కిలో టమాటా ధర రూ.250 నుంచి రూ.300 వరకు పలుకుతోంది. ఈ క్రమంలో కొందరు వాటి వినియోగాన్నే మానేస్తే, మరికొందరు ప్రభుత్వం రాయితీ ధరకు అందించే దుకాణాల ముందు క్యూ కడుతున్నారు. తాజాగా ఓ ఆటోడ్రైవర్ తన ఆటోలో ప్రయాణించే వారికి ఉచితంగా కిలో టమాటాలు ఇస్తున్నాడు. అయితే ఇందుకు అతడు ఒక నిబంధన పెట్టాడు. తన ఆటోలో కనీసం ఐదుసార్లు ప్రయాణించిన వారికి మాత్రమే టమాటాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపాడు. పంజాబ్‌లోని ఛండీగఢ్‌కు చెందిన అరుణ్ గత 12 యేళ్లుగా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొద్ది రోజులుగా దేశవ్యాప్తంగా టమాటా ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రజలకు తన వంతు సాయం చేయాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. ఉచిత టమాటాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆటో వెనుక భాగంలో అంటించడంతో అది కాస్తా వైరల్‌గా మారింది.' నాకున్న ఏకైక ఆదాయ మార్గం ఆటోనే. దీని ద్వారా ఇలాంటి సేవలు అందించడం నాకు ఎంతో సంతృప్తినిస్తుంది' అని తెలిపాడు. అలాగే పాకిస్థాన్‌తో త్వరలో జరగబోయే క్రికెట్ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే,. ఛండీగఢ్‌లో ఐదు రోజుల పాటు తన ఆటోలో ఉచిత ప్రయాణం అందిస్తానని వెల్లడించాడు. అరుణ్ గతంలో కూడా భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ చేసి విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా ఛండీగఢ్‌లో కొద్దిరోజుల పాటు ఆటోలో ఉచిత ప్రయాణం అందించాడు. అంతేకాకుండా తన ఆటోలో గర్భిణీలకు, ప్రమాద బాధితులకు ఉచిత ప్రయాణం అందిస్తున్నందుకు ఛండీగఢ్ పోలీసుల నుంచి సత్కారం కూడా అందుకున్నాడు. ఇప్పటికే తన ఆటోలో భారత సైనికులకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్నాడు.

## లోక్‌సభ ఎన్నికలకుముందే గుజరాత్ బిజెపిలో కుమ్ములాటలు

**అమ్మాదాబాద్, జులై 19:** రాష్ట్రంలో ఇద్దరు బిజెపి నేతలమధ్య చెలరేగిన వివాదాస్పదచర్చ బిజెపిలో ఉన్న అంతర్గత విభేదాలను స్పష్టంచేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మోడీ, అమిత్‌షాల సొంతరాష్ట్రంలో కూడా బిజెపిలో అంతర్గత కుమ్ములాటలున్నాయన్నది స్పష్టంచేస్తోంది. ఇద్దరునేతల మధ్య ఉన్న సంబంధాలు బెడిసికొట్టాయి. రాజ్‌కోట్ లోక్‌సభ ఎంపి మోహన్ కుందారియా, ఎమ్మెల్యేల జీతుసోమానిలు ఇటీవలే ఒకరిపై ఒకరు పోటీపడి మరీ పరోక్ష విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. వాం కనేర్‌నుంచి సోమాని ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. రెండురోజులనుంచి ఇద్దరిమధ్య ఎక్కడా పొసగడంలేదు. నియోజకవర్గంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలకు గైర్హాజరవుతున్నారు. రెండురోజులముందు రాజ్యసభకు ఎన్నికయిన వాంకనేర్ రాయల్ ప్రతినిధి కేశ్రీదేవిసింగ్ ఝాలా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆయన ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నికైన సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆర్యాలీకి వాంకనేర్ ఎమ్మెల్యే హాజరుకాలేదు. కుందారియా సోమానికి వ్యతిరేకంగానే వ్యవహారించి ఆయన హాజరుకాలేదు. పార్టీలో ఉన్న లోపాలను ఆయన ఎత్తిచూపిస్తున్నారు. ఈ సంఘటన తర్వాత కుందారియా ఒక నర్మగర్భమైన వ్యాఖ్యలు కూడా సోమానిపై చేసారు. ఆ తర్వాత ఎమ్మెల్యే సైతం ఎంపిపై ఘాటుగా స్పందించారు. మోహన్‌భాయి విభజించు పాలించు రాజకీయాలు అవలంభిస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపి



కుందారియా ఒక సామెె తను కూడా ఎమ్మెల్యేపై ప్రయోగించారు. ఒక రైతు తన పొలంలోని పంటను మొత్తం ఒక ఎద్దులబండిలోకి తీసుకుని వెళుతుంటే బండిప క్కనే ఒక జాగిలం కూడా వస్తుంది. జాగిలంతానే ఈపంట మొత్తం తీసు కెళుతున్నట్లు భావిస్తుంటుంది.అయితే వాస్తవానికి ఈపంట ఉన్న బండిని ఎద్దుకదా లాగేది అంటూ వ్యాఖ్యలుచేసారు. ఎంపి ఈతరహా ప్రసంగంపై వాంకనేర్ బిజెపి ఎమ్మెల్యే స్పందిస్తూ గడచినకొన్నేళ్లుగా మోహన్‌భాయ్ విభజించు పాలించు రాజకీయాలు అవలంభిస్తున్నారని పేర్కొన్నారు.2017 ఎన్నికల్లో కూడా ఎంపి తనకు వ్యతిరేకంగాపనిచేసారని, అలాచేయడంవల్ల అటు ప్రభుత్వానికి, పార్టీకి ద్రోహంచేసారని ఆ తర్వాత 2022లో తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసారని, అయినా కూడా ప్రజలమద్దతుతో తాను ఎన్నికయ్యానన్నారు. ఎంపి తీరుపై తాను హైకమాండ్‌కు ఫిర్యాదులు చేసానని, సోమాని వివరించారు. ఎంపి కుందారియా మాట్లాడుతూ తనకు ఎవ్వరితోనూ ఎలాంటి పొరపొచ్చాలు లేవన్నారు. అయితే 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి చెందిన ఓడిపోయిన అనేక మంది అభ్యర్థులు తాము తమసొంతపార్టీ నాయకుల కుట్రలతోనే ఓటమి పాలయ్యామని చెప్పారు. ఇపుడు వారిలో సోమాని కూడా చేరారు.

# 'ఇండియా'పై అప్పడే గుసగుసలు

### ఎన్నికల కమిషన్ అనుమతించదంటూ ట్విట్టర్‌లో నెటిజన్ల పోస్టులు, బీహార్ సిఎం నితీశ్ తొలుత అసంతృప్తి.. ఆ తర్వాత ఒకే..

**న్యూఢిల్లీ, జులై 19:** 26 ప్రతిపక్ష పార్టీల కూటమికి 'ఇండియా' అనే పేరు పెట్టడంపై కూటమిలోని పార్టీల్లో అప్పుడే గుసగుసలు మొదలయ్యాయి. వచ్చే యేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎతో 26 ప్రతిపక్ష పార్టీల కూటమి తలపడనున్నది. మంగళవారం బెంగళూరులో మలివిడత ప్రతిపక్ష పార్టీల సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ తమ కూటమికి ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ (ఐఎ‌ఎన్‌డిఐఎ)గా పేరు పెట్టనున్నట్లు ప్రకటించారు. ఆ వెంటనే కూటమికి ఇండియా అనే సంక్షిప్త రూపాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ తొలుత అంగీకరించనట్లు సమాచారం. ప్రతిపక్షకూటమికి ఇండియా అని పేరు ఎట్లా పెడతారని సమావేశంలోని ప్రతిపక్ష నాయకులను అడిగినట్లు సమాచారం. ఎందుకంటే అధికార బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, విపక్షాల కూటమి ఇండియా.. ఈ రెండు శబ్దపరంగా చూస్తే ఒకేలా ధ్వనిస్తాయని, అందుకే తాను అసంతృప్తి వ్యక్తం చేస్తున్నానన్నారు. అయితే.. ఈ కూటమిలోని మిగతా నేతలంతా ఇండియా సంక్షిప్త రూపానికే మొగ్గు చూపడంతో తాను కూడా సమ్మతించినట్లు బిహార్ సిఎం నితీశ్‌కుమార్ సమ్మతించారు. ఇదిలా ఉంటే.. జెడియు మాజీ మిత్రుడు హిందుస్తానీ అవామ్ మోర్చా (హెచ్ఎఎం) అధ్యక్షుడు జితిన్‌రామ్ మాంఝీ నితీశ్‌కుమార్ మనోభావాలు ఇప్పుడు బయటపడ్డాయని అన్నారు. దేశరాజధాని న్యూఢిల్లీలో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన 38 పార్టీల సమావేశానికి మాంఝీ కూడా హాజరయ్యారు. బిహార్ మాజీ సిఎం అయిన జితిన్‌రామ్ మాంఝీ ఎన్‌డిఎలో మళ్లీ చేరారు. మాంఝీ మీడియాతో మాట్లాడుతూ ఏ పార్టీ కానీ, కూటమి పేరుగానీ దేశం పేరులా ఉండకూడదని, అయితే ఓటర్ల మనోభావాలను ఆకర్షించేందుకే విపక్షాల కూటమి ఈ పేరు పెట్టి ఉండవచ్చని ఆయన అన్నారు. ప్రధాని మోడీ గ్రాఫ్ అభినందనీయమని,




2024లో కూడా మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని, దేశం వెలుపల ఉన్నవారు కూడా బలంగా విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు. ఏ పార్టీ లేదా కూటమికి ఇండియా అనే పేరు ఉండటాన్ని, అది సంక్షిప్త రూపమైనప్పటికీ ఎన్నికల సంఘం అనుమతించదని కొంతమంది సోషల్‌మీడియాలో ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని వారు కోరారు. ఇదిలా ఉంటే.. ఇండియా అనే సంక్షిప్త రూపాన్ని తమ విపక్షాల కూటమికి పెట్టడాన్ని బిహార్ సిఎం నితీశ్‌కుమార్ ఒక్కడే కాదు.. ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్‌యాదవ్, బిహార్ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ కూడా దీనిపై ఉలిక్కిపడ్డారని తెలిసింది. బెంగళూరులో విపక్ష పార్టీల సమావేశం తర్వాత జరిగిన మీడియా సమావేశంలో వారు పాల్గొనలేదు. అయితే వారు పాట్నాకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడలేదు. మీడియా ఎదురుచూసినప్పటికీ వారు తమ తమ నివాసాలకు వెళ్లిపోయారు.

## బీమారు హోదాలేని ఉత్తరప్రదేశ్: సిఎం యోగి ఆదిత్యనాథ్

**లక్నో,జులై 19:** నీతి ఆయోగ్ గణాంకాలతోనే ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బీమారు కేటగిరీనుంచి అధిగమించిందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. రాష్ట్రం ఇపుడు సమర్థనీయ రాష్ట్రంగా మారిందని, అత్యంత సామర్థ్యం ఉన్న రాష్ట్రంగా మారిన ఉత్తరప్రదేశ్ జాతీయ స్థూల దేశీయోత్పత్తికి భారీ వాటా అందిస్తోందన్నారు. 1573 మంది ఎఎన్ఎం హెల్త్‌వర్కర్లకు నియామక పత్రాలు అందచేసిన యోగి మాట్లాడుతూ 2015-16లో ఆరుకోట్లమంది ప్రజలు రాష్ట్రంలో 37.68శాతంమంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, ఇపుడు పేదరికం 37.68శాతంనుంచి 22శాతానికి తగ్గిందని, ప్రస్తుతం 12శాతంగా ఉందని దీన్నిబట్టిచూస్తే ఉత్తరప్రదేశ్ పేదరికంనుంచి విముక్తిని సాధించిందని తెలుస్తోందన్నారు. గత ప్రభుత్వాల అవినీతికర విధానాలు నియామకాల్లో అవలంభించాయని, రాష్ట్రంలోని యువత ఎంతోసంక్షోభం ఎదుర్కొన్నారని, చాచా, భతీజాలమధ్య నలిగిపోయారని అన్నారు. ఎప్పుడు ప్రభుత్వ ఖాళీలు ప్రకటించినా చాచా భతీజాలిద్దరూ దోపిడిచేసారని అన్నారు. సిఎం యోగి పరోక్షంగా సమాజ్‌వాదిపార్టీ నేతలు శివపాల్‌యాదవ్, అఖిలేష్ యాదవ్‌లనుద్దేశించే అన్నప్పటికీ వారి పేర్లను ఎక్కడాప్రస్తావించలేదు. ఇపుడు ఏర్పాటుచేసిన వ్యవస్థకారణంగా ఏ ఒక్కరూ కూడా రాష్ట్ర రిక్రూట్‌మెంట్‌కమిషన్లు, లేదా బోర్డులను వేలెత్తిచూపించలేరన్నారు. అవలక్షణాలున్న పాతప్రభుత్వం ఉత్తరప్రదేశ్‌ను ఖాయిలా



దిశకు తెచ్చిందని, ఆరేళ్లకాలంలోనే యుపిని ప్రగతిపథంలోకి నడిపించామన్నారు. రాష్ట్రంలో పది స్ఫూర్తిదాయక జిల్లాలు ప్రకటించామని, బహ్రైయిచ్, శ్రావస్తి, బలరామ్‌పూర్, బదౌన్, సీతాపూర్; సిద్ధార్థ్‌నగర్,సంభాల్,ఖేరి, హర్దోయి, బాండా జిల్లాలు అభివృద్ధిలో వెనుక బడ్డాయన్నారు. అందువల్లనే ఈ జిల్లాల్లో వంద స్ఫూర్తిదాయక బ్లాక్‌లను గుర్తించి వాటిని అభివృద్ధిచేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యం, విదన, వ్యవసాయం, జలనవరులు, వృత్తినైపుణ్యం, ఉపాధి, ఆర్థిక అసమానతలను పూర్తిగా తొలగించామని చెప్పారు. గడచిన ఒకటి న్నరేళ్లుగా రెండోసారి పాలన పగ్గాలుచేపట్టాక మొత్తం 19సార్లు నియామక పత్రాల పంపిణీ చేసానని, 58వేల మంది అభ్యర్థులకు ఉద్యోగాలిచ్చామని చెప్పారు.ఆశా, ఎఎన్ఎం వర్కర్లను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంచేసాయన్నారు. ఖాళీలను భర్తీచేయలేదని ఆరోపించారు. జాతీయ భిన్నదృక్కోణాల పేదరిక సూచీని బట్టిచూస్తే 2023లో యుపి గణనీయంగా ప్రగతినిసాధించిందని, 24.85 శాతంనుంచి 14.96శాతానికి తగ్గిందని అన్నారు. దీన్నిబట్టిచూస్తే ఐదేళ్లలోనే 9.89శాతం పేదరికం తగ్గినట్లు తెలుస్తోందన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు-34

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై19:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 34 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,955 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,587మంది కోలుకోగా 1453 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,009కి చేరగా,80,21,370మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,066కి చేరింది.అందులో68,34,077మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 40,88,669కి చేరింది. అందులో 40,48,297మంది కోలుకున్నారు. 40,357మంది మరణించారు.

## 100కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 20 వేలు

**న్యూఢిల్లీ, జులై 19:** మెట్రోపాలిటన్ నగరాల్లో ట్రాఫిక్ గురించి చెప్పనక్కర్లేదు. వివిధ సందర్భాల్లో ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై విధించే చలాన్లు ఎక్కువే. దేశ రాజధాని ఢిల్లీలో 100కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 20వేలు ఉన్నాయి. వాహనదారులు చలానా చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ వాహనాలు నడిపేవారి వారి డ్రైవింగ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని కోరుతూ ట్రాఫిక్ పోలీసులు ఢిల్లీ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశ రాజధాని ఢిల్లీలో 100కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 20 వేలు ఉన్నాయి. దీంతోపాటు 20కు పైగా చలానాలు చెల్లించని వాహనాలు 1.65 లక్షలవాహనాలు 20వేలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ వాహనాలు ఇతర రాష్ట్రాల్లో రిజిస్టర్ అయినవి కావడం గమనార్హం.ఈ ఏడాది జూన్ 30 వరకు ఢిల్లీలో 6.3 లక్షల ట్రాఫిక్ అతిక్రమణ కేసులు నమోదయ్యాయి.

## జమ్మూకాశ్మీర్‌లో ఇల్లు కూలి ఐదుగురు, కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

**జమ్మూ, జులై19:** జమ్మూకాశ్మీర్‌లోని కథువా జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలి ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు మృతి చెందారు. మరో చోట కొండచరియలు విరిగిపడటంతో ముగ్గురు మృత్యువాతపడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్ ఖయ్యూం, ముస్తాక్ అహ్మద్‌లు బాని ప్రాంతంలో నివసిస్తున్నారు. వీరు కుటుంబ సభ్యులతో కలిసి రెండు వేర్వేరు ఇళ్లలో ఉండగా భారీవర్షాలకు అవి ఒక్కసారిగా కూలిపోయి అయిదుగురు చనిపోయారు. వారి మృతదేహాలు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఘటనాస్థలంలో సహాయక చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి దాకా మూడు మృతదేహాలను వెలికితీశారు. మరో ఇద్దరి మృతదేహాలను బయటకు తీసేందుకు కృషి చేస్తున్నారు. మరో చోట కొండచరియలు విరిగి పడటంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఓ బాలుడు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా జమ్మూకశ్మీర్‌లోని చాలా ప్రాంతాలు ప్రభావితమయ్యాయి. కథువా జిల్లాలోని చద్వాల్ వంతెన దెబ్బతినడంతో జమ్మూ, పఠాన్‌కోట్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పలుచోట్ల బ్రిడ్జిలు, కల్వర్టులు, రోడ్లు దెబ్బతిన్నాయి. జమ్మూకు సమీపంలోని కత్రా వైష్ణోదేవి ఆలయ తీర్థయాత్రకు బేస్‌క్యాంప్‌గా ఉంది. ఇక్కడ గత 24 గంటల్లోనే 315 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దాంతో వరదలు తీవ్రరూపం దాల్చాయి.



## పాకిస్థాన్ పరిస్థితి కష్టమే..ఐఎంఎఫ్ తాజా నివేదిక

**ఇస్లామాబాద్, జులై 19:** రానున్న ఎన్నికలు, ఇప్పటికే అంగీకరించిన ప్యాకేజీతో సంబంధం లేకుండా పాకిస్థాన్‌కు మరోసారి ఆర్థిక సాయం చేయాల్సిన అవసరంపడొచ్చని అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) పేర్కొంది. ఈ మేరకు ఒక నివేదిక పేర్కొంది.' పాక్‌లో ఉన్న చెల్లింపు సమస్యల ఒత్తిడిని దృష్టిలో పెటుకొని చూస్తే, ఇప్పటికే అంగీకరించిన ప్యాకేజీ కాకుండా కూడా నిరంతర సర్దుబాట్లు, రుణదాతల సాయం అవసరం' అని సంస్థ 120 పేజీల నివేదికలో వెల్లడించింది. పాక్ ఆర్థిక మంత్రి ఇషాక్ దార్, స్టేట్ బ్యాంకు ఆఫ్ పాకిస్థాన్ గవర్నర్ జమీల్ అహ్మద్ సంతకం చేసిన ఆర్థిక, ద్రవ్య విధానాల ఒప్పందం ఆధారంగా ఐఎంఎఫ్ ఈ నివేదికను విడుదల చేసింది. పాక్ ఆర్థిక సమస్యలు సంక్లిష్టం,బహుముఖంగా ఉన్నాయని వీటి కారణంగా దేశానికి తీవ్రమైన ముప్పు పొంచిఉందని పేర్కొన్నారు.' పాకిస్థాన్‌కు కొంతకాలం పాటు విధానాల సవరణ, చెల్లింపుల సామర్థ్యాన్ని కాపాడుకోవడానికి మరో ఒప్పందం చేసుకోవాల్సిన అవసరముంది'అని సదరు నివేదికలో అంతర్జాతీయ ద్రవ్యనిధి వెల్లడించింది. పాక్ ఆర్థిక కష్టాలను తప్పించుకోవడానికి ఆస్తుల అమ్మకానికి పెట్టింది. ఇటీవల ఇస్లామాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కూడా ఔటు సోర్సింగ్‌కు ఇచ్చేసింది. అంతేకాకుండా కరాచీ, లాహోర్‌లోని విమానాశ్రయాలకు చెందిన కీలక భూములను కూడా 25యేళ్ల లీజుకు ఇవ్వాలని భావిస్తోంది. మరోవైపు అంతర్జాతీయ రుణాల చెల్లింపులకు కూడా నిధులు లేకపోవడంతో ఐఎంఎఫ్ 3 బిలియన్ డాలర్ల బెయిలౌట్ ప్యాకేజీకి అంగీకరించింది.

## పుతిన్‌ను అరెస్టు చేస్తే..రష్యాతో యుద్ధం ప్రకటించినట్లే: దక్షిణాఫ్రికా అధ్యక్షుడు రామ్‌పోసా



**డర్బన్, జులై 19:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను తమ దేశంలో అరెస్టు చేయడం రష్యాతో యుద్ధాన్ని ప్రకటించినట్లేనని దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస అన్నారు. ఈ యేడాది మార్చిలో పుతిన్‌పై అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిసి) జారీచేసిన అరెస్టు వారెంట్‌పై దక్షిణాఫ్రికాలోని ప్రతిపక్ష డెమోక్రటిక్ అలయెన్స్ అక్కడి కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ సందర్భంగా రమ ఫోస కోర్టుకు సమర్పించిన అఫడవిట్ కాపీలోని విషయాలను ఒక నివేదిక వెల్ల డించింది. ఐసిసి జారీచేసిన అరెస్ట్ వారెంట్ ఆధారంగా దక్షిణాఫ్రికాలో పుతిన్ ను అరెస్టు చేస్తే ఆ దేశంతో యుద్ధం ప్రకటించినట్లేనని గతంలో రష్యా స్పష్టం చేసిన విషయాన్ని ఆయన అఫడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే రష్యాతో యు ద్ధం చేయడం దక్షిణాఫ్రికా రాజ్యాంగానికి విరుద్ధమని రమఫోస కోర్టుకు తెలి పారు. ఈ నిర్ణయం రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పాలన్న దక్షిణాఫ్రికా ప్రయత్నాలకు విఘాతం కలిగిస్తుందని చెప్పారు. మరోవైపు బ్రిక్స్ దేశాల వేదికను తమ దేశం నుంచి చైనాకు మార్చడం లేదా సమావేశాన్ని వర్చువల్‌గా నిర్వహించాలన్న తమ ప్రతిపాదనను బ్రిక్స్ దేశాలు తిరస్కరించినట్లు దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషతిలే తెలిపారు. ఆగస్టులో జొహన్స్‌బర్గ్ వేదికగా జరిగే బ్రిక్స్ దేశాల సదస్సుకు పుతిన్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఐసిసి సభ్య దేశంగా దక్షిణాఫ్రికా పుతిన్‌ను అరెస్టు చేయాల్సి ఉంటుంది. అయితే దీనికి వ్యతిరేకంగా ఆ దేశం గతంలో ప్రకటన విడుదల చేసింది. గత నెలలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోస, రష్యాఅధ్యక్షుడు పుతిన్‌తో పాటు, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలను కలిసి యుద్ధానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు.




## వుహాన్ ల్యాబ్‌కు అమెరికా నిధులు కట్!

**చైనా, జులై 19:** కరోనా వైరస్ లీక్‌కు కారణమై ప్రపంచాన్ని వణికించిందన్న ఆరోపణలెదుర్కొంటున్న చైనాలోని వుహాన్ ఇన్‌స్టిట్యూట్‌కు అమెరికా నిధులను నిలిపివేసింది. ఈ మేరకు బైడెన్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. ల్యాబ్‌లో భద్రతా చర్యలకు సంబంధించి తాము కోరిన పత్రాలు సమర్పించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ నోటిపై చేసింది. ఈ విషయాన్ని వుహాన్ ల్యాబ్‌కు కూడా తెలియచేసింది. నిధులను శాశ్వతంగా నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. వుహాన్ ల్యాబ్ ఫెడరల్ నిబంధనలు పాటించకపోవడంతో గతేడాది సెప్టెంబర్‌లోనే సమీక్ష మొదలుపెట్టినట్లు హెచ్‌హెచ్ఎస్ విభాగం పేర్కొంది. వాస్తవానికి కొవిడ్ వ్యాప్తి మొదలైన 2020 తొలి నాళ్ల నుంచే ఈ ల్యాబ్‌కు అమెరికా నుంచి నిధులు ఆగిపోయాయి. దాదాపు 70 లక్షల మంది మరణాలకు కారణమైన కొవిడ్‌వ్యాప్తి దర్యాప్తుపై ల్యాబ్ సహకరించకపోవడం అమెరికా-చైనా మధ్య వివాదానికి కారణమైంది. అమెరికాలోని ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్రిస్టఫర్ వ్రే వంటి సీనియర్ అధికారులు ఈ వైరస్ చైనాలోని ల్యాబ్ నుంచి లీకై ఉంటుందనే అనుమానాలు వ్యక్తం చేశారు. 2014లో గబ్బిలాల నుంచి వ్యాపించే కరోనా వైరస్‌ల నుంచి ఎదురయ్యే ముప్పులపై అధ్యయనం చేసేందుకు అమెరికాలోని ఎన్ఐహెచ్ నుంచి ఎకో హెల్త్ అలయన్స్ అనే సంస్థకు నిధులు మంజూరయ్యాయి. వీటిలో కొంత మొత్తం ఈ పరిశోధనలకు వెచ్చించేందుకు వుహాన్ ల్యాబ్‌కు మళ్లించారు. దీనిపై హెచ్‌హెచ్ఎస్ ఆఫీస్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ దర్యాప్తు నిర్వహించారు. అమెరికాలో గెయిన్ ఆఫ్ ఫంక్షన్స్ ప్రయోగాలను నిషేధించాక, యుఎస్ ఎన్ఐహెచ్ నుంచి వుహాన్ ల్యాబ్‌కు ఐదేళ్లలో 6 లక్షల డాలర్లు వెళ్లాయని శ్వేతసౌధం వైద్య సలహాదారు ఆంటోనీ ఫౌచీ గతంలో అంగీకరించారు. అవి' గెయిన్ ఆఫ్ ఫంక్షన్స్' ప్రయోగాలకు ఇవ్వలేదని తెలిపారు. కానీ చైనా ఇలాంటి ప్రయోగాలు చేయలేదని కచ్చితంగా చెప్పలేనని అప్పట్లో ఆయన పేర్కొన్నారు.

## తొలిసారిగా ఉద్ధవ్‌థాకరే, అజిత్‌పవార్‌ల భేటీ



**ముంబయి, జులై 19:** శివసేన యుబిటి నేత ఉద్ధవ్ థాకరే మాజీ మిత్రుడు ప్రస్తుత మహారాష్ట్ర డిప్యూటిసిఎం అజిత్ పవార్‌ను మొట్టమొదటిసారి కలుసుకున్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో చేరిన తర్వాత ఉద్ధవ్ అజిత్‌ను కలవడం ఇదే మొదటిసారి. థాకరే రాష్ట్ర శాసనమండలిసభ్యుడు కావడం సభా కార్యక్రమాలకు హాజరవుతుండటం వంటివి కొనసాగుతున్నాయి. మాజీ సిఎం కూడా బెంగళూరులో జరిగిన విపక్ష పార్టీల సమావేశంలో పాల్గొన్నారు. అజిత్‌పవార్‌ను కలిసి అభినందనలు తెలిపానని ఉద్ధవ్ ఈసందర్భంగా పేర్కొన్నారు. 2019నుంచి ఆయనతో కలిసి పనిచేసానని, ఆయన పనితీరు, శైలి, పాలన పరంగా పూర్తి అనుభవం ఉందని థాకరే అన్నారు. ఉద్ధవ్‌థాకరే ప్రభుత్వంలోకూడా అజిత్‌పవార్ డిప్యూటి సిఎంగా పనిచేసారు. మహావికాస్ ఆగాధి ప్రభుత్వం కుప్పకూలేంతవరకూ కూడా ఆయనే డిప్యూటిసిఎంగా పనిచేసారు. అజిత్‌పవార్ ఆర్థిక మంత్రిగాకూడా వ్యవహరిస్తున్నందున రాష్ట్ర ప్రజలకు ఇతోధిక సాయం అందించాలని కోరారు. ట్రెజరీ తాళాలు అజిత్ పవార్‌వద్దనే ఉన్నందున రాష్ట్రప్రజలకు ఇతోధిక మేలు జరుగుతుందని భావిస్తున్నట్లు పవార్‌ను కలిసిన తర్వాత ఉద్ధవ్ పేర్కొన్నారు.



యూసుఫ్‌గూడ టిఎస్ఎస్‌పి బెటాలియన్‌లో ఆయుధ వినియోగ శిక్షణా తరగతుల ప్రారంభం సందర్భంగా బేస్ రిపేర్ వర్క్‌షాప్‌లో తుపాకి మరమ్మతులు జరుగుతుండగా పరిశీలిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో టిఎస్ఎస్‌పి అదనపుడిజి స్వాతిలక్రా తదితరులు

## టిఎస్ఎస్‌పి బెటాలియన్‌లో ఆయుధ వినియోగ శిక్షణా తరగతులు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** నగరంలోని యూసుఫ్‌గూడలో గల టిఎస్ఎస్‌పి మొదటి బెటాలియన్‌లో ఆయుధ వినియోగ శిక్షణా తరగతులు బుధవారం మొద లయ్యాయి. రెండవ బ్యాచ్‌కు సంబంధించి మొదలైన ఈ శిక్షణా తరగతులను డిజిపి అంజనీకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్మరర్ బేసిక్ కోర్సు అనే పుస్తకాన్ని డిజిపి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఎస్ఎస్‌పిలో చేరే యువ కానిస్టేబుళ్లు ఆయుధాలను ఎలా వాడాలి అనే విషయంలో మంచిగా తర్ఫీదును పొందాలని తెలిపారు. ఇదే సమయంలో ఆయుధాలను తనిఖీ చేసే సందర్భాలలో ఎలా వ్యవహరించాలనే దానిపైనా అధికారులు జాగ్రత్తగా వుండాలని డిజిపి తెలిపారు. పోలీసు విభాగంలో టిఎస్ఎస్‌పి ఎంతో ముఖ్యమైనదిగా ఆయన తెలిపారు. శాంతి భద్రతల నిర్వహణలో సివిల్ పోలీసులకు ఈ విభాగం సిబ్బంది నిరంతరం సహకారం అందిస్తున్నారని డిజిపి తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బేస్ రిపైర్ వర్క్ షాప్‌ను డిజిపి సందర్శించారు. ఇక్కడ మరమత్తులు జరిగే ఆయు ధాలను ఆయన పరిశీలించి, వాటికి జరిగే మరమ్మత్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌పి అదనపు డిజి స్వాతి లక్రాతోపాటు డిఐజి సిద్ధిఖీ, కమాండెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీ నుండి అతిభారీ వర్ష సూచన

### వివిధ జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్

### పలు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడనం, నైరుతి రుతుపవనాల నేపథ్యంలో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయువ్య బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో 24 గంటల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఐదు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. ప్రధానంగా ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు పడతాయని హెచ్చరించింది. అలాగే మరో ఆరు జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్, 13 జిల్లాల్లో ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అంతేకాకుండా గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాలు, ప్రాజెక్టుల దిగువన ఉండే ప్రజలు అప్రమత్తం గా ఉండాలని సూచిచింది. కాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పలు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. గడచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణం కంటే మించిన వర్షపాతం రికార్డయింది. రాష్ట్ర సాధారణ వర్షపాతం సగటున 6.2 మిల్లీ మీటర్లు కాగా, 27.8 మిల్లీ మీటర్లు కురిసింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ములుగు జిల్లలో 60.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాల వారీగా వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో 53.9 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 35.2 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 15.7 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 52.3 మిల్లీ మీటర్లు, నిజామాబాద్‌లో 55.4 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 16.4 మిల్లీ మీటర్లు, పెద్దపల్లిలో 12.8 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 24.5 మిల్లీ మీటర్లు, కొత్తగూడెంలో 48.4 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 19.2 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 26.1 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 22.9 మిల్లీ మీటర్లు, కరీంగనర్‌లో 17.7 మిల్లీ మీటర్లు, సిరిసిల్లా లో 23.1 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 46.5 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 31.7 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 42.1 మిల్లీ మీటర్లు, సిద్దిపేట్‌లో 27.1 మిల్లీ మీటర్లు, జనగామ్‌లో 21.7 మిల్లీ మీటర్లు, భువనగిరిలో 20.1 మిల్లీ మీటర్లు, మల్కాజిగిరిలో 23.5 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 26 మిల్లీ మీటర్లు, రంగారెడ్డిలో 18.8 మిల్లీ మీటర్లు, వికారాబాద్‌లో 22.8 మిల్లీ మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 11.8 మిల్లీ మీటర్లు, గద్వాల్‌లో 5.4 మిల్లీ మీటర్లు, వనపర్తిలో 10.6 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 11.2 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 12.3 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 19.3 మిల్లీ మీటర్లు, ఖమ్మంలో 24.3 మిల్లీ మీటర్లు, ములుగులో 60.6 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్ జిల్లాలో 10.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

# రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు

- జనజీవనానికి అంతరాయం ● ఇల్లు కూలి ఒకరు మృతి ● వరద నీటిలో పల్లపు ప్రాంతాలు
- పలుచోట్ల కొట్టుకుపోయిన వంతెనలు ● పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- పలు గ్రామాలకు రాకపోకలు బంద్ ● జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం రికార్డయింది. వివిధ జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షాలతో జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వరంగల్ పైడిపల్లిలో వర్షం ధాటికి ఇల్లు కూలి ఒకరు మృతి చెందారు. వివిధ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో పలు గ్రామాలకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా ప్రాంతాల్లో బస్ సర్వీసులను రద్దయ్యాయి. భారీ వానలతో కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి, కోయగూడెం, మణుగూరు బొగ్గు గనుల్లో వరద నీరు నిలవడంతో ఉత్పత్తి నిలిచిపోయింది. వరద నీరుతో జలాశయాలు జలకళ సంతరించుకున్నాయి. ఎగువున కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద నీరు భారీగా చేరుతోంది. తాలిపేరు తదితర ప్రాజెక్టుకు వరద నీరు పోటెత్తడంతో అన్ని గేట్లు ఎత్తివేశారు.

ఖమ్మం, కొత్తగూడెం, నిజామాబాద్ తదితర జిల్లా కలెక్టరేట్లు, పలు మండల, మున్సిపల్ కేంద్రాల్లో వరద సహాయ ప్రాంతాలకు సంబంధించి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో బుధవారం ఉదయం నుండే ముసురు వర్షాలు జోరందుకున్నాయి. రాష్ట్రంలోని భారీ వర్షాల కారణంగా ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో దిందా గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. ఉమ్మడి నిజామాద్ జిల్లావ్యాప్తంగా వర్షం జోరుగా కురుస్తోంది. చెరువులు, కాలువల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. నిజామాబాద్ జిల్లాలోభారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల తాత్కాలిక వంతెనలు కొట్టుకుపోయాయి. లో లెవల్ వంతెనలపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో పలు ప్రాగామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహం పెరుగుతోంది. వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. నవీన్‌పేట్ మండలంలోని జన్నేపల్లి పెద్ద చెరువు అలుగు పారుతోంది. నిజామాబాద్ నగర శివారులోని గూపన్‌పల్లి ఉన్నత పాఠశాల వరద నీటతో చెరువును తలపిస్తోంది. పాఠశాల మొత్తం నీటితో నిండిపోయి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నీటిలో నుంచే రాకపోకలు సాగించాల్సి రావడం వల్ల విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఖమ్మం జిల్లాలో జోరుగా వాన పడుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తోంది. ఎగువ నుండి వస్తున్న వరద నీటితో ప్రాజెక్టులు, చెరువులు జలకళ సంతరించుకుంటున్నాయి. జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా ఏకధాటిన వర్షాలు కురుస్తున్నాయి. సత్తుపల్లి, కిష్టారం సింగరేని ఉపరితల గనుల్లో 38 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువుకు వరద పోటెత్తింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో విస్తృతంగా వర్షం పడుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. వర్ధనపేట్, రాయపర్తి, సంగెం, పర్వతగిరి, ఐనవోలు మండలాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వరద నీరు జలాశయాల్లోకి చేరడంతో జలకళ సంతరించుకుంటున్నాయి. వరంగల్ జిల్లాలో భారీగా వాన పడుతోంది. దీంతో వరంగల్ పైడిపల్లిలో వర్షాల ధాటికి ఒక ఇల్లు కూలిపోయింది. దీంతో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. డీఆర్ఎఫ్ సిబ్బంది శిధిలాల నుండి మృతదేహాన్ని బయటకు తీశారు.

వర్షాల వల్ల భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ఓపెన్ కాస్ట్‌లోకి కేటికే 2, 3 గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. తద్వారా 7,030 టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయి 1.72 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. గనిలో నిలిచిన వర్షపు నీటిని భారీ పంపుల ద్వారా బయటకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారు.

## కెసిఆర్ అవినీతిపై కేంద్రం స్పందించాలి

- మాజీ ఎంపి, బిజెపి నేత రవీంద్రనాయక్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతిపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని బిజెపి నేత మాజీ ఎంపి రవీంద్రనాయక్ అన్నారు. తాను బిజెపి నేతగానే మాట్లాడుతున్నానని కెసిఆర్ తిన్న భూములు డబ్బులు కక్కించి ..తెలంగాణ అమరులకు న్యాయం చేయాల న్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ అమరుల ఆశయ సాధన జెఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. దీనికి మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయ్, మాజీ ఎంఎల్‌సి రాములు నాయక్, అమర్‌సింగ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా రవీంద్రనాయక్ మాట్లాడుతూ కెసిఆర్ ఓచీటర్ అని అమరులు త్యాగం చేస్తే అయన పదవిని అనుభవిస్తున్నా డన్నారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలద్వారా కెసిఆర్ తిన్న భూములు డబ్బులు కక్కించి తెలంగాణ కోసం త్యాగం చేసిన అమరులకు న్యాయం చేయాల న్నారు. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుత కెసిఆర్‌ను దించేందుకు మరోపోరాటం చేయడం కోసం జేఏసీ ఇటీవల ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలోని అన్నిజిల్లాల్లో సభలు సమావేశాలు పెట్టి ..కెసిఆర్ ఉద్యమకారులకు చేస్తున్న మోసాలపై అవగాహాన కల్పిస్తామన్నారు. ఉద్యమంలో 1200మంది అమరులయ్యారని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన కెసిఆర్, 600మందిని మాత్రమే గుర్తించి మిగతావారిని పట్టించుకోవడం లేదన్నారు. త్వరలో అన్నిజిల్లాల్లో పర్యటించి అమరుల కుటుంబాలను కలుస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూమన్నయాదవ్, రాంరెడ్డి, శ్రీనివాస్, కెవి ప్రతాప్, కరుణాకర్, యాదగిరి, బింగిరాములు తదితరులు పాల్గొన్నారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రవీంద్రనాయక్, రాములునాయక్, మృత్యుంజయం తదితరులు

## రైతుల ఖాతాల్లో 27న పిఎం కిసాన్ నిధులు జమ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించి 14వ విడత విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వ్యవసాయ పెట్టుబడి నిమిత్తం పిఎం కిసాన్ పథకం కింద రైతుల బ్యాంక్ ఖాతాల్లో వచ్చే వారం నగదు జమ చేయబోతున్నట్లు వెల్లడించింది. ఈ నెల 27వ తేదీన రాజస్థాన్‌లోని సీకర్‌లో రైతులతో నిర్వహించే ఒక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. ఈసారి మొత్తంగా 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు డైరక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ (డీబీటీ) పద్ధతిన ప్రధాని బదిలీ చేయనున్నారు. దేశ వ్యాప్తంగా ఈసారి 8.5 కోట్ల మంది రైతులు పెట్టుబడి సాయాన్ని అందుకోనున్నారు. ఇంతకు ముందు ఫిబ్రవరి 27న రైతుల ఖాతాకు పీఎం కిసాన్ 13వ విడత పంపిణీ చేశారు. ఈ పథకం కింద రైతుల ఖాతాల్లో 2 వేల రూపాయల చొప్పున జమ కానున్నాయి. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఏటా 6 వేల రూపాయలను మూడు విడతలుగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది.

## పరువునష్టం కేసులో జీవిత, రాజశేఖర్‌లకు జైలుశిక్ష .. బెయిల్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** పరువునష్టం కేసులో సినీనటుడు జీవిత, రాజశేఖర్ దంపతులకు నాంపల్లి 17వ అడిషనల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడాది జైలుశిక్ష రూ.5వేలు జరిమానా విధించింది. వారు 2011 లో చిరంజీవి బ్లడ్‌బ్యాంకుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని, దాతల నుంచి ఉచితంగా సేకరించిన రక్తాన్ని మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆరోపించారంటూ సినీనిర్మాత అల్లు అరవింద్ అప్పట్లోనే న్యాయస్థానాన్ని ఆశ్ర యించాడు. చిరంజీవి పేరుతో నడుస్తున్న సేవా కార్యక్రమాలపై, ట్రస్ట్ సేవ లపై అసత్య ఆరోపణలు చేశారంటూ పరువునష్టం దావా వేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి కోర్టు తీర్పు వెల్లడించింది. జరిమానా చెల్లించడంతో అప్పీలుకు అవకాశమిస్తూ న్యాయస్థానం వారికి బెయిల్ మంజూరు చేసింది.

## వాణిజ్య పన్నుల శాఖలో రూ.230 కోట్లు స్వాహా

### 34 మందిపై చార్జిషీట్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** వాణిజ్య పన్నుల శాఖలో జరిగిన కుంభకోణంపై సీఐడీ అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. 23 మంది వాణిజ్య పన్నుల శాఖకు చెందిన అధికారులపై అభియోగాలు మోపారు. బోధన్ వాణిజ్య పన్నుల శాఖలో నకిలీ చలాన్లతో 230 కోట్ల రూపాయలను స్వాహా చేసిన విషయం గతంలో వెలుగులోకి వచ్చింది. దీనిపై కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టులో సిఐడీ అధికారులు చార్జిషీట్ దాఖలు చేశారు. మొత్తం 34 మందిని నిందితులుగా చేర్పించి. వీరిలో 23 మంది వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఉండటం చర్చనీయాంశమైంది. ఈ కుంభకోణం విషయమై మొత్తం 123 మందిని సాక్షులుగా చేర్చింది. చార్జిషీట్‌లో 68 కంప్యూటర్లు, పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్‌లను పొందుపరచారు. వీటితో పాటు, 143 డాక్యుమెంట్లు, 3 ఆడిట్ రిపోర్టుల సారాంశాన్ని కూడా సిఐడి అధికారులు పొందుపరచారు. కాగా హైదరాబాద్ వాణిజ్య పన్నుల శాఖలోని అధికారుల తెలిపిన వివరాలు ప్రకారం వ్యాట్ బిల్లులను నకిలీ చలాన్లతో చెల్లించారని గతంలో సిఐడి కేసు నమోదు చేసింది. ఇందువల్లన ప్రభుత్వ ఖజానాకు 231.22 కోట్ల రూపాయ మేర నష్టం వాటిల్లింది. ఈ కేసులో ఈ ఏడాది జూన్ నెలలో నలుగురిని అరెస్ట్ చేశారు. వీరిలో కె విజయకుమార్, జె రాజయ్య, ఎస్ సాయిలు, సిహెచ్ స్వర్ణలత ఉన్నారు.

### ఆగస్టు మొదటివారం నుంచి

## జిహెచ్ఎంసిలో డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాన్ని అర్హులైన లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం త్వరలో శ్రీకారంచుట్టబోతున్నట్లు పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని వాటిని వేగంగా పూర్తిచేస్తున్నది, ఇప్పటికే ఇందులో అత్యధిక భాగం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. మిగిలిన చోట్ల నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసుకుని పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి సంబంధించి జిహెచ్ఎంసి ఒక షెడ్యూల్ సిద్ధం చేసింది. లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి సంబంధించిన అంశంలో రెవెన్యూ యంత్రాంగం నుంచిమద్దతు తీసుకుని ముందుకుపోతున్నది.

డబుల్‌బెడ్ రూం ఇండ్ల కోసం లబ్ధిదారుల ఎంపికకు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సిఎం కెసిఆర్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ఈ ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే డబుల్ బెడ్ రూం ఇండ్లు అందేలా చూడాలని మంత్రి కెటిఆర్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు సంబందించి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని సూచిం చారు. మంత్రి ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ సంబంధించి షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. ఇప్పటి వరకు ఇన్ సిట్యూ ప్రాంతాలలో నిర్మించిన దాదాపు నాలుగువేల ఇండ్లను పేదలకు అందించింది. జిహెచ్ఎంసి రూపొందించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు మొదటి వారంలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ ప్రారంభమై అక్టోబరు మూడోవారం వరకు కొనసాగుతుంది.

దాదాపు ఆరు దశలలో పూర్తయిన 65వేలకుపైగా డబుల్ బెడ్ రూం ఇండ్లనుపేదలకు అందిస్తారు. వీటికి అదనంగా నిర్మాణం తుది దశలో ఉన్న ఇండ్లను కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేసి పంపిణీ కార్యక్రమానికి అదనంగా జత చేసే అవకాశం ఉంది.

> పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు
> పంపిణీకి షెడ్యూల్ విడుదల
> లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలి



శివసేన రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీ తదితరులు

## మహారాష్ట్ర సిఎంఒ నుండి శివసేన రాష్ట్ర అధ్యక్షుడికి పిలుపు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 19, ప్రభాతవార్త:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కార్యాలయం నుండి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సింకారు శివాజీకి పిలుపు రావటంతో హుటా హుటిన ముంబై వెళ్లారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల పైన, పార్టీ బలోపేతం మరియు పలు కీలక అంశాలపై శివసేన పార్టీ కేంద్ర కార్యాలయం బాల సాహెబ్ భవన్‌లో పలు అంశాలపై పార్టీ జాతీయ కార్యదర్శి అభిజిత్ అడ్సుల్, శివసేన పార్టీ చిత్ర పరిశ్రమ అధ్యక్షులు సుషాంత్ షేలర్, శివసేన ఎంపీ భావన గావ్లీలతో చర్చించినట్లు ఆయన తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తాను చేస్తుననన కృషిని వారు అభినందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో శివసేన జెండా ఎగరాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేసి, ముందుకు వెళ్లాలని ఏక్‌నాథ్‌షిండే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. త్వరలో శివసేన పార్టీ ఆధ్వర్యంలో విడతల వారీగా భారీ బహిరంగసభలు నిర్వహించేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నామని, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన విద్యార్థులు, నిరుద్యోగులు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే హైదరాబాద్‌లో శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుచేస్తామని, 119 శాసన సభ స్థానాలలో శివసేన నుండి అభ్యర్థులు బరిలో ఉంటారని, శివసేన ఇచ్చిన మాట తప్పకుండా ప్రకటించిన విధంగానే టికెట్స్ కేటాయింపులు ఉంటాయని స్పష్టం చేశారు.

# వ్యాపారి ఇంట్లో భారీదోపిడీ కేసు.. దొరికిన నేపాల్ ముఠా

- రూ.5 కోట్ల నగదు, నగలు జప్తు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** నగరంలో సంచలనం రేపిన రాంగోపాల్‌పేట్‌లో వ్యాపారి ఇంట్లో జరిగిన భారీ దోపిడి కేసులో నేపాల్ నేరగాళ్ల ముఠాకు చెందిన 10 మంది పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఐదు కోట్ల రూపాయల విలువైన నగలు, నగదు జప్తు చేశారు. ఈ ముఠాను పట్టుకునేందుకు సిటీ పోలీసులు భారత్, నేపాల్ సరిహద్దుల్లో సరిహద్దు వద్ద పహారా కాసే సహస్ర సీమా బల్ (ఎస్ఎస్‌బి) పోలీసులతో కలిసి పెద్ద ఆపరేషన్ నిర్వహించారు. నేపాల్ నేరగాళ్లు ఇక్కడ దోచుకున్న నగలు, నగదుతో నేపాల్‌కు ఉడాయించి అక్కడ సెటిల్ అవుదామని భావించగా పోలీసులు పక్కాగా వ్యవహరించి వారిని సరిహద్దు దాటకుండా చూడడంతో పా టు దోపిడికి గురైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టవగా తాజాగా 10 మంది పట్టుబడడంతో అరెస్టయిన వారి సంఖ్య 12కు చేరిం ది. ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ బుధవారం మీడియాకు వెల్లడించారు. రాంగోపాల్‌పేట్‌లోని ఓం టవర్స్‌లో వుంటున్న రాహుల్ గోయల్ అనే వ్యాపారి ఇంట్లో ఈ నెల తొమ్మిదవ తేదీ రాత్ర భారీ దోపిడి జరగడం తెలిసిందే. దీనిపై బా ధితుడు మరుసటి రోజు ఫిర్యాదు చేయడం విదితమే. అంతకు ముందు రోజున బాధితుడు తన కుటుంబంతో కలిసి మొయినాబాద్‌లో గల తన ఫాం హౌస్‌కు వెళ్లాడు. ఈ సమయంలో అతను అపార్ట్‌మెంట్‌లోని తన ఇంటికి తాళం వేశాడు. అయితే ఓం టవర్స్‌లో వాచ్‌మెన్‌గా వుంటున్న నేపాల్‌కు చెందిన శంకర్ మాన్ సింగ్ అలియాస్ సాద్ ఊరఫ్ కమల్ (45) రాహుల్ గోయల్ కుటుంబం ఇంట్లో లేని విషయాన్ని ముందుగానే తెలుసుకుని ఆ ఇంట్లో దోపిడికి పక్కా పథకం వేశాడు. శంకర్ మాన్ సిం గ్ తన భార్య పార్వతి (36), కుమారుడు వికాస్ సాద్ (20)లతో కలిసి అదే అపార్ట్‌మెంట్‌లో కింది భాగంలో గల ఓ గదిలో వుంటున్నాడు. రాహుల్ గోయల్ ఇంట్లో దోపిడికి పథకం రచించిన శంకర్ మాన్ సింగ్ ఈ విషయాన్ని తన భార్య, కుమారుడితో పాటు తనకు సన్నిహితులైన నేపాల్‌కు చెందిన లాల్‌సింగ్ థాపా (47). సునీల్ చౌదరి (23) (వీరిద్దరు సమీపంలోనే సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు)లతో చర్చించి దోపిడిలో సహకరించాలని కోరగా వారు అంగీకరించారు. కాగా ఈ ముఠాలో శంకర్ మాన్ సింగ్ సోదరుడు పూణేలో వుంటున్న మోహన్ సాద్ (43)తో పాటు అతని భార్య భారతి సాద్ (39), కుమారుడు విశాల్ సాద్ (24), కుమార్తె బర్నానాథ్ (21), అల్లుడు బ్రిజేష్ (23)లు కూడా వున్నారు. (వీరంతా పూణేలో వుంటారు) కాగా ఈ ముఠాలో కొందరు తొమ్మిదవ తేదీ రాత్రి రాహుల్ గోయల్ ఇంటి తాళం పగు లగొట్టి ఇంట్లోని 49 లక్షల రూపాయల నగదుతో పాటు భారీగా వజ్రాలు పొదిగిన నగలు, బంగారు నగలను దోచుకున్నారు. అనంతరం అందరు కలిసి వాహనాలలో కూకట్‌పల్లికి చేరుకుని అక్కడి నుంచి పూణేకు ప్రైవేట్ రెండు బస్సులో మూడు బృందాలుగా వెళ్లారు. ఇదే సమయంలో తమ సెల్‌ఫోన్లను స్విచాఫ్ చేశారు. పూణేకు వెళ్లే ముందే అందరు నగలు, నగదను వాటాలుగా పంచుకున్నారు. ఈ దోపిడిపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన ఉత్తర మండల పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పలు బృందాలుగా ఏర్పడి నేపాల్ దొంగలు సరిహద్దులు దాటకుండా చూసేందుకు ఎస్ఎస్‌బి పోలీసులతో కలిసి భారత్, నేపాల్ సరిహద్దుల్లో పెద్ద ఆపరేషన్ నిర్వహించారు. ఇందుకోసం ఎస్ఎస్‌బి అధికారులతో ముందుగానే మాట్లాడారు. ఈ క్రమంలో నేపాల్ సరిహద్దులో గల బర్హోల చెక్‌పోస్టు వద్ద ఎస్ఎస్‌బి పోలీసుల తని ఖీల సమయంలో శంకర్ మాన్ సింగ్ అతని భార్య పార్వతి, సునీల్ చౌదరిలు దొంగ సొత్తుతో దొరికిపోయారు. వీరిని వినోద్ కుమార్ అనే డ్రైవర్ తన కారులో సరిహద్దులు దాటించేందుకు యత్నిస్తూ పట్టుబడ్డాడు. వీరిని విచారించగా మిగతా వారి వివరాలు తెలిశాయి. దీని తరువాత మిగతా వారికోసం గాలింపు చేబట్టారు. ఇదే స మయంలో ఈ నెల 11వ తేదీన ఈ దోపిడిలో పాలుపంచుకున్న మోహన్ సాద్, విశాల్ సాద్, వికాస్ సాద్, బ్రిజేష్, బర్నానాథ్, భారతి సాద్, పూజా సాద్‌లు పూణేలో ఓ దాబాలో రాత్రి వేళ భోజనం చేసి నేపాల్ సరిహద్దుకు వెళ్లేందుకు ప్రైవేటు బస్సు ఎక్కబోతుండగా మోహన్ సాద్ ఫుట్‌పాత్ నుంచి కిందపడి గాయపడ్డాడు. అంతకు ముందే అతను గాయపడడం, దీనికి తోడు కొత్తగా మరోసారి గాయపడడంతో అతను ముందుకు సాగలేక పోయాడు. దీంతో మోహన్ సాద్‌తో పాటు అతని వెంట వున్న వారంతా హైదరాబాద్‌కు తిరిగి వచ్చి బేగంపేట్‌లోని ప్రకాష్‌నగర్‌లో గల లాల్‌సింగ్ అనే నిందితుడి ఇంట్లో మకాం వేశారు. కాగా ఇందులో గాయపడ్డ మోహన్ సాద్‌ను అతని వెంట వున్న వారు యశోధా ఆసుపత్రిలో చేర్పించారు. కాగా మోహన్ సాద్‌తో పాటు అతని అనుచరులు నగరంలో వున్న విషయం తెలుసుకున్న పోలీసులు వా రుండే ప్రకాష్‌నగర్‌లోని లాల్‌సింగ్ ఇంటిపై మంగళవారం రాత్రి దాడిచేసి అందరిని అరెస్టు చేశారు. ఇదే సమయంలో యశోధా ఆసుపత్రిలో వున్న మోహన్ సాద్‌ను కూ డా అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 41 లక్షల 60 వేల 410 రూపాయల నగదు. 2.8 కిలోల బంగారు, వజ్రాల నగలు, 9.56 కిలోల వెండి నగలు, 18 చేతి వా చీలు, పది సెల్‌ఫోన్లతో పాటు ఒక ద్విచక్ర వాహనం, మరో కారు, కొంత విదేశీ కరెన్సీ దొరికింది. ఈ కేసులో భారత్ బిస్టా, భారతి సాద్, పూజా సాద్‌లు పరారీలో వున్నారు. వీరి కోసం గాలిస్తున్నారు. ఈ ముఠాను పట్టుకున్న ఉత్తర మండల పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులను కొత్వాల్ అభినందించడంతో పాటు వారికి రివార్డులు అందించారు. ఈ సమావేశంలో ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు, మహంకాళి ఎసిపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




నేపాల్ ముఠా నుంచి జప్తు అయిన నగలు, నగదు వివరాలను మీడియాకు వివరిస్తున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి. టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు తదితరులున్నారు




## ఘనంగా బ్యాంకు జాతీయకరణ దినోత్సవం

### రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సంకల్ప్ దివస్ ప్రతిజ్ఞ

### సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన బ్యాంకులు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకు జాతీయీకరణ దినోత్సవం ఘనంగా జరిగింది. బ్యాంకు జాతీయీకరణ దినోత్సవం సందర్భంగా బుధవారం రెండు రాష్ట్రాల్లోని బ్యాంకు ఉద్యోగులు సంకల్ప్ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఆల్ ఇండియా బ్యాంక్స్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎఐబిఇయు) తెలుగు రాష్ట్రాల శాఖ ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో బ్యాంకు సిబ్బంది పెద్ద ఎత్తున 55వ జాతీయీకరణ దినోత్సవాన్ని నిర్వహించారు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రాముఖ్యాన్ని ప్రముఖంగా తెలియ చేసేలా బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమావేశాలు నిర్వహించారు. బ్యాంకుల ప్రైవేటీకరణ నిలుపుదల, వడ్డీ రేట్లు తగ్గింపు తదితర పలు డిమాండ్లతో కూడిన పోస్టర్లను అన్ని బ్యాంకు శాఖల ముందు ప్రదర్శించారు. ఖాతాదారులు, ఆసుపత్రులు, అనాధాశ్రమాల్లో సామాజిక గుర్తింపు కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. అంతేకాకుండా స్థానికులకు అల్పాహారాన్ని సైతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్‌ల ప్రైవేటీకరణ విధానాలను కేంద్రం ఉపసంహరించు కోవాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణ నిలుపుదల, ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం, కార్పొరేట్ సంస్థల మొండి బకాయిల వసూళ్ళ, క్రిమినల్ చర్యలు తీసుకోవడం, డిపాజిట్లపై వడ్డీ రేటు పెంపు, సర్వీసు చార్జీల తగ్గింపు, కోపరేటివ్ బ్యాంకుల రెండంచెల విధానం, బ్యాంకుల్లో తగినంత సిబ్బంది నియామకం తదితర వాటిని చేపట్టాలని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నాయకులు కృష్ణారావు హైదరాబాద్‌లో డిమాండ్ చేశారు. విజయవాడలో ఎపిటిబిఇఎఫ్ ఉపాధ్యక్షులు కె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫడరేషన్ తెలంగాణ శాఖ అధ్యక్షులు ఎస్ అప్పలస్వామి బ్యాంకుల పనితీరును గురించి వివరించారు.

## కేంద్ర సర్వీసుల్లో ముగ్గురు ఐఎఎస్‌లు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ కేడర్‌కు చెందిన ముగ్గురు ఐఎఎస్ అధికారులు కేంద్ర సర్వీసులకు బదిలీ కానున్నారు. అయిదేళ్ల పాటు వీరిని కేంద్ర సర్వీసులకు పంపిస్తూ కేబినెట్ అపాయింట్‌మెంట్ కమిటీ తాజాగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు కమిటీ కార్యదర్శి దీప్తిఉమాశంకర్ దీనికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లనున్న తెలంగాణ కేడర్‌కు చెందిన వారిలో 2001 బ్యాచ్‌కు చెందిన నీతూకుమారి మత్స్య శాఖలో సంయుక్త కార్యదర్శిగాను, 2007 బ్యాచ్‌కు చెందిన పొసుమిబసు హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శిగాను, రజత్‌కుమార్‌షైనీ నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఐసిడిసిఎల్) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

## బిఆర్ఎస్‌కు గద్వాల జడ్పీ చైర్‌పర్సన్ రాజీనామా

### నేడు కాంగ్రెస్‌లో చేరేందుకు ఢిల్లీకి పయనం?

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 19, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేరేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఆయన తనయుడు రాజేశ్, ఎంపీపీ మేఘారెడ్డి సైతం అదే బాటలో పయనించనున్నారు. అయితే తాజాగా బుధవారం బీఆర్ఎస్‌కు గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సరితాతిరుపతయ్య సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన నిర్ణయాన్ని అధిష్టానానికి ఫ్యాక్స్ ద్వారా పంపించినట్లు ఆమె వెల్లడించారు. గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం, రాష్ట్ర నేతలతో చర్చలు జరుపుతూ వచ్చారు. గురువారం ఢిల్లీలోని ఏఐసీసీ పెద్ద సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు సమాచారం.

## కూటమికి ఇండియా పేరు వినియోగంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




**న్యూఢిల్లీ, జులై 19:** 26 పార్టీలతో కూడిన ప్రతిపక్షాల ఫ్రంట్ భారత్ పేరును అక్రమంగా ఉపయోగించా రని పోలీస్ కేసు నమోదయింది. రెండు రోజుల పాటు బెంగళూరులో సమావేశమైన విపక్షాలు తమ కూటమికి ఐ ఎన్ డి ఐ ఎ అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. అయితే ఇండియా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ న్యూఢిల్లీలోని బరాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పేరును వినియోగించడం ఎంబ్లమ్ యాక్ట్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ చట్టం ప్రకారం భారతదేశం పేరును తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎవరూ ఉపయోగించుకోలేరని పేర్కొన్నారు. ఇది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. ఈ పేరునుపెట్టుకోవడం ద్వారా 26 రాజకీయ పార్టీలు దేశం పేరును దుర్వినియోగం చేశాయని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

## 30న కొల్లాపూర్‌కు ప్రియాంకగాంధీ

≫ వెళ్తారని మా కార్యచరణ అంత పకడ్బంధిగా వుందని కొమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ భేటికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రె పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత మల్లుభట్టివిక్రమార్క, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సంపత్, మాజీమంత్రి షబ్బీర్ అలి, జూపల్లి కృష్ణరావు, జానారెడ్డి టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సహా సుమారు మరో 30కిపైగా అగ్రనేతలు హాజరైనారు. కొటిరెడ్డి వెంకటరెడ్డి తన ఇంటి వద్ద బాజాభజంత్రి ఏర్పాటు చేసి ఘనంగా అథితులను ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఐదు ప్రధాన అంశాలు చర్చించారు. ఉచిత విద్యుత్, పార్టీలో చేరికలు, కర్నాటక ఎన్నికల వ్యూహం తెలంగాణలో అమలు, వందరోజుల్లో ప్రజలనుచేరుకొనేందుకు బస్సుయాత్ర వంటి అంశాలు చర్చించారు. సమావేశంకు ముందు భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో కొత్తగా ఎవరూ చేరాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు. కెసిఆర్ దమ్ముంటే ఆయన తరువాత బిసిని సిఎం చేస్తానని ప్రకటించాలని కొమటిరెడ్డి డిమాండ్ చేశారు. బిసిలకు న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. బిసిలకు ప్రాధాన్యత ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కు చెందిన ఇద్దరు బిసిలను ధర్మపురి శ్రీనివాస్ పొన్నాల లక్ష్మయ్యలను పిసిసి అధ్యక్షుడిగా చేసంది కాంగ్రెస్ పార్టీ . టంగుటూరి అంజయ్యను సిఎం చేసింది కాంగ్రెస్‌పార్టీ అని చరిత్రను వెంకటరెడ్డి విప్పారు. తలసాని శ్రీనివాస్ ఓ విగ్గురాజా నోట్లో పాన్‌పరాగ్ ఆయన ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదని వెంకటరెడ్డి అవహేళనచేశారు. రేవంత్‌ను ఒకటి అంటే ఆయనను వంద అంటాను అనిహెచ్చరించారు. 24 గంటల కరెంటు విషయంలో కెసిఆర్ మోసం చేసిండు ధరణి తెచ్చి పేదల భూములు లాక్కొన్నడు అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోంది, చిన్నచిన్న సమస్యలు ఉన్నా అందరం కలిసికట్టుగా వుంటాం ఈనెల 30న ప్రియాంక గాంధీ మహిళా డిక్లరేషన్ ప్రకటిస్తుందని ఆయన చెప్పారు. మొత్తగా 12 అసెంబ్లీ స్థానాలలో క్లీన్ స్వీప్ చేస్తామని ధీమాను వ్యక్తం చేశారు.

# పోలీసులకు సవాల్‌గా నేపాల్ దొంగల దోపిడీలు

**సెక్యూరిటీ గార్డులు, ఇళ్లలో పనివారుగా చేరుతూ అదనుచూసి లూటీలు**

**నేపాలీలపై ప్రభావం చూపుతున్న ఘటనలు**

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** నేపాలీలపై భారత్‌తోపాటు అనేక దేశాలకు అపారమైన విశ్వాసం వుంది. నమ్మకంగా పనిచేయడంతో పాటు యజమానుల కోసం ప్రాణాలు అర్పించే వారుగా నేపాలీలకు పేరుంది. ఈ క్రమంలోనే భారత సైన్యంలో నేపాలీలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ వుండగా బ్రిటీష్ ప్రభుత్వంలో ఏకంగా వీరికోసం గుర్ఖా రిజిమెంట్ పేరిట ఒక ప్రత్యేక మిలటరీ విభాగమే వుంది. హైదరాబాద్ సహా దేశంలోని దాదాపు అన్ని నగరాలలో లక్షల సంఖ్యలో నేపాలీలు సెక్యూరిటీ గార్డులు లేదా ఇతర ఉద్యోగాల్లో వున్నారు. శీతాకాలం మొదలైతే టిబెటన్లతో పాటు నేపాలీలు కూడా రోడ్ల పక్కన స్వెట్టర్లు అమ్మడం చూస్తుంటాం. నేపాలీలతో భారత్‌కు వున్న సంబంధాలు ఇలావుండగా నేపాల్‌కు చెందిన కొందరు ఈ మధ్య కాలంలో వరుసగా నేరాలకు పాల్పడుతూ ఆయా ప్రాంతాలలో పోలీసులకు సవాల్‌గా మారుతున్న వైనం ఇప్పుడు నగరాలలో వుంటున్న నేపాలీలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

నేపాల్‌తో భారత్‌కు శతాబ్దాలుగా మంచి సంబంధాలే వున్నాయి. బీద దేశమైన నేపాల్‌కు భారత్ తనవంతుగా అనేకరకాల సహాయ సహకారాలు అందిస్తుండడం తెలి సిందే. ఈ క్రమంలోనే లక్షల సంఖ్యలో నేపాల్‌కు చెందిన పౌరులు భారత్‌లో గుర్ఖాలుగా, సెక్యూరిటీ గార్డులుగా, సంపన్న వర్గాల ఇళ్లలో పనివారుగా వుంటున్నారు. ఇందులో కొందరు ఇటీవల కాలంలో నేరగాళ్లుగా మారుతుండడం సాధారణ జీవితం సాగిస్తున్న నేపాల్ వాసులపై పడుతోంది. హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేట్‌లో ఓ వ్యాపారి ఇంట్లో 15 మంది నేపాల్ వాసులు భారీ దోపిడికి పాల్పడడం ఇప్పుడు సంచలనంగా అ ంశంగా మారింది. రాహుల్ గోయల్ అనే వ్యాపారి తన కుటుంబంతో కలిసి మరోచోటికి వెళ్లిన సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టిన 15 మంది నేపాల్ నేరగాళ్లు 49 లక్షల రూపాయల నగదుతో పాటు ఐదు కోట్ల రూపాయల వరకు బంగారు, వజ్రాల నగలను దోచుకున్నారు. దీనిపై ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన పోలీసులు దోపిడికి పాల్పడ్డ నేపాల్ నేరగాళ్లు భారత సరిహద్దులు దాట కుండా చూసేందుకు సరిహద్దులో పహారా కాసే సహస్ర సీమా బల్ అధికారులతో కలిసి భారీ ఆపరేషన్ నిర్వహించారు. పోలీసుల కృషి ఫలించి 12 మంది నేరగాళ్లు పట్టుబడగా వీరి వద్ద ఐదు 41 లక్షల రూపాయలకు పైగా నగదు, నాలుగున్నర కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే నగలు పట్టుబడ్డాయి. మరో ముగ్గురు నేరగాళ్లు పట్టుబడాల్సి వుంది. ఈ నేరగాళ్ల బృందంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములతో పాటు వారి భార్యలు, కుమారులు, అల్లుళ్ళు, కమార్తెలు వుండడం వి శేషం. రాంగోపాల్ పేట్ ఉదంతం ఇలా వుంటే అంతకు ముందు శివార్లలోని షేక్‌పేట్‌తో పాటు మరో ఐదు చోట్ల నేపాల్‌కు చెందిన కొందరు ఇళ్లలో పని మనుషులుగా చేరి అదను చూసి దోపిడీలకు పాల్పడిన ఉదంతాలు వున్నాయి. ఇందులో రెండు ఘటనల్లో వీరు ఇంట్లోని వృద్దులకు మత్తు మందు కలిపిన టీ ఇచ్చి వారు స్పృహలో లేని సమయంలో ఇంట్లో దోపిడికి పాల్పడడం గమనార్హం. ఒక్క హైదరాబాద్ నగరమే కాకుండా బెంగళూరు, చెన్నై నగరాలలోనూ నేపాల్‌కు చెందిన కొందరు ఇళ్లలో పని మనుషులుగా చేరి అదను చూసి దోపిడీలకు పాల్పడిన ఉదంతాలు వెలుగు చూశాయి. కొన్ని ఘటనల్లో నేపాల్‌కు పారిపోయిన దుండగుల్లో అనేక మంది ఇప్పటికీ పట్టుబడలేదు. దోపిడి సొత్తు ఆచూకీ కూడా లేదు. ఇక్కడ నేరాలకు పాల్పడి నేపాల్‌కు పారిపోయిన నే పాల్‌కు చెందిన వారు తిరిగి పట్టుబడడం అంత సులభం కాదు. దోపిడి సొత్తుపై ఆశలు వదులు కోవాలసిందే. ఈ తరహా నేరాలు తరచూ వెలుగు చూస్తుండడంతో నేపాల్‌కు చెందిన వారిపై ఆయా నగరాలకు చెందిన వారికి నమ్మకం సడలుతుంది. ఇంతకు ముందు నైజీరియన్లతో పాటు ఆఫ్రికా దేశాలకు చెందిన వారి విషయంలో ఆయా ప్రాంతాల వారు కాస్త భయపడేవారు. ఇప్పుడు ఈ జాబితాలో నేపాల్ వాసులు కూడా చేరిపోయారని పోలీసులు చెబుతున్నారు.

**ఇంట్లో పనిమనుషులుగా పెట్టుకునే విషయంలో పోలీసుల సూచనలను పాటించాలి**

ఇదిలావుండగా ఇంట్లో పనిమనుషులుగా నియమించుకునే వారితో పాటు అపార్ట్‌మెంట్లు, ఫ్యాక్టరీలలో సెక్యూరిటీ గార్డులుగా వచ్చే వారి విషయంలో ఆయా ప్రాంతా ల పోలీసుల సూచనలను పాటించడం వల్ల చాలా వరకు నేరాలను నివారించే వీలుందని చెప్పాలి. పని మనుషలను నియమించుకునే సందర్భాలో వారు ఎక్కడి వారు ...? ఇంతకు ముందు ఎక్కడ పనిచేశారు...? వారిపై ఏమైనా కేసులున్నాయా...? వారి వద్ద వున్న ఆధార్ సహా ఇతర గుర్తింపు కార్డులు సరైనవేనా...? అని ఒకటికి పదిసార్లు పరిశీలించుకోవాల్సి వుంది. పనిమనుషుల నియామకం గురించి సమీపంలోని పోలీసులకు సమాచారం అందించి వారి ఫోటోలను పోలీసులకు ముందుగానే అందించాలి. వారి స్వస్థలం ఎక్కడ వుంది...? వారి కుటుంబీకులు ఎవరు...? వారి వివరాలు ఏమిటీ...? అనేది కూడా పోలీసులకు తెలపాలి. పనిమనుషులను సా ధ్యమైనంత వరకు ఏజెన్సీల నుంచి నియమించుకోవడం మంచిది. పనిమనుషులు లేదా గార్డులుగా ఎంపిక చేసే వారి పూర్తి వివరాలు ముందుగానే తెలుసుకోవాలి. వా రి పనితనంపై నిరంతరం నిఘా వుంచాలి. వారి కోసం ఎవరు వచ్చినా ఆరా తీయాలి. అనుమానిత కదలికలు వుంటే నిలదీయాలి, పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలి. ఏజెన్సీలు కాకుండా నేరుగా వచ్చే వారి గురించి మరింత ఆరా తీయాలి. వీరి తరపున ఎవరైనా హామీ ఇస్తే కానీ పనిమనుషులుగా లేదా గార్డులుగా చేర్చుకో రాదు. ఈ నిబంధన నేపాల్‌కు చెందిన వారి విషయంలో కూడా అమలు చేయాలని పోలీసులు చెబుతున్నారు.

## ఎఫ్‌సిఐ బియ్యం తీసుకోకపోవడం ఇబ్బందికరం

- మిల్లింగ్ ఇండస్ట్రీ సమస్యలపై ఎఫ్‌సిఐతో చర్చిస్తాం
- రైతుల పంట సేకరణ కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత
- మంత్రి గంగుల కమలాకర్



**హైదరాబాద్, జులై 19, ప్రభాత వార్త:** రైసు మిల్లర్లు పంపించిన బియ్యాన్ని నిరాకరిస్తూ ఎఫ్‌సిఐ ఘర్షణాత్మ కమైన వైఖరి అవలంబిస్తుందని సరైన స్టోరేజీ కల్పించకుండా, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీ నాఫెడ్ పంపించిన పోర్టిఫైడ్ రైస్ కెర్నల్ నాణ్యత సరిగా లేవంటూ ఎఫ్‌సిఐ బియ్యాన్ని తీసుకోవడానికి నిరాకరించడంతో రైస్ మిల్లింగ్ ఇండస్ట్రీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని, ఈ పరిస్థితులు ఇలాగా కొనసాగితే సిఎంఆర్ నుంచి పూర్తిగా తప్పుకోవాల్సి పరిస్థితి ఏర్పడుతోదంటూ మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తాజా పరిస్థితులన నేపథ్యంలో మంత్రి గంగుల కమలాకర్, కమిషనర్ అనిల్‌కుమార్ సచివాలయంలో సమీక్షా సమావేశంలో నిర్వహించారు.

ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో ఎఫ్‌సిఐ గోదాములు నిండిపోయాయని పక్కనే ఉన్న జగ్గయ్యపేట తదితర ప్రాంతాల్లో స్టోరేజీ అందుబాటులో ఉన్నా ఎఫ్‌సిఐ తీసుకోకపోవడం వల్ల బియ్యాన్ని సకాలంలో సిఎంఆర్ చేయకపోతున్నామన్నారు. ఇంచుమించు రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్‌సిఐ గోదాముల్లో ఖాళీలు లేక బియ్యాన్ని అందించలేకపోతున్నామన్నారు. ఈ పరిస్థితులకు తోడు ఎఫ్‌సిఐ చేసిన పోర్టిఫైడ్ రైస్ కెర్నల్‌తో కలిసిన ఎఫ్ఆర్‌కె రైస్ క్వాలిటీ సరిగా లేదంటూ దాదాపు 294 మిల్లర్లను బ్లాక్ లిస్టులో పెట్టడంతో సమస్య తీవ్రమౌతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా గత వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించిన కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు రైస్ మిల్లుల ద్ద పేరుకుపోయాయని, మొత్తం కోటి పదమూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్ చేయాల్సి ఉండగా, అందులోన గత వానాకాలంలో తడిసిన ధాన్యంతో పాటు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ధాన్యం తీవ్రంగా పాడవుతుందని, సిఎంఆర్ విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ప్రభుత్వానికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధిగా కృషిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని విధంగా మద్దతు ధరతో ధాన్యం కొనుగోలుచేపట్టారన్నారు. రాజ్యాంగ ప్రకారం దేశంలో రైతులు పండించిన పంటనుకొనుగోలుచేయాల్సిన బాధ్యత నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవద్దని సూచించారు. తక్షణమే ఎఫ్‌సిఐ స్టోరేజీని కల్పిస్తే నెలకు పదిక్షల మెట్రిక్ టన్నులను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ సీజన్ పంటను ఆదే సీజనల్‌లో మిల్లింగ్ చేసే విధంగా చర్యలు తీసుకెళ్లాలన్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. వేల ప్రక్రియను కేంద్ర అనుమతించాల్సి ఉన్న నేపథ్యంలో మిల్లింగ్ ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మిల్లర్ల సంఘం అధ్యక్షులు గంపా నాగేందర్, జనరల్ సెక్రటరీ వి.మోహన్‌రెడ్డి, సుధాకర్‌రావు, చంద్రపాల్‌తో పాటు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## 8 మంది నాన్ క్యాడర్ ఎస్పీల బదిలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 19:** తెలంగాణలో పనిచేస్తున్న ఎనిమిది మంది నాన్ కేడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ హోమ్ సెక్రటరీ రవి గుప్తా బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీగా పనిచేస్తున్న కరుణాకర్‌ను భూపాలపల్లి ఎస్పీగా, ఎస్పీగా పనిచేస్తున్న సురేందర్‌రెడ్డిని హైదరాబాద్ కమాండ్ కంట్రోల్‌కు, వెయిటింగ్‌లో ఉన్న పుష్పను కమాండ్ కంట్రోల్‌కు, మేడ్చల్ డీసీపీగా పనిచేస్తున్న సందీప్‌ను మాదాపూర్ డీసీపీగా బదిలీ చేశారు. మాదాపూర్ డీసీపీగా పనిచేస్తున్న శిల్పవల్లిని హైదరాబాద్ ఆడ్మిన్ డీసీపీగా, సైబరాబాద్ వివోడబ్ల్యూ డీసీపీగా పనిచేస్తున్న కవితను ఉమెన్స్ సేఫ్టీ డీసీపీగా, రాచకొండ ట్రాఫిక్ టు డీసీపీగా పనిచేస్తున్న ధనరాజు శ్రీనివాస్ ట్రాఫిక్-3 డిసిపిగా, వెయిటింగ్‌లో ఉన్న ప్రసన్నరాణిని ఎసీబీ జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 31 నుంచి పిజి ఇసెట్ కౌన్సెలింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 19:** ఎంఈ, ఎంటెక్, ఎం.ఆర్క్, ఎం.ఫార్మ్, ఫార్మ్ డి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిఎస్ పీజీఈసెట్ కౌన్సెలింగ్ ఈనెల 31 నుంచి నిర్వహించనున్నారు. మాసాబ్ ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.ఆర్.లింబాద్రి, వైస్ చైర్మన్లు వి.వెంకట రమణ, ఎస్.కె.మహమూద్, కార్యదర్శి డాక్టర్ ఎన్. శ్రీనివాస్‌రావు, కన్వీనర్ పి.రమేశ్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌనెల్సింగ్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈనెల 28న కౌన్సిలింగ్ షెడ్యూల్‌ను నోటిఫికేషన్ వెలువడగా, 31 నుంచి మొదటి విడత కౌన్సిలింగ్‌కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆగస్టు 21వ తేదీ నుంచి 23 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించారు. అదే నెల 26న మొదటి విడత సీట్లను కేటాయించనున్నట్లు అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 4 నుంచి రెండో విడత కౌన్సిలింగ్ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 16న రెండో విడత సీట్ల కేటాయింపు, 19 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

## బిసిలపై వ్యక్తిగత దూషణలకు దిగితే తాటతీస్తాం

### కాంగ్రెస్ నేతలకు బిసి మంత్రుల వార్నింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 19:** బీసీ ప్రజాప్రతినిధులను, నాయకులను కించపరిచే విధంగా విమర్శలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, గంగుల కమలాకర్ శాసనమండలి చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌లు హెచ్చరించారు. బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని తన కార్యాలయంలో బిఆర్ఎస్‌కు చెందిన పలువురు బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు సమావేశమయ్యారు.

## విస్తృత వర్షాలతో అన్నదాత బిజీబిజీ

- నాట్లు, విత్తుల్లో నిమగ్నం
- జీవం పోసుకున్న పంటలు
- జోరందుకున్న వానాకాలం సాగు

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడనం మరోవైపు నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అన్నదాతలు సాగు బాట పట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్, ఆదిలాబాద్, మహబూబాబాద్, హన్మకొండ, ములుగు, మహబూబ్‌నగర్, నిర్మల్, భూపాలపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్ తదితర జిల్లాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. నేల తడిసి విత్తనాలు వేసేందుకు అనువైన పరిస్థితులు నెలకొన్నాయి. దుక్కులు దున్నడం, భూమి చదును చేయడం, చెలకల్లో చెత్త చెదారం తొలగించడం వంటి పనులు చేసి సాగుకు సిద్ధంగా చేసుకునన రైతులు ఇప్పుడు నాట్లు వేయడం, విత్తులు నాటడం వంటి పనుల్లో బిజీగా ఉన్నారు. ఇప్పటి వరకూ ఎదురు చూసిన రైతులు ప్రస్తుతం భారీగా కురుస్తున్నన వర్షాలతో విత్తనాల కొనుగోళ్లు, విత్తడం వంటి సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాల రాక జాప్యం కావడంతో ఇప్పటి వేసి చూసిన పలువురు అన్నదాతలు త్వరితగతిన విత్తనాలు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. పలు జిల్లాల్లో వరి, పత్తి, సోయా, కంది తదితర విత్తనాలను వేస్తున్నారు. మరోపక్క ఆలస్యంగా వచ్చిన వర్షాలు ముఖ్యంగా పత్తి సాగుకు ప్రాణం పోశాయి. ఏటా జూలై 15వ తేదీ వరకూ పత్తి విత్తనాలు విత్తేందుకు సమయం ఉంటుంది. అయితే ఈ సమయంలో వర్షాలు రాక ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా అప్పుడప్పుడూ అడపాదడపా కురిసిన వర్షాలకు పలువురు రైతులు పత్తిని సాగు చేశారు. ఈవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 33 లక్షల ఎకరాల్లో పత్తి విత్తనాలు నాటినట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అయితే వర్షాలు జాప్యం కావడంతో నాటిన చేలు సగం ఎండిపోయాయి. కొన్ని మొలకెత్తినా ఎదుగుదల లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు వీటికి ప్రాణం పోశాయి. ఈ ఏడాది తెలంగాణలో దాదాపు 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా. పత్తి సాగులో రాష్ట్రంలోనే వరంగల్ అగ్రస్థానంలో ఉండగా, నల్లగొండ, కరీంనగర్ తదితర జిల్లాల్లో అత్యధికంగా సాగు చేస్తున్నారు. అలాగే సూర్యాపేట్, వికారాబాద్ తదితర జల్లాల్లో పెద్ద ఎత్తున కంది, నిజామాబాద్ జిల్లాలో సోయాబిన్ విత్తనాలను రైతులు విత్తారు. కాగా తెలంగాణలో ఈ వానాకాలంలో 1 కోటి 40 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా కలిగి ఉంది. ఇందులో అత్యధికంగా 60 లక్షల ఎకరాల్లో వరి, రెండో అతి పెద్ద పంటగా 55 లక్షల ఎకరాల్లో పత్తిని పండించనున్నారు. మిగిలిన విస్తీర్ణంలో మొక్కజొన్న 8 లక్షల ఎకరాలు, కంది 8 లక్షల ఎకరాలు, సోయాబీన్ 5 లక్షల ఎకరాలు, పెసర లక్ష ఎకరాలు, మినుములు 50 వేల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ ప్రతిపాదించింది. ఈ నేపధ్యంలో మరో వారం రోజుల పాటు వర్షాలు ఇలాగే కురిస్తే పత్తి, కందితో పాటు, వివిధ పంటల సాగు కూడా మూమ్మరం కానుంది వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

## ఆశాజనకంగా వ్యవసాయం: మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆలస్యంగా కురుస్తున్న వర్షాలతో వ్యవసాయం ఆశాజనకంగా ఉందని ఆ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో వర్షపాతం సాధారణ స్థాయికి చేరుకుందని చెప్పారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. అలాగే వరి నాట్లు జోరందుకున్నట్లు చెప్పారు. సచివాలయంలో బుధవారం వ్యవసాయంపై సమావేశం జరిగినట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. క్షేత్రస్థాయిలో అధికారులు రైతులకు ముఖ్యంగా స్వల్పకాలిక పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు. కంది, పత్తిని మరో వారం రోజులు, మొక్కజొన్నను ఈ నెలాఖరు వరకూ విత్తుకోవచ్చని చెప్పారు.

## తీస్తా సెతల్వాద్‌కు సుప్రీం బెయిల్

**న్యూఢిల్లీ, జులై 19:** గుజరాత్‌లో పాతికేళ్లక్రితంచోటుచేసుకున్న మత ఘర్షణల తదనంతర పరిణామాల్లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు సుప్రీంకోర్టులోభారీ ఊరట లభించింది. ఆమెకు గతంలో మధ్యంతర బెయిల్ ఇచ్చి ఆ తర్వాత లొంగి పోవాలని గుజరాత్‌హైకోర్టు జారీచేసిన ఆదేశాలను సుప్రీంకోర్టు రద్దుచేసి తీస్తా సెతల్వాద్‌కు సాధారణ బెయిల్‌ను మంజూరు చేస్తున్నట్లు సుప్రీం బెంచ్ వెల్లడించింది.



గుజరాత్ అల్లర్లకు సంబంధించిన కేసుల్లోకల్పిత సాక్ష్యాలను తయారుచేసారన్న ఆరోపణలపై దర్యాప్తుజరుగుతున్న సమయంలో రెగ్యులర్ బెయిల్‌కోసం ఆమెపెట్టుకున్నఅ భ్యర్థనను గుజరాత్ హైకోర్టు గతంలో తోసిపుచ్చింది. అయితే ఈ ఆదేశాలను సుప్రీం బెంచ్ న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, ఎఎస్‌బోపన్న, దీపాంకర్ దత్తా ధర్మాసనం కొట్టేసింది. తమ పరిశీలనలో సెతల్వాద్‌పై ఛార్జిషీటు దాఖలుచేసారని కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరం లేదని సుప్రీం వెల్లడించింది. ప్రస్తుతం కొనసాగుతున్న కేసులో సాక్షులను ప్రభావితంచేయవద్దనిసెతల్వాద్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు విచారణ సందర్భంగా జస్టిస్ బిఆర్ గవాయి, సెతల్వాద్‌అరెస్టు ఉద్దేశ్యాలు, సమయాలను గుజరాత్‌పోలీసులను ప్రశ్నించారు. 2022 వరకూ ఏంచేస్తున్నారని అడిగారు. జూన్ 24, 25 నుంచి దర్యాప్తు ఏమయిందని ప్రశ్నించారు. ఆమె అరెస్టుచేసేంత దారుణమైన పనిచేసిందని మీరు ఎలా నిర్ణయానికి వచ్చారని కూడా నిలదీసారు. అధికారుల వాదనలను ఆమోదిస్తే సాక్ష్యాధారాల నిర్వచన చట్టం మారిపోతుందని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు.

## విస్తృతంగా సేంద్రీయ ఎరువులు

### ఇండియన్ బయోగ్యాస్ అసోసియేషన్

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** సేంద్రీయ ఎరువులను విస్తృతంగా పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఇండియన్ బయోగ్యాస్ అసోసియేషన్ (ఐబిఎ) తెలిపింది. ఇందుకు అనుగుణంగా సేంద్రీయ ఎరువుల ఉత్పత్తిని పెంచేందుకు ఇప్పటికే కేంద్రం 1,51 కోట్ల రూపాయల విలువైన మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొంది. ఈ మేరకు అసోసియేషన్ ఒక ప్రకటనలో ఈ మార్కెట్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ పథకం వల్ల బయో ఫెర్టిలైజర్ల ఉత్పత్తి సంవత్సరానికి 9.6 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరుగుతుందని తెలిపింది. రసాయనిక ఎరువుల దిగుమతి 96 లక్షల టన్నులు తగ్గుతుందని వెల్లడించింది. ఈ విధంగా రసాయనిక ఎరువుల దిగుమతి తగ్గడం వల్ల 11 వేల కోట్ల రూపాయల మేర ప్రయోజనాలు కలుగుతాయని తెలియచేసింది. బయో ఫెర్టిలైజర్లను వినియోగించడం వల్ల పంటల దిగుబడి 10 నుండి 25 శాతం పెరురుగుతుందని స్పష్టం చేసింది.

## బిజెపి కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### రాజాసింగ్‌తో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ భేటీ

**హైదరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** బిజెపి కార్యకర్తలపై బిఆర్ఎస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే రాజాసింగ్‌తో భేటీ అయ్యారు. గోషామహల్ బిజెపి నేతలతో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర అసహనంతో అధికార పార్టీ బిజెపి కార్యకర్తలపై దాడులు చేయిస్తుందని ఆరోపించారు. వీటిని కేంద్ర ప్రభుత్వం గమనిస్తుందన్నారు. జాతీయ రాజకీయాల్లోనూ సిఎం కెసిఆర్ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారిందన్నారు. ఎటుగాని పరిస్థితులను ఎదుర్కొంటు న్నారన్నారు. కార్పోరేటర్ శశికలపై



అనేక సెక్షన్‌ల కింద కేసులు నమోదుచేశారన్నారు. గజ్వేల్‌లో అకారణంగా దాడి చేసి కొట్టారన్నారు. కేసులు పెట్టారన్నారు. 14 రోజులు జైల్లో పెట్టారన్నారు. బెయిల్‌పై వచ్చిన వచ్చారన్నారు. మీర్‌పేట్‌లో ఓ యువకుడిని కత్తితో పొడిచి చంపారన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో భేటి అయ్యారు. రాజసింగ్ సస్పెన్షన్ వ్యవహారం పార్టీ అధిష్టానం పరిధిలో ఉందన్నారు. రాజసింగ్‌పైవేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేసేలా పార్టీ పెద్దలతో మాట్లాడతానన్నారు.

# 'లియో' మూవీతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పంపిణీ రంగంలోకి



ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యమైన ఆసక్తికరమైన చిత్రాలను నిర్మిస్తూ దూసుకుపోతోంది.. పాన్ఇండియా స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇతర భాషలకు చెందిన వివిధ అగ్ర నటులతో కూడ చేతులు కలుపుతున్నారు.కాగా ధనుష్ సార్ మూవీతో తమిళచిత్ర రంగంలోకి ప్రవేశించారు.. ఇపుడు దళపతి విజయ్ నటిస్తున్న తాజా చిత్రం లియోలో భాగస్వాములు కాబోతున్నారు. ఈచిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, మిస్కిన్ వంటి ప్రముఖ దర్శకులు కూడ నటిస్తున్నారు. మన్సూర్ ఆలీఖాన్ , ప్రియా ఆనంద్, మాథ్యూ థామస్, జాఫర్ సాధిక్, మడోన్నా సెబాస్టియన్,అనురాగ్ కశ్యప్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా వచ్చే ఏడాది అక్టోబర్ 19న విడుదల కానుంది.. లియో చిత్రంతో తెలుగు రాష్ట్రాల్లో పంపిణీ రంగంలోకి అడుగుపెట్టాలని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్ణయించుకుంది. ఇలాంటి సంచలన సినిమాతో పంపిణీలోకి అడుగు పెట్టటం సంతోషంగా ఉందని , దళపతి విజయ్ నటిస్తున్న ఈచిత్రాన్ని ఆయన మార్కెట్, పాపులారిటీని దృష్టిలో పెట్టుకుని తెలుగులో ఆయన చిత్రాలకు మునుపెన్నడూ లేనివిధంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నామని సితార సంస్థ పేర్కొంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## 'ఉస్తాద్' నుంచి 'చుక్కల్లోంచి' లిరికల్ సాంగ్ రిలీజ్

వైవిధ్యమైన కథాంశాలు ఉన్న సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు పొందిన యంగ్ హీరో శ్రీసింహా కోడూరి . హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. ఆగస్టు 12న విడుదల కానుంది. వారాహి చలనచిత్రం.



క్రిష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రాని ఫణిదీప్ దర్శకత్వంలో రజినీ కొర్రపాటి,రాకేష్‌రెడ్డి గడ్డం, హేమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు. ఈమూవీ అనౌన్స్‌మెంట్ నుంచి అందరి అటెన్షన్‌ను సంపాదించుకుంది. రీసెంట్‌గా విడుదలైన టీజర్ ఆకట్టు కుంది.. తాజాగా ఈసినిమా నుంచి చుక్కల్లోంచి.. అనే లిరికల్ సాంగ్‌ను యూనిట్ విడుదల చేసింది. హీరోయిన్ బస్సులో స్నేహితులతో కలిసి ప్రయాణిస్తుంటుంది.. ఆ బస్సు అనుకోకుండా ఆగిపోతుంది.. దీంతో హీరో ఉన్న టెంపో వ్యాన్‌లో ఎక్కుతుంది.. అపుడు హీరోయిన్‌పై ఉన్న ప్రేమను ఊహించుకుంటూ పాడే పాటే ఇది.. సాంగ్ చాలా కూల్‌గా వినసొంపుగాసాగింది.. ఈచిత్రంలో బలగం ఫేం కళ్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు..

## 'బేబి' మూవీ నా మనసుకు నచ్చింది

మాస్ మూవీ మేకర్‌న బ్యానర్‌పై ఎస్‌కెఎన్ నిర్మించిన చిత్రం బేబి.. ఈచిత్రానికి సాయిరాజేష్ దర్శకత్వం వహించారు ఈసినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈనెల తాజాగా ఈనెల 14న విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందకుంది..దీంతో దర్శకుడు సాయి రాజేష్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. సేలం జిల్లాలో ఓ అమ్మాయి, ఇద్దరబ్బాయిలతో ఉన్న ఫొటోలు చక్కర్లు కొట్టాయి.. ఆ ఇద్దరబ్బా యిలు కలిసి అమ్మా యి మీద క్రూరంగా దాడిచేసిన ఫొటోలు కన్పించాయి.. అసలు ఆ అమ్మాయికి ఏం జరిగి ఉంటుందని ఆమె పాయింట్ ఆఫ్ వ్యూలో ఆలోచించటం మొదలు పెట్టనపుడు బేబి కథ పుట్టింది.. కానీ క్లైమాక్స్ అలా ఉంచకూడదని, సమాజం మీద దుష్ప్రభావం చూపిస్తుందని అను కున్నాను.. ఆనంద్ దేవరకొండ ఫాదర్ నాకు ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్.. ఆనంద్ టెన్త్‌క్లాస్ ఫొటోను అందులో చూశా ను.. అలా ఆనంద్‌ను ఫిక్స్ అయ్యాను. అప్ప టి ఇంకా మిడిల్‌క్లాస్ మెలొడీస్ సిని మా రాలేదు.. తెలుగమ్మాయి కావాలని హీరోయిన్ విషయంలో ఫిక్స్ అయ్యాను.. ఒక వైష్ణవిని ఓ మేనేజర్ ద్వారా కలిశాను. వైష్ణవి, వాళ్ల పేరెంట్స్‌ను ఒప్పించాను. కలర్ ఫొటో సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది. ఆచిత్రానికి స్టోరీ ఇచ్చింది నేనే.. సినిమాను నిర్మించింది నేనే..కానీ దర్శకుడిని, హీరోకు పేరు ఎక్కువగా వచ్చింది.. కానీ నేను ఇలాంటి ప్రేమకథ తీయగలనా? లేదా? అని జనాల్లో ఆ అనుమానం ఉండేది.. బేబి సినిమాకు స్క్రిప్టు లేదు. .రేపు సీన్ అంటే..ఈ రోజు రాసుకునేవాడిని.. రాత్రి డ్రాఫ్ట్ రాసి టీంకు పంపించేవాడిని.. ఉదయం వరకు ప్రాపర్టీస్ వచ్చేవి.. లోకేషన్లను దగ్గర దగ్గరగా ఉండటంతో తాపీగా సీన్లు తీశాను.. బేబి సినిమా నా మనసుకు నచ్చింది.. నా నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు సేఫ్ అవుతారని నమ్మకం ఉంది..నేను మంచి ఉద్దేశ్యం తోనే సినిమాను తీశాను.. కానీ జనాలు ఎక్కడైతే రియాక్ట్ కాకూడదో అక్కడ రియాక్ట్ అవుతు న్నారు.. నా సినిమా అప్పలరాజుగా మారిపోయింది.. తొలిప్రేమకు మరణం లేదు. మనసు పొరల్లో శాశ్వతంగా సమాధి చేయడి ఉంటుంది అని చెప్పాలని అను కున్నా.. అందుకే చివరి షాట్ అలా పెట్టాను. హీరోహీరోయిన్ల తొలిప్రేమను తలచుకుని బాధపడే షాట్లు పెట్టాను.



## 'పేక మేడలు' ఫస్ట్‌లుక్ రిలీజ్



బాహుబలి చిత్రంలో సేతుపతిగా నటించి మెప్పించిన యువ నటుడు రాకేష్ వర్రే తన స్వీయ దర్శక త్వంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ పతాకంపై హీరోగా చేసిన చిత్రం 'ఎవ్వరికీ చెప్పొద్దు'.. 2019 దసరా కి థియేటర్లలో సందడి చేసింది.. ఇపుడు అదే క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రాకేష్ వర్రే కొత్త టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ పేకమేడలు అనే చిత్రాన్ని నిర్మించి విడుదలకు సిద్ధం చేస్తున్నారు.. ఈ చిత్రం ద్వారా నా పేరు శివ, అందగారం.. వంటి హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్, నూతన నటి అనూష కృష్ణలను తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. నీలగిరి మామిళ్ల అనే నూతన దర్శకుడు తెలుగు సినిమా పరిశ్రమకి పరిచయం అవుతున్నారు.




# 'ప్రాజెక్టు కె' నుంచి ప్రభాస్ మైండ్ బ్లోయింగ్ లుక్

సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ప్రాజెక్టు కె' కోసం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకుంది వైజయంతీ మూవీస్.. ఈచిత్ర భారీ తారాగణంలో కమల్ హాసన్ చేరికతో సంచలన సృష్టించింది. తర్వాత శాన్ డియాగో కామిక్, కాన్‌లో పాల్గొనే మొదటి భారతీయ చిత్రంగా నిలిచింది.. తాజాగా విడుదలైన దీపికాపడుకొనే ఇంటెన్స్ ఫస్ట్‌లుక్ అందరినీ సర్‌ప్రైజ్ చేసింది.. తాజాగా ఈచిత్రం నుంచి ప్రభాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఇది గొప్ప సినిమాటిక్ అనుభూతిని కల్గిస్తోంది.. సెపియా బోన్డ్ క్యాప్టివేటింగ్ ఇమేజ్‌లో ప్రభాస్ పవర్ ఫుల్ లుక్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది.. అద్భుతంగా రూపొందించిన ఫస్ట్‌లుక్ విజువల్ ఈచిత్రం ఎక్స్ టార్డినరీ నిర్మాణ విలువలకు నిదర్శనంగా నిలుస్తోంది.. ఇప్పటికే ఫస్ట్‌లుక్ సోషల్‌మీడియాలో, ప్రపంచ వ్యాప్తంగా సినీ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది.ఈచిత్రం శాన్ డియాగో కామిక్–కాన్‌లోని ప్రతిష్టాత్మకమైన హెచ్ హాల్‌లో లాంచ్ అవ్వటానికి సిద్ధంఅ ఉంది.. ఈ మహత్తరమైన ఈవెంట్‌లో క్రియేటర్లు సినిమా టైటిల్, టీజర్‌ను రివీల్ చేసే మరపురాని ప్రయాణం కోసం అబిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు..




## 'నాతో నేను' ప్రీరిలీజ్ ఈవెంట్




సాయికుమార్, ఆదిత్యా ఓం, ఐశ్వర్య, రాజీవ్ కనకాల, శ్రీనివాస్ సాయి, దీపాలి రాజ్‌పుత్ కీలకపాత్రల్లో నటించిన చిత్రం నాతో నేను.. శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాం త్ టంగుటూరి నిర్మించారు. ఈనెల 21న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. సాయికుమార్ మాట్లాడుతూ, నాన్న అమ్మ ఇచ్చిన స్వరం, సంస్కారంతో నేనీ స్థాయిలో ఉన్నానని అన్నారు. చక్కని కథలతో వైవిధ్య మైన పాత్రలతో నటుడిగా నిలబడ్డాను అని అన్నారు. తాజాగా నటించిన నాతో నేను కూడ మంచి కథ అన్నారు. మనసును కదిలించే కథతోసినిమా రూపొందించారని అన్నారు. పాటలు, మాటలు అన్ని చక్కగా ఉంటాయన్నారు. నిర్మాత తన శక్తి దాటి ఖర్చు పెట్టారన్నారు. మంచి కథ, మంచి టీంతో ఇంతవరకూ రాగలిగామని అన్నారు. కార్యక్రమలో శ్రీనివాస్ సాయి, శాంతికుమార్ తదితరులు మాట్లాడారు. నిర్మాత మాట్లాడుతూ, చిన్న సినిమాగా మొదలుపెట్టామని, చక్కని కథకు అన్నీ సమపాళ్లతో కుదరటంతో మా వరకూ పెద్ద సినిమాగా నిలిచిందన్నారు. కరోనా వల్ల కాస్త డిలే అయ్యిందని మంచి సమయంలో విడుదల చేస్తున్నామని అన్నారు.

## 'మిథునం' రచయిత రమణ కన్నుమూత



ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం, లక్ష్మీప్రధాన పాత్రల్లో తనికెళ్ల భరణి దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మిథునం' సినిమాకు కథను అందించిన రమణ అనారోగ్యంతో కన్ను మూశారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో బుధవారం తెల్లవారు జామున మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. .బాపు, రమణతో కలిసి సుదీర్ఘకాలంగా పనిచేసి పేరడి రచనలకు ప్రసిద్ధిగాంచిన రమణ ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుజిల్లా వేమూరు మండలం అగ్రహారంలో జన్మించారు.. బాపట్ల ఆర్ట్స్ కళాశాలలో పియుసి పూర్తిచేసిన ఆయన పలు పత్రికల్లో శీర్షికల రాయటం ద్వారా రచయితగా మంచిపేరు తెచ్చుకున్నారు. 'నవ్య' వారపత్రికకలకు సుదీర్ఘకాలం ఎడిటర్‌గా పనిచేశారు.. బాపు, రమణలు చేసిన పలు ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావటంతోపాటు ఇంకా పలు సినిమాలు, ఇతర కథల్లో తనవంతు భాగస్వామ్యంగా ఉన్నారు. మిథునం వంటి ఒక అద్భుతమైన కథను అందించిన రమణ మృతి అందరినీ కలచివేసింది.. ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.పలువురు సోషల్‌మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు.

**పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కలయికలో పి.సముద్రఖని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం బ్రో... పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈసినిమాకు వివేక్ కూచిభొట్ల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 28న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మీడియాతో మాట్లాడారు.**



## వంద సినిమాలు నిర్మించాలనేది మా లక్ష్యం..

**'బ్రో' ప్రయాణం ఎలా మొదలైంది?**

మేం ఒక మంచి ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్న సమయంలో త్రివిక్రమ్‌గారు ఈచిత్రాన్ని తమిళంలో చూసి తెలుగులో చేస్తే బాగుంటుందని సూచించారు. మా బ్యానంలో రూపొందుతున్న చాలా పెద్ద ప్రాజెక్టులతో ఇదొకటి.. పవన్‌కళ్యాణగారితో సినిమా అంటే ఎవరైనా ప్రతిష్టాత్మకంగానే తీసుకుంటారు

**మాతృకతో పోలిస్తే 'బ్రో' ఎలా ఉండబోతుంది?**

తమిళ చిత్రంతో పోలిస్తే ఇది భారీగా ఉంటుంది.. బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు కమర్షి యల్ ఎలిమెంట్స్ ఉంటాయి.. కథలోని ఆత్మ అలాగే ఉంటుంది. కానీ స్క్రీన్‌ప్లే పరంగా కమర్షి యల్ ఎలిమెంట్స్ పరంగా కొత్తగా ఉంటుంది.. మాతృక చూసిన వారికి కూడ ఈసినిమా కొత్త అనుభూతిని ఇస్తుంది.. సముద్రఖని గారు తమిళంలో సినిమాను చాలా చక్కగా తీశారు.. అయితే ఇక్కడ పవన్‌కళ్యాణ్‌గారి రాకతో సినిమా స్థాయి ఎన్నో రెట్లు పెరిగింది.

**ఇది సందేశాత్మక చిత్రం కదా.. పవన్‌కళ్యాణ్‌గారి ఇమేజ్‌కి సరిపోతుందా?**

ఇది పూర్తి సందేశాత్మక చిత్రంకాదు.. కమర్షియల్ ఎలిమెంట్స్, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న చిత్రం.. అందరూ మెచ్చేలా ఉంటుంది

**మార్క్ పాత్రకు ముందుగా వేరే హీరో పేరు పరిశీలించారా?**

లేదు.. ముందు నుంచి సాయి ధరమ్‌తేజ్ గారినే అనుకున్నాం.

**బడ్జెట్ పరిమితి దాటిందా? టికెట్ రేట్లు పెంచే ఆలోచన ఉందా?**

అనుకున్న బడ్జెట్‌లో మేం సినిమాను పూర్తిచేయగలిగాం.. బిజినెస్ పట్ల కూడ చాలా సంతృప్తిగా ఉన్నాం.. టికెట్ ధరలు పెంచే ఆలోచన లేదు.. టికెట్ ధరలు పెంచాలని మేం రెండు రాష్ట్ర ప్రభుత్వాలనుకోరలేదు.. ఇపుడున్న ధరలతోనే విడుదల చేయాలని అనుకున్నాం.

**ఈసినిమాకి 'బ్రో' అనే టైటిల్ ఎలా వచ్చింది?**

సినిమాలో సాయిధరమ్‌తేజ్‌గారు పవన్‌కళ్యాణ్‌గారిని బ్రో అని పిలుస్తుంటారు. అలా ఈ టైటిల్ పెట్టటం జరిగింది.

**ప్రమోషనల్ సాంగ్‌ను ఎపుడు విడుదల చేస్తున్నారు?**

ముందుగా ట్రైలర్ విడుదల చేయాలి అనుకున్నాం. 21 లేదా 22న విడుదల చేస్తాం.. 25న ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నాం.. ఇలా పక్కా ప్రణాళికతో ప్రమోషన్స్ చేయబోతున్నాం.

**మీరు పనిచేయాలనుకుంటున్న డ్రీమ్ హీరో ఎవరు?**

అందరి హీరోలతో సినిమాలు చేయాలని ఉంది.. ఆ దిశగానే అడుగులు సాగుతున్నాయి.. నా డ్రీం హీరో మాత్రం చిరంజీవిగారు.. చిన్నప్పటి నుంచి నేను ఆయనకు వీరాభిమానిని.. ఆయనతో సినిమా చేయటం నాకు ప్రత్యేకంగా ఉంటుంది.

**మీ భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉన్నాయి?**

వేగంగా వంద సినిమాలు నిర్మించాలనేది మా లక్ష్యం.. బ్రో అనేది మా 25వ సినిమా. త్వరలో 50మార్క్‌ను అందుకుని వంద మార్క్ దిశగా అడుగులు వేస్తాం.. 15–20 చిత్రాలు నిర్మాణ దశలోఉన్నాయి. కొన్ని చర్చల దశలో ఉన్నాయి. అలాగే ఓటిటి సినిమాలు కూడ చేయబోతున్నాం.. బాలీవుడ్‌లోనూ సినిమాలు చేసే ఆలోచనలు ఉన్నాయి. త్వరలో ముంబైలో ఆఫీస్ ఓపెన్ చేయాలని అనుకుంటున్నాం.

## అందుకే ప్రేక్షకులు ఇంత పెద్ద విజయం అందించారు

టాలీవుడ్ తాజా సెన్సేషన్ చిత్రం 'బేబి'. ఈచిత్రానికి సంబంధించి కల్ట్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటనకు నిర్మాతగా ఎస్‌కెఎన్ అభిరుచికి , సాయి రాజేష్ దర్శకత్వంపై ముఖ్యఅతిథులు విజయ్ దేవరకొండ,




అల్లు అరవింద్, నాగబాబు, మైత్రీ మూవీస్ వై.రవిశంకర్ ప్రశంసలు కురిపించారు.. అల్లు అరవింద్ మాట్లాడుతూ, సాయి రాజేష్‌ను చూస్తే ఇంత బాగా ఆలోచించి మూవీ చేస్తాడని అన్పించలేదన్నారు. అందరూ చక్కగా నటించారని అన్నారు. నాగబాబు మాట్లాడుతూ, ఒక రియల్ సక్సెస్ పొందిన సంతోష్ మీ అందరిలో కన్పిస్తోందని తెలిపారు..ప్రముఖ నిర్మాత వై.రవిశంకర్,విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, ఆనంద్ దేవరకొండ, దర్శకుడు సాయి రాజేష్, నిర్మాత బన్నీవాసు, ప్రముఖ దర్శకుడు మారుతి, నిర్మాత ఎస్కేఎన్, విజయ్ దేవరకొండ తదితరులు మాట్లాడారు.

# 'బెదురులంక 2012'



కార్తికేయ గుమ్మకొండ, డీజే టిల్లు ఫేం నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదురులంక 2012. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 3గా రవీంంద్ర బెనర్జీ ముప్పా నేని నిర్మించారు. సి.యువ రాజ్ సమర్ప కులు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆగస్టు 25న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. తాజాగా సినిమాలోని రెండో పాట 'సొల్లుడా. శివ'ను విడుదల చేశారు.. చిత్ర నిర్మాత బన్నీ మాట్లాడుతూ, మణిశర్మగారు అద్భుతమైన సంగీతం అందించా రన్నారు. ఇప్పటికే విడుదలైన పాటకు మంచి స్పందన వచ్చిందన్నారు. ఇపుడీ పాటకు కూడ అద్భుతమైన స్పందన లభిస్తోందని తెలిపారు. అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్నారు. కొత్త కంటెంట్, బ్యూటిఫుల్ విజువల్స్, మంచి పాటలతో మేం బెదురులంక 2012 ను తీశామననఆనరు. గోదావరి నేపథ్యంలో ఇప్పటి వరకు వచ్చిన రూరల్ డ్రామాలకు చాలా భిన్నంగా ఉంటుందన్నారు. గోదావరి బేస్డ్ రూరల్ డ్రామా అంటే బెదురులంక 2012 ఒక బెంచ్ మార్క్ సెట్ చేస్తుందన్నారు. ఆగస్టు 25న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్ తదితరులు మాట్లాడారు.. ఈచిత్రంలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటో రామ్‌ప్రసాద్, గోపరాజు రమణ, ఎల్బీశ్రీరామ్, సత్య, సురభి ప్రభావతి, కిట్టయ్య, అనితానాథ్, దివ్య నార్ని తదితరులు నటిస్తున్నారు.

# ఆడపిల్లల్లో ధైర్యం, తెగువ నూరిపోస్తూ..



**ఒక్క క్షణతం గడిస్తే.. ఆమె మెడకు ఉరిపడేదే! కానీ ఆ ఒక్క క్షణంలోనే తన జీవితం మలుపు తిరిగింది. అత్తింటి వేధింపులు తట్టుకోలేక చనిపోదామయనుకున్న సవితా ప్రధాన్ ఇద్దరు పిల్లలతో ఒంటరి పోరాటం చేసింది. ఐఎఎస్ సాధించి.. హిమ్మత్‌వాలీ లడ్కియా పేరుతో నేటితరం ఆడపిల్లల్లో ధైర్యాన్నీ, స్థైర్యాన్నీ నూరిపోస్తోందిలా..**

తెలివైన ఐఎఎస్ అధికారిగా గుర్తింపు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, చంబల్‌కు అర్బన్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ హోదా. ఇది ప్రస్తుతం.. ఆకలికి తట్టుకోలేక లోదుస్తుల్లో రొట్టెలు దాచుకుని బాత్‌రూమ్‌లో గుట్టుగా తిన్న చేదు గతం మరోవైపు. మధ్యప్రదేశ్‌లోని మండీ గ్రామం మాది. ఆదివాసి కుటుంబం. అమ్మానాన్నలకు మేం ఏడుగురం నేను మూడో సంతానం. బిడి ఆకులు ఏరుతూ, కూలీ చేసుకుంటూ పొట్ట పోషించుకునేవాళ్లం. చదివించాలని లేకపోయినా నాకొచ్చే రూ.75 స్కాలర్‌షిప్ డబ్బులు. ఒక పూట జావ, జత యూనిఫాం కోసం పాఠశాలలో చేర్చారు. ఉద్దేశం ఏదైనా కష్టపడి చదివి పది పాసయ్యా. మా ఊళ్లో పది పూర్తి చేసిన మొదటి అమ్మాయినిని చాలా సంతోసించా. ఇంతలోనే పెళ్లన్నారు. నాకన్నా పదకొండేళ్ల పెద్దవాడు. పెళ్లిచూపుల్లోనే అతని దురుసుతనం బయటపడింది. నాకీ పెళ్లివద్దని చెబితే.. పెద్దింటి సంబంధమని నోరు నొక్కేశారు. అత్తింట్లో పరిస్థితి మరీ దారుణం. వాళ్లకికావాల్సింది కోడలుకాదు, పనమ్మాయి అందరూ తిన్న తర్వాతే నేను తినాలి. ఒకవేళ ఏమీ మిగలకపోతే మళ్లీ వండకూడదు. నలుగురిలోకి రాకూడదు. తలమీద చెంగు తీయకూడదు. నవ్వకూడదు. టివి చూడకూడదు. ఎదురు తిరిగితే రక్తం కారేలా కొట్టేవాడు నా భర్త. నవ్వడం ఎప్పుడో మరిచిపోయా. ఆత్మహత్య చేసుకుందామనుకొనే సమయానికి.. గర్భవతిని అని తెలిసింది. అలాంటి సమయంలో కూడా సరిగా తిండి పెట్టేవారుకాదు. దాంతో ఆకలికి తట్టుకోలేక నాలుగు రొట్టెలు దొంగిలించి లోదుస్తుల్లో దాచుకుని రహస్యంగా స్నానాలగదిలో తినేదాన్ని. ఇవన్నీ అమ్మకు చెబితే ఒక బిడ్డపుడితే అంతా సర్దుకుంటుందిలే అంది. ఇద్దరు పుట్టారు. యుజుష్, అథర్వ్. పరిస్థితిలో ఏ మార్పూ రాలేదు.

**ఆఖరి క్షణంలో....** ఈ కష్టాలతో విసిగిపోయి ఉరిపోసుకోవడానికి సిద్ధమయ్యా. చీర ఫ్యాన్‌కి బిగించా. మెడకు చుట్టుకునేటప్పుడు అనుకోకుండా నా చూపుకిటికీ వైపు పడింది. అక్కడ మా అత్తగారు నేను చేసేదంతా కన్నార్పకుండా చూస్తుందే తప్ప ఆపలేదు. కనీసం ఎందుకిలా చేస్తున్నావ్ అని అడిగే ప్రయత్నం కూడా చేయలేదు. 'ఛీ ఇలాంటి వాళ్ల కోసమా నేను చావాలనుకుంటుంది. అయినా నేను పోయాక పిల్లల పరిస్థితి ఏంటి? అన్న ఆలోచన వచ్చింది. పిల్లల కోసమైనా బతకాలి. బయటకెళ్లి.. పాచిపని చేసుకునైనా నా బిడ్డల్ని సాకుతా తప్ప ఇక అక్కడ ఒక క్షణం కూడా ఉండకూడదని నిశ్చయించుకున్నా.

**నాలుగంకెల జీతం...** రెండువేల రూపాయలతో ఇంట్లోంచి బయటకు వచ్చాను. ఓ బ్యూటీపార్లర్‌లో సహాయకురాలిగా చేరా. చిన్నపిల్లలకు ట్యూషన్లు చెప్పడం. ఇంట్లో వంటపనులు చేయడం. ఇలా దొరికిన పనల్లాచేశా. ఇవన్నీ చేస్తూనే బిఎ పరీక్షలు రాశా. ఎంఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చేశా. యూనివర్సిటీ ఫస్ట్. కొన్ని రోజులకి అమ్మ సాయం కూడా తోడైంది. చిన్న ఉద్యోగం వస్తే చాలనుకుని దినపత్రికలు తిరగేస్తోంటే..యూపిఎస్సీ నోటిఫికేషన్ కనిపించింది. అందులో నాకు మొదట కనిపించింది మంచి జీతమే. ఎంతకష్టమైన సాధించాలన గట్టిగా అనుకున్నా రేయిబవళ్లు చదివి మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించా. 24 ఏళ్లకే ఐఎఎస్ ఆఫీసర్‌నయ్యా.

**నా జీవితమే పాఠంగా...** ఇల్లొదిలి వచ్చినా నా కళ్లపై నేను నిలబడినా నా భర్త వేధింపులు తగ్గలేదు. ఎక్కడుంటే అక్కడకు వచ్చి కొట్టేవాడు. ఆఖరికి పోలీసులకు ఫిర్యాదు చేసి అతన్నుంచి విడాకులు తిసుకున్నా. నాకు నచ్చిన హర్షని రెండో వివాహం చేసుకున్నా. నాలా మౌనంగా బాధలు భరించే ఆడపిల్లల కోసం హిమ్మత్ వాలి లడ్కియా (బ్రేవ్ గర్ల్స్) పేరుతో యూట్యూబ్ ఛానల్‌ను మొదలుపెట్టా. నా జీవితాన్నే వాళ్లకి పాఠాలుగా చెబుతూ.. అమ్మాయిలకు ధైర్యం, తెగువ నూరి పోస్తున్నా. ❑

# తెల్ల జుట్టు తగ్గించే నూనెలు



**నాలుగు పదులు దాటగానే మొదలయ్యే తెల్ల వెంట్రుకలు..** ఇప్పుడు చిన్న వయసులోనే కనిపిస్తున్నాయి. జీవనశైలి మార్పులూ, పోషకాల లేమి, మెలనిన్ తక్కువగా ఉండటం వంటివన్నీ ఇందుకు కారణాలే. ఈ సమస్యను అధిగమించడానికి ఈ చిట్కాలు కొంతవరకూ తోడ్పడతాయి.

విటమిన్ మాత్రలతో.. సి,ఇ,బి7, బి9, బి12.. వంటి విటమిన్ల లోపం కారణంగా కూడా తెల్ల జుట్టు రావొచ్చు. తీవ్రమైన ఐరన్, జింక్ లోపంతోనూ ఈ ఇబ్బంది ఎదురవుతుంది. ఇలాంటప్పుడు వైద్యుల్ని సంప్రదిస్తే.. సంబంధిత సప్లిమెంట్లను సూచిస్తా. ఆహారంతోనూ ఈ పరిస్థితిని అధిగమించొచ్చు.

**ఉసిరి...** ఈ కాయల్లో యాంటాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు నెరసిపోకుండా కాపాడతాయి. పెరుగుదలకూ సహాయపడతాయి. ఉసిరిని చిన్న ముక్కలుగా కోసం గ్లాసు నీటిలో వేసి మరిగించాలి. సగం నీరయ్యాక దించి చల్లారనిచ్చి మాడుకు పట్టించాలి. అరగంట ఆగి మాములు నీళ్లతో తలస్నానం చేయాలి.

**కొబ్బరినూనె...** జుట్టుకు సరైన పోషకాలు అందకపోవడం వల్ల కూడా తెల్లవెంట్రుకలు వస్తుంటాయి తలకు కొబ్బరి నూనెను రోజూ పట్టించాలి.

**కరివేపాకు నూనె :** దీనిలో బయోయాక్టివ్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జట్టు సంరక్షణకు దోహదపడతాయి. ఇందుకు కప్పు కొబ్బరి నూనెలో గుప్పెడు కరివేపాకు వేసి మరిగించాలి. చల్లారాక వడపోసి దాన్ని మాడు నుంచి కుదుళ్ల వరకు పట్టించాలి. గంట తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. ఇలా నెలకు రెండుసారైనా చేస్తే ఫలితం ఉంటుంది.

**కలబంద గుజ్జు :** క్యాల్షియం, సెలెనియం, జింక్, క్రోమియం వంటి పోషకాలు తల నెరవకుండా దోహదపడతాయి. ఇవన్నీ కలబంద గుజ్జులో పుష్కలంగా ఉంటాయి. ఈ గుజ్జుకి హెన్నా, కాఫీ, టీ డికాషన్ కలిపి తలకు రాస్తే క్రమంగా సమస్య తగ్గుతుంది.

**భృంగరాజ్ ఆయిల్:** వీటిలో మెలనిన్ ఉత్పత్తికి దోహదపడే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జట్టుకు సహజమైన మెరుపును అందిస్తాయి. భంగరాజ్ నూనెను తలకు పట్టించి గంట తర్వాత గాఢత తక్కువ ఉండే షాంపుతో తలస్నానం చేయాలి. ఈ పొడికి నీటిని కలిపి పేస్ట్‌లా తయారుచేసి కూడా వాడుకోవచ్చు. ❑

# అందానికి గండభేరుండ డిజైన్లు







ఆధునికతను అందిపుచ్చుకోవడంలోనే కాదు.. సంప్రదాయ వైభవాన్ని ఫ్యాషన్ల రూపంలో చాటి చెప్పడంలోనూ ఈ తరం ఒకడుగు ముందే ఉంటోంది. అలా వైవిధ్యం కోరుకునే వారికోసం పాతకాలం నాటి డిజైన్లు ఇప్పుడు కొత్త సొగసులద్దుకుని మురిసిపోతున్నాయి. అలా నారసింహ రూపావతారాల్లో ఒకటైన గండభేరుండ ఆకృతిలో చేసిన పెండెంట్లూ, హారాల హవా నడుస్తోందిప్పుడు, కుందన్లూ, రాళ్లు నవరత్నాలు పొదిగిన ఈ నగలు మగువల మనసు దోచేస్తున్నాయి.















# చర్మం మంట నివారణకు..

మెడ, నడుము, మోచేతులు, మోకాళ్లు ఇలా చర్మం ముడతలుపడే చోట కొద్ది నల్లగా అవుతుంటుంది. కొందరిలో ఎర్రబారి దదుర్లు కూడా వస్తాయి. అందవిహీనతనూ, బాధనూ కలిగించే దీని నివారణ మన చేతిలోనే ఉంది.

- మెడ, నడుము, చేతి ముడతల వద్ద కనిపించని దుమ్ము పేరుకుని ఈ సమస్య మొదలవుతుంది. బూట్లు, సాక్స్ ధరించడం వల్ల గాలి సోకనందువల్లా దద్దురు వస్తుంది. అధిక బరువు కూడా కారణమే. చర్మం పరిశుభ్రంగా ఉంచుకోవడం, ముడతల్లో తడి లేకుండా చూడటం, తగినంత వ్యాయామం ద్వారా ఈ సమస్యను నివారించవచ్చు. చెమటగా అనిపించినప్పుడు స్నానం చేయండి లేదా వెట్ టిష్యూ వైప్స్‌తో మెల్లగా తుడవండి.
- కొన్నిసార్లు మెడ, చేతులు, కాళ్ల ముడతల్లో దురదగా లేదా మంటగా ఉంటుంది. అలాంటప్పుడు రుద్దినా, గోకినా చేస్తే పుండ్లు పడతాయి. బదులుగా టాల్కం పౌడర్ లేదా పెట్రోలి యం జెల్లీ ఉపయోగిం చండి. దద్దుర్లు వచ్చిన ప్రదేశంలో హెయిర్ డ్రయర్ సాయంతో వేడి గాలి ప్రసరింపచేయడం ద్వారానూ ఫలితం ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది.
- మోచేతులూ మోకాళ్లకు క్రమం తప్పక కొబ్బరి నూనె రాసి మర్దనా చేస్తే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. బిగుతుగా ఉండే దుస్తులు వేసుకోవద్దు. చెమటపట్టే సింథటిక్ వస్త్రాలను బదులు నూలువి ధరిస్తే మంచిది. ❑



**చెలి చిట్కా**

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నాన బెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరం లోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# ఆత్మవిశ్వాసాన్ని పెంచండి..





**డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** మా పాపకు 13 సంవత్సరాలు. ఎనిమిదవ తరగతి చదువుతోంది. అమ్మాయిలో చాల ప్రవర్తనా లోపాలు ఉన్నాయి. ఎప్పుడు చూసినా గోళ్ల కొరుకుతూఉంటుంది. చదివేటపుడు, అన్నం తినే సమయంలోను గోళ్ల కొరుకుతుంది. రాసుకునే సమయంలోకూడ కుడి చేత్తో రాస్తూ, ఎడమ చేయి గోళ్ల కొరకుతుంటుంది. కొరికి కొరికి వేళ్ల మొద్దుబారి పోయాయి. ఒక్కోసారి రక్తం కూడ వచ్చేలా కొరుకుతుంది. ఇలా గోళ్ల కొరకడం మంచిదికాదు. అరిష్టం అని ఎన్ని సార్లు చెప్పినా వినిపించుకోదు. తిట్టికొట్టినా మార్పు రావటం లేదు. ఇటీవల ఒకరోజు కాలిగోళ్ల కొరకే ప్రయత్నం చేసింది. వీలు పడక పోవడంతో ఒదిలేసింది. ఆదృశ్యం చూసిన మా చిన్నమ్మాయికి నవ్వు ఆగలేదు. అమ్మా అక్కకు యోగా నేర్పిస్తే మంచిది, అప్పుడుకాళ్ళు కూడా నోటి వద్దకు తెచ్చుకుని తనివితీరా కాలివేలి గోళ్ల కొరికి తింటుందని హేళన చేస్తోంది. ఇదిలా ఉండగా ఎవరైనా కొత్తవారు ఇంటికివస్తే తన గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంటుంది. వారితో కలవాలన్నా, మాట్లాడాలన్నా భయపడుతుంది. రాత్రుల్లో పీడకలలు రావడం వల్ల ఉలిక్కిపడి లేవడం, తనలో తాను మాట్లాడటం చేస్తుంది. అప్పుడప్పుడు నిద్రలో పళ్ల కొరుకుతుంది. వారంలో కనీసం మూడుసార్లు అయినా నిద్రలో పక్క తడుపుతుంది. అన్నం తినడం, స్నానం చేయడం చూస్తే నత్తనడక గుర్తుకు వస్తుంది. చాల నిదానంగా తింటుంది. అర్థగంటకుపైగా స్నానం చేస్తుంది. ఎన్ని సార్లు చెప్పినా ఆమె ప్రవర్తనలో మార్పు రావడం లేదు. రెండేళ్ళకు ముందు మంత్రం వేయించి తాయత్తు కూడా కట్టించాము. అయినా ప్రయోజనం కనిపించడం లేదు. ఈ మధ్య కాలంలో చదువుపట్ల ఏకాగ్రత నిలపలేకపోతున్నది. చదువుతూ, చదువుతూ ఏదో ఆలోచిస్తూ పరధ్యానంగా ఉంటోంది. అలాగే చదివింది మొత్తం మరుసటి రోజుకే మరచి పోతున్నది. పది రోజుల క్రితం మాకు తెలిసిన ఒక డాక్టరు వద్దకు తీసుకెళ్లాము. ఆయన అమ్మాయితో చాల సమయం మాట్లాడిన తరువాత, ఆరోగ్య సమస్యలు యేవీలేవని చెప్పారు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమన్నారు. గోళ్ల కొరకడం కూడా మానసిక సమస్య అంటే నమ్మలేకపోతున్నాము. కాబట్టి మాకు సరైన పరిష్కారం చెప్పండి. **- ఒక సోదరి, తిరుపతి**

**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిలో ఆందోళన, సిగ్గు, బిడియం ఉన్నట్టు అర్థం అవుతున్నది. అలాగే ఈ సమస్య దీర్ఘకాలం కొనసాగడం వల్ల అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి) లక్షణాలు కూడా తలెత్తాయి. సాధారణంగా తీవ్రమైన సమస్యలను మాత్రమే మానసిక రుగ్మతలుగా భావిస్తుంటారు. అయితే అసాధరణ ప్రవర్తనలన్ని మానసిక సమస్యల లక్షణంగా భావించాలి. సాధారణంగా ఎప్పుడో ఒకప్పుడు గోళ్ళు కొరకడం అందరూ చేస్తుంటారు. అయితే నిత్యం గోళ్ల కొరకడం మాత్రం ఆందోళను, చిహ్నం భయం, ఆందోళన ఆత్మన్యూనత ఉన్నవాళ్ళు తరచు గోళ్ల కొరుకుతుంటారు. మీ అమ్మాయిలో ఈ సమస్య ఎక్కువగా ఉన్నందున దీన్ని దీర్ఘకాళిక, తీవ్ర సమస్యగా భావించాలి. సైకాలజిస్టు కౌన్సెలింగ్ ద్వారా ఆమెలో భయం పొగొట్టి ఆందోళన తగ్గిస్తారు. తనంతకు తాను ఈ సమస్య నుంచి బయట పడేందుకు తగిన మార్గాలను సూచిస్తారు. నిజానికి గోళ్ల కొరకడం మంచిదికాదు. ఈ అలవాటు వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాలు ఉన్నాయి. ఇది చెడు అలవాటు మాత్రమేకాదు. మానసిక సమస్యలకు చిహ్నం, అనారోగ్యానికి హేతువు. ఈ అలవాటు వల్ల గోళ్ల పాడవడమే కాకుండా సాల్మోనేలా, క్లెబ్సిల్లా ఇతర చెడుబ్యాక్టీరియా నోట్లోకి వెళ్లడంవల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. వేళ్ళ చివరి చర్మం, కణజాలం దెబ్బతింటుంది. ఒక్కోసారి గోళ్ల చుట్టూ పుండ్లు ఏర్పడుతాయి. కొందరికి కడుపు ప్రేగుల్లో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. కొందరిలో కాల్షియంలోపం వల్ల ఈ సమస్య వస్తుంది. మీ అమ్మాయిని పరీక్షించిన డాక్టరు ఇలాంటివి యేమీ లేదనడం ఒక విధంగా అదృష్టంగా భావించాలి. కౌన్సెలింగ్ చేయించడం ద్వారా ఆమె ఆలోచన ప్రవర్తనలో మార్పు తీసుకరావడం మొదట చేయాల్సినపని. అలాగే గొళ్లకు నెయిల్ పాలిష్ వేయడం వల్ల వేళ్ళు నోట్లోపెట్టుకోగానే పాలిష్ వాసన వస్తుంది. దీని వల్ల అయిష్టత ఏర్పడుతుంది. అలాగే చేతివేళ్ల చివర్లు గోళ్లకు ఆలోవెరా జల్ రాయడం చేయవచ్చు. దీనివల్ల వేళ్లు నోటిలో పెట్టగానే చేదుగా ఉండటం వల్ల వెంటనే తీసేస్తారు. అలాగే గోళ్లను చిన్నగా కత్తిరించడం చేయాలి. టెన్షన్ వల్ల గోళ్ళు కొరికే వారికి చూయింగ్ గమ్ ఇస్తే మంచిది. అది నములుతున్నందువల్ల గోళ్ల కొరకాలన్న తపన జనించదు. అలాగే స్ట్రెస్‌బాల్ నలుపుతుండటం కూడ ఒక మార్గం అయితే ఇవన్నీ విరక్తికలిగించడాని, డైవర్షకు తోడ్పడుతాయి. ఆందోళన తగ్గించి, ఆత్మవిశ్వాసం పెంచడం శాశ్వత పరిష్కారం, ఆమెలో గూడు గట్టుకున్న భయం, ఆందోళన, ఆత్మన్యూనతను వెలికితీసి, బయట పడేయాలి. దీనికి నిపుణుల సహాయం తప్పనిసరని గుర్తించండి. అంతే తప్ప తిట్టి, కొట్టి అలవాట్లను మాన్పించడం వీలుకాదు. దీనివల్ల మరింత ఆందోళన కలిగే అవకాశం ఉంది. కాగా మంత్రాలు వేయించడం, తాయత్తులు కట్టించడం వల్ల మానసిక సమస్యలు తగ్గవని గుర్తించండి. ఇలాంటి వాటివల్ల చిన్నస్థాయి సమస్యలు తగ్గవచ్చు తప్ప దీర్ఘకాలిక సమస్యలు తగ్గవు. అంటే నమ్మకం వల్ల ధైర్యం వచ్చి చిన్న చిన్న సమస్యలనుంచి బయటపడవచ్చని అర్థం. ❑

**వ్యథ**

# పనీర్ బొబ్బట్లు




**కావలసినవి :** పనీర్ తురుము, మైదాపిండి- 1 కప్పు చొప్పున, పంచదార పొడి- అరకప్పు, ఏలకుల పొడి-అరటీస్పూన్, పచ్చికోవా-కొద్దిగా, ఉప్పు-సరిపడా , నెయ్యి-4 టేబుల్ స్పూన్ల పైనే ,

**తయారీ :** ముందుగా మైదాపిండి, తగినంత ఉప్పు వేసుకుని.. నీల్లు పోసుంటూ చపాతీ ముద్దఆ చేసుకుని పెట్టుకోవాలి. 2. అనంతరం ఒక బౌల్ తీసుకుని. అందులో పనీర్ తురుము, పంచదారపొడి, పచ్చికోవాల, ఏలకుల పొడి వేసుకుని చిన్న చిన్న బాల్స్‌లా చేసుకోవాలి. 3. ఇప్పుడు కొద్దికొద్దిగా మైదా మిశ్రమాన్ని తీసుకుని.. చిన్న చిన్న అట్లు మాదిరి ఒత్తుకోవాలి. 4. మధ్యలో పనీర్ మిశ్రమంతో తయారు చేసుకున్న బాల్స్‌ని ఉంచి చుట్టూ మైదా మిశ్రమంతో మళ్లీ బాల్స్‌లా చేసుకుని వాటిని అట్లుగా ఒత్తుకోవాలి. 5. వాటిని ఒకదాని తర్వాత ఒకటి పెనంపైన నేతిలో వేయిస్తే భలే రుచిగా ఉంటాయి. ❑

# కుదరదా? సరేలే !

**ఆధ్యాత్మికం**



**13 మార్చి 1924న హర్దా** నుండి కృష్ణారావు నారాణరావ్ పారూళ్‌కర్ కుటుంబంతో సాయంకాలం నర్మదా నదీ తీరం చేరుకున్నారు. అప్పటికి కొంచెం చీకటి పడుతోంది. వారు ఆ నర్మదా నదిని దాటి ఆవలితీరం చేరాలి. వారు అసలు ఎప్పుడో అక్కడకు చేరుకుని ఉండవలసినది. దారిలో బండి చక్రం ఇరుసు ఊడిపోవటం వలన అంత ఆలస్యం అయింది. కారణం ఇది అని చెప్పినా ఎవరూ నదిని దాటిస్తామని ముందుకు రాలేదు. డబ్బు ఎక్కువగానే ఇస్తామన్నారు అయినా ఒప్పుకోలేదు. అందరికి నిరాశ ఏర్పడ్డది. వెనుకకు వెళ్లిపోదాం అనే నిశ్చయానికి వచ్చారు కృష్ణారావ్. ఈ లోగా ఎవరో ఫకీరు వచ్చాడు. వస్తూనే జబర్దస్తీగా ఫకీరు మేము పగలంతా అటూ, ఇటూ తిరుగున్నాము. పద, మమ్మల్ని ఆవలి తీరం చేర్చు అన్నాడు. ఆ ఫకీరు కృష్ణారావ్ కుటుంబం ఉన్న చోటుకు వచ్చి మీరు ఆవలి తీరం చేరాలా? అని అడిగాడు. అవును అన్నారు వారు. కారణం కూడా చెప్పారు ఫకీరుకు. పడవ వాడు రానన్నాడు. అప్పుడు ఆ ఫకీరు ఇక్కడ అజమాయిషీ అంతా ఎవరు చేస్తారు? అని అడిగాడు. ఇదంతా ఆంగ్లేయుల అధీనంలో ఉన్నది అన్నాడు పడవవాడు. సరే నేను ఇప్పుడే స్టేషనుకు వెళ్లి ఉత్తర్వులు తీసుకువస్తాను అని ఆ ఫకీరు వెళ్ళిపోయాడు స్టేషన్ వైపు. ఆ పడవవాడు మిమ్మల్ని పడవలో ఆవలి తీరానికి తీసుకువెళతాను రండిఅన్నాడు కృష్ణారావ్ కుటుంబాన్ని చూసి. మనస్సు మార్చుకోవటానికి కారణం ఏమి చెప్పలేదు ఆ పడవవాడు. ఇంకా ఆ పడవ వాడు తొందరగా రండి అనసాగాడు. అందరూ సామాన్లతో పడవ ఎక్కారు. పడవ కదిలింది ఆవలి తీరం చేరింది. కృష్ణారావ్ కుటుంబ సభ్యులకు కళ్ళ నుండి నీళ్లు వచ్చాయి. ఆ ఫకీరు ఎవరో కాదు సాయిబాబాయే అని వారు గ్రహించారు. కృష్ణారావ్ మావంటి మూర్ఖులు, సంసార చక్రంలో ఇరుక్కుపోయిన వారికి ఇటువంటి లీలలను చూపకుంటే సాయిబాబా చరణాలపై శ్రద్ధ కలగదు. సాయి చరణాలపై శ్రద్ధ కలిగేటట్లు చేయమని సాయిని ప్రార్థిస్తున్నాను అంటారు. నది ఆవలి తీరం చేర్చటమే కాదు, సంసార సాగరాన్ని కూడా దాటిస్తాడు సాయి.

**- యం.పి.సాయినాథ్**



## బజ్‌రంగ్, వినేశ్ 'ఎంట్రీ'పై వివాదం

**న్యూఢిల్లీ:** బజ్‌రంగ్ పునియా, వినేశ్‌ఫొగాట్‌కు ఆసియా క్రీడల్లో నేరుగా ప్రవేశం కల్పించినట్లు డబ్ల్యుఎఫ్‌ఐ అడ్‌హాక్ కమిటీ చేసిన ప్రకటనపై వివాదం రాజుకుంది. ట్రయల్స్ నుంచి వీరిద్దరికీ మినహాయింపు కల్పించడంపై కొందరు రెజ్లర్లుతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎంపిక ప్రక్రియపై భారత ఒలింపిక్ సంఘం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆసియా గేమ్స్‌కు బయల్దేరే కొద్ది రోజుల ముందు రెజ్లర్ల తుది ఎంపిక ఉంటుందని వెల్లడించింది. వ్యక్తిగత ఈవెంట్లలో ఆటగాళ్ల ఎంపిక ప్రక్రియ అథ్లెట్ల నిలకడైన ప్రదర్శన, అత్యున్నత స్థాయిలో పోటీపడే సామర్థ్యాలపై ఆధారపడే ఉంటుంది. అలాంటి సమయంలో నైపుణ్యం, పోటీతత్వంలో తమ ట్రాక్ రికార్డ్‌ను నిరూపించుకున్న బృందానికి భారత్ తరఫున ప్రాతినిథ్యం వహించే అవకాశం లభిస్తుంది అని ఒలింపిక్ సంఘం వెల్లడించింది. ఇక రెజ్లింగ్ విషయానికొస్తే ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు రెజ్లర్ల ఎంపిక ప్రక్రియఅంతర్జాతీయ సమాఖ్య నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా న్యాయపరంగా ఉంటుంది.

# విండీస్‌తో రెండో టెస్టు!

## కీలక అప్‌డేట్ ఇచ్చిన రోహిత్




**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో రెండో టెస్టుకు టీమిండియా సిద్ధమయింది. ఈ క్రమంలో ఇప్పటికే ట్రినిడాడ్‌కు చేరుకున్న రోహిత్ సేన క్వీన్స్ పార్క్ ఓవల్‌లో జరుగనున్న మ్యాచ్‌కు సన్నద్ధమవుతోంది. కాగా రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇప్పటికే భారత జట్టు 1,0తో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే. స్పిన్‌కు అనుకూలించిన డొమినిక పిచ్‌పై టీమిండియా స్టార్ బౌలర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా తిప్పేడయంతో ఆతిథ్య జట్టుకు భారీ ఓటమి తప్పలేదు. టర్నింగ్ పిచ్‌పై అశూ ఏకంగా 12 వికెట్లు పడగొట్టగా జడ్డూ 5 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మరోవైపు ఓపెనర్లు రోహిత్‌శర్మ, యశస్వి జైశ్వాల్ సెంచరీలతో చెలరేగడం టీమిండియాకు కలసివచ్చింది. స్పిన్నర్ల మాయాజాలం, ఓపెనర్ల శుభారంభంతో టీమిండియాకు విజయం నల్లేరు మీద నడకే అయింది.

ఏకంగా ఇన్నింగ్స్ మీద 141 పరుగులతో గెలుపు భారత్ సొంతమైంది. దీంతో స్పిన్‌కు అనుకూలించే పిచ్ తయారు చేయించి తమ గొయ్యి తామే తీసుకున్నారంటూ విండీస్ బోర్డుపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ట్రినిడాడ్‌లోని పోర్ట్ ఆఫ్ స్పెయిన్ పిచ్ ఎలా ఉంటుందన్న ఆసక్తి నెలకొంది. అదేవిధంగా టీమిండియాలో మార్పులపై చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రెండో టెస్టుకు ముందు ప్రెస్‌తో మాట్లాడిన భారత సారథి రోహిత్‌శర్మ కీలక వ్యాఖ్యలు చేశాడు. డొమినికాలో పిచ్‌చూడగానే మాకు పూర్తి అవగాహన వచ్చింది. అక్కడి పరిస్థితులు కూడా అవగతయ్యాయి. కానీ ఇక్కడ పరిస్థితి ఎలా ఉంటుందో మాకు తెలియదు. వర్షం పడే అవకాశాలు ఉన్నాయనే మాటలు వినిపిస్తున్నాయి. ఇక జట్టులో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చు. అయితే పిచ్‌పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటాం. అని జట్టు కూర్పుపై అప్‌డేట్ ఇచ్చాడు. ఇక జట్టులోకి యశస్వి వంటి యువ ఆటగాళ్ల రాక గురించి మాట్లాడుతూ ఖచ్చితంగా మార్పు అనేది ఉండాలి. అది ఈ రోజైనా రేపైనా కావచ్చు. అయితే మా కుర్రాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. సీనియర్లుగా వాళ్లకు మేం చెప్పాలో అది చేతల్లో చూస్తున్నాం. వాళ్ల పాత్ర అర్థమయ్యేలా చెబుతున్నాం. ఇప్పుడు వాళ్ల వంతు. మ్యాచ్‌కు ఎలా సన్నద్ధమవ్వాలి. ఎలా ఆడాలి అన్నది వాళ్లే చూసుకోవాలి అని సీనియర్లు, జూనియర్లను ఉద్దేశించి రోహిత్ చెప్పుకొచ్చాడు. కాగా జులై 20 నుంచి విండీస్, టీమిండియా మధ్య రెండో టెస్టు ఆరంభం కానుంది. ఇదిలా ఉంటే స్పిన్ విభాగంలో అశూ, జడ్డూలతో పాటు అక్షర్ పటేల్‌కు చోటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇద్దరు పేసర్లకు చాన్స్ ఇచ్చే క్రమంలో సిరాజ్‌తో పాటు ముకేశ్ కుమార్‌ను ఆడించాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. దీంతో శార్దూల్ ఠాకూర్, జయదేవ్ ఉనాద్కట్‌లపై వేటు పడే అవకాశం ఉంది.




## భారత్, పాకిస్థాన్ మ్యాచ్

### ఆసియా కప్ షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ:** క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2023 షెడ్యూల్ వచ్చేసింది. ఎదురు చూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ కౌన్సిల్ విడుదల చేసింది. ఆగస్టు 30న ప్రారంభం కానున్న టోర్నీ సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. టోర్నీలో అత్యంత కీలకమైన భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 2న శ్రీలంకలోని కాండీ వేదికగా జరగనుంది. మొత్తం 6 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో రెండు గ్రూపులుగా విభజించారు. ఇండియా, పాకిస్థాన్, నేపాల్ జట్లు గ్రూప్ ఏలో ఉన్నాయి. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక గ్రూప్ బిలో ఉన్నాయి. ఆయా గ్రూపుల్లో టాప్ 2లో నిలిచిన జట్లు 4కు అర్హత సాధిస్తాయి. సూపర్ 4లో టాప్ 2లో నిలిచిన జట్లు ఫైనల్‌లో తలపడతాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత జట్టు పాకిస్థాన్‌తోపాటు నేపాల్‌తో కూడా ఓ మ్యాచ్ ఆడనుంది. సెప్టెంబర్ 2 ఇండియా, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. సెప్టెంబర్ 4నభారత జట్టు నేపాల్‌తో తలపడనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈటోర్నీలో భారత్, పాకిస్థాన్ 3 సార్లు తలపడే అవకాశాలున్నాయి. లీగ్‌స్టేజ్, సూపర్ 4, ఫైనల్‌లో ఈ 2 జట్లు తలపడే అవకాశాలు ఉన్నాయి. ఇక ఆగస్టు 30న జరగనున్న టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో పాకిస్థాన్, నేపాల్ తలపడనున్నాయి. పాకిస్థాన్‌లో ఈ మ్యాచ్ జరగనుంది. ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 5 వరకు గ్రూప్ దశ పోటీలు జరగనున్నాయి. సెప్టెంబర్ 6 నుంచి 15 వరకు సూపర్ 4 పోటీలు జరగనున్నాయి. శ్రీలంకలోని కొలంబో వేదికగా సెప్టెంబర్ 17న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగుస్తుంది. ప్రపంచకప్‌నకు ముందు జరగనున్న ఆసియా కప్ ఈసారి వన్డే ఫార్మాట్‌లో జరగనుంది. ఆసియా కప్‌కు ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో శ్రీలంక, పాకిసాథన్ అతిథ్యమివ్వనున్నాయి. టోర్నీలో మొత్తం 13 మ్యాచ్‌లు జరగనున్నాయి. అందులో శ్రీలంకలో 9, పాకిస్థాన్‌లో 4 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆడే మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరగనున్నాయి.

## ఐసిసి నుంచి బిసిసిఐకి 230 మిలియన్‌డాలర్ల వాటా




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్య దేశాలకు తన ఆదాయంలో వాటాల శాతాన్ని ఇటీవల ప్రకటించింది. 600 మిలియన్ డాలర్ల నుంచి ఆయా బోర్డులకు వీటిని కేటాయించింది. ఈ పంపకాల్లో తమకు వచ్చిన వాటాపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పంపకాల్లో 2024, 27 సైకిల్‌లో పెద్ద మొత్తంలో బిసిసిఐకి రానుంది. 230 మిలియన్ డాలర్లను అది సొంతం చేసుకుంది.

ఇది ఐసిసి మొత్తం ఆదాయంలో 38.5 శాతం. గతంతో పోల్చుకుంటే బిసిసిఐ వాటా 72 శాతం పెరగడం విశేషం. ఇక మరోవైపు దాయాది పాకిస్థాన్‌కు 5.75 శాతం మాత్రమే రానుంది. 2024, 27 సైకిల్‌కు ఆదేశం ఐసిసి నుంచి 34.51 మిలియన్ డాలర్లు మాత్రమే పొందనుంది. గతంతో పోల్చుకుంటే పాకిస్థాన్ వాటా రెట్టింపు స్థాయిలో ఉన్నప్పటికీ పిసిబి దీనిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆదాయంలో వాటాలను నిర్ణయించే పద్ధతిపై తన అసమ్మతిని తెలిపింది. ఇక కొత్త మోడల్ ఆమోదానికి చెందిన ఓటింగ్ ప్రక్రియను వచ్చే ఐసిసి సమావేశానికి వాయిదా వేయాలని పిసిబి ప్రతిపాదించగా ఇతర సభ్యులు వ్యతిరేకించారు. అంతిమంగా మెజారిటీ సభ్యులు దీన్ని వాయిదా వేసేందుకు ఎలాంటి కారణ: లేదని తెలిపారు. మోడల్‌కు అనుకూలంగా ఓటు వేశారు. అయితే పాక్ తన అసమ్మతిని తెలిపింది అని పిసిబి ఓ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఆసియా కప్ షెడ్యూల్‌ను పిసిబి ఈ వారం వెల్లడించే అవకాశం ఉంది.




## గూగుల్, చాట్‌జిపిటికి పోటీగా మెటా

**వాషింగ్టన్, జులై 19:** గత కొంతకాలంగా కృత్రిమ మేథపై అనేక కంపెనీలు విపరీతంగా ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా కూడా ఏఐ రంగంలో సేవలను విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగానే ఓపెన్ సోర్స్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను ప్రారంభిస్తున్నట్లు సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ వెల్లడించారు. ఓపెన్ ఏఐ చాట్‌జిపిటి, గూగుల్ బార్డ్ చాట్‌బాట్‌లకు పోటీగా మెటా దీన్ని తీసుకొచ్చింది. కాగా దీన్నిఉచితంగా వినియోగదారులకు అందించనున్నట్లు జుకర్‌బర్గ్ తెలిపారు. చాట్‌జిపిటి, బార్డ్ చాట్‌బాట్‌లకు కీలకమైన లాంగ్వేజ్ మోడల్‌ను ఓపెన్‌ఏఐ, గూగుల్ ఇప్పటికే అభివృద్ధి చేశాయి. ఈ రెండు టెక్ రంగంలో విశేష ఆదరణసొంతం చేసుకున్నాయి. ఈక్రమంలోనే కొద్ది నెలల క్రితం కృత్రిమ మేధ రంగంలోకి అడుగుపెట్టిన మెటా, లీమా అనే పేరుతో సరికొత్త లాంగ్వేజ్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. అయితే ఇది నేరుగా వినియోగదారులకు కాకుండా పరిశోధకులు మాత్రమే ఉపయోగించుకునేలా రూపొందించింది. ఇప్పుడు ఏఐకిఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో పరిశోధకులతో పాటు, వాణిజ్య అవసరాల నిమిత్తం లీమా2 పేరుతో మరో శక్తిమంతమైన లాంగ్వేజ్ మోడల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇదిఓపెన్‌సోర్స్ ఏఐ మోడల్. మరో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో కలిసి తీసుకొచ్చింది. ఓపెన్ సోర్స్ అనేది ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. ఎందుకంటే ఇది ఎక్కువ సంఖ్యలో డెవలపర్లకు కొత్త టెక్నాలజీతో మమేకం అవడానికి వీలు కల్పిస్తుంది. భద్రతవిషయంలో కూడా మెరుగ్గా పనిచేస్తుంది అని మెటా సిఇఒ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపారు.

## యుకెలో టాటా భారీ పెట్టుబడి..

**లండన్, జులై 19:** దేశీయ వ్యాపా ర దిగ్గజం టాటా గ్రూప్ భారత్ వెలుపల భారీ పెట్టు బడి పెట్టనుంది. బ్రిటన్‌లో 4 బిలి యన్ పౌండ్లతో ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీ ప్లాంట్ (గిగా ఫ్యాక్టరీ)ను ఏర్పాటు చేయనుంది. టాటా గ్రూప్ నిర్ణయం పట్ల బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రశంసలు కురిపించారు. టాటా గ్రూప్ పెట్టుబడి ద్వారా వేలాది సంఖ్యలో ఉద్యోగ సృష్టి జరగబోతోందని చెప్పారు. టాటా గ్రూప్‌నకు దేశీయంగా టాటా మోటార్స్‌తో పాటు యూకేలో లగ్జరీ కార్లు తయారు చేసే జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఉంది. ఈ నేపథ్యంలో 40జిడబ్ల్యుహెచ్ గిగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. 2026లో కొత్త గిగా ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. ఒకసారి గిగా ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చాక జెఎల్‌ఆర్‌తో పాటు ఇతర కార్ల తయారీదారులకు ఉపయోగపడనుంది. సోమర్‌సెట్‌లో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యుకేలో టాటా గ్రూప్ ఏర్పాటుచేయబోతున్న గిగా ఫ్యాక్టరీ, తమ కార్ల తయారీ పరిశ్రమను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని రిషి సునాక్ పేర్కొన్నారు. దీనివల్ల ఎంతోమందిని ఉపాధిద అవకాశాలు లభిస్తాయని చెప్పారు. నెట్ జీరో వైపు అడుగులకు ఇది దోహదం చేయడంతో పాటు ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఉపకరిస్తుందని తెలిపారు. భారత్ వెలుపల టాటా గ్రూప్ తన తొలి గిగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు బ్రిటన్‌ను ఎంచుకోవడం గర్వంగా ఉందని సునాక్ పేర్కొన్నారు.

## 'కాకా' లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 19:** కాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లు బుధవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. కంపెనీ షేర్లు దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్‌ఇలో రూ.115.71 వద్ద లిస్ట్ అయ్యాయి. లిస్టింగ్‌లో కాకా ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టాక్ 5శాతం ఎగువ సర్క్యూట్‌లో ముగిసింది. కంపెనీ షేర్ ఐపిఒ ఇష్యూ ధర కంటే రూ.5.71 ఎక్కువకు లిస్టింగ్ జరిగింది. కంపెనీ ప్రైస్ బ్యాండ్ పరిశీలిస్తే రూ.55-58గా కంపెనీ నిర్ణయించింది. కాకా ఇండస్ట్రీస్ ఐపిఒ లాట్ పరిమాణం 2వేల షేర్లుగా ఉంది. ఐపిఒ మొదటి రోజు జులై 10న కాగా ఇండస్ట్రీస్ 19.23 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. జులై 11న ఇష్యూ ముగిసింది. జులై 17న షేర్ల కేటాయింపు జరిగింది. బిగ్‌షేర్ సర్వీసెస్




ప్రైవేట్ లిమిటెడ్ ఐపిఒకి రిజిస్ట్రార్‌గా ఉంది. హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ మేనేజర్‌గా ఉంది. కాకా ఇండస్ట్రీస్ ప్రాథమికంగా తలుపులు, కిటికీలు, ఫాల్స్ సీలింగ్‌లు, వాల్ ప్యానలింగ్, కిచెన్ క్యాబినెట్స్‌తో పాటు ఇతర ఇంటీరియర్ వర్క్‌లలో ఉపయోగించే పాలిమర్ ఆధారిత ప్రొఫైల్‌లను తయారీ వ్యాపారంలో ఉంది. దీని ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో పివిసి ప్రొఫైల్‌లు, యుపివిసి డోర్స్ అండ్ విండో ప్రొఫైల్‌లు, డబ్ల్యూపిఐ ప్రొఫైల్‌లతో పాటు 1200 కంటే ఎక్కువ ఎస్‌కెయులు ఉన్నాయి.

## యూనికార్న్‌లకు లాభాల జోష్

**న్యూఢిల్లీ, జులై 19:** దేశంలోని యూనికార్న్ కంపెనీలు భవిష్యత్తులో మెరుగైన లాభాలను సాధించనున్నాయని ఓ నివేదిక వెల్లడించింది. గత కొన్ని నెలలుగా కంపెనీలు ఖర్చులను ఆదా చేయడం, ఆదాయం పెంచే చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో 2021-22లో లాభదాయకమైన భారతీయ యూనికార్న్‌ల సంఖ్య 30 ఉండగా, ఇది 2026-27 నాటికి 55కి చేరుకుంటుందని నవేదిక అంచనా వేసింది. ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ రెడ్‌సీర్ స్ట్రాటజీ తాజా నివేదిక ప్రకారం, ఇదే సమయంలో యూనికార్న్ కంపెనీల మొత్తం నష్టం 7.1 బిలియన్ డాలర్ల నుంచి 1.9 బిలియన్ డాలర్లకు తగ్గనుంది.



ప్రస్తుతం దేశంలో 100 యూనికార్న్ కంపెనీలున్నాయి. అందులో 50 శాతం యూనికార్న్ కంపెనీలు 2027 నాటికి లాభదాయకంగా మారనున్నాయి. ప్రస్తుతం వాటిలో 20శాతం కంపెనీలు నియంత్రణ పరమైన సవాళ్లు, మెరుగైన వ్యాపార నమూనా లేని కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. కొంతకాలంగా యూనికార్న్ కంపెనీలు నిధుల సమీకరణ, వాల్యూయేషన్ తగ్గుదల, కొత్త విధానాలకు మారడం వంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అందుకే 2021-22లో 68 యూనికార్న్‌లు నష్టాలను చూశాయి. ఈ యేడాదిలో ఆ సంఖ్య 43కి తగ్గే అవకాశం ఉంది. గత యేడాది ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026-27 నాటికి యూనికార్న్ కంపెనీలు తమ లాభాలను ఐదు రెట్లు పెంచుకోవచ్చని రెడ్‌సీర్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ఫిన్‌టెక్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్ యాజ్ ఏ సర్వీస్, ఇ-కామర్స్ రంగాల్లోని యూనికార్న్‌లు రానున్న రోజుల్లో అధిక లాభాలను ఆర్జించగలవని నివేదిక పేర్కొంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.